ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

24-3-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 53 పేజీలు: 10+4 వెల: 8.00


**25, 26న చంద్రబాబు కుప్పం పర్యటన**

**ఎలుగుబంటి దాడిలో ఇద్దరు మృతి** 3లో



**కేజ్రీవాల్ పిటిషన్‌కు ఢిల్లీ హైకోర్టు తిరస్కృతి**

అత్యవసర విచారణ సాధ్యంకాదని వెల్లడి, బుధవారానికి వాయిదా 2లో

# మంచినీటికోసం వెయ్యికోట్లు

## కరవు మండలాల్లో వ్యవసాయ కూలీలకు ప్రభుత్వ సాయం: సిఎస్ జవహర్ రెడ్డి



**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్త:** కరువు మండలాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ కూలీలకు పూర్తి స్థాయిలో అండగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. విజయవాడలోని తన మజిలీ కార్యాలయం నుంచి ఉపాధి హామీ పథకం,మంచినీటి ఎద్దడి నియంత్రణ పనులపై ఆయన వివిధ జిల్లాల కలెక్టర్లుతో సమీక్షను నిర్వహించారు.

మంచినీటి సరఫరాకు సంబంధించి జిల్లా,మండల పరిషత్, గ్రామపంచాయతీలకు మొత్తం రూ.1000 కోట్లు నిధులను విడుదల చేసినట్లు స్పష్టం చేసారు.ప్రతి గ్రామంలో పెద్దఎత్తున పనులు చేపట్టి కూలీలకు ఉపాధిని కల్పించాలన్నారు. నిర్దేశిత మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా వ్యవ సాయ కూలీలకు పనులు కల్పించారు. వారికి విశ్రాంతి తీసుకునే విషయంలోను, మంచినీటి సదుపాయాన్ని కల్పించడంలో దృష్టిని పెట్టాలన్నారు.

వేస విని దృష్టిలో పెట్టుకుని వారి పనివేళలు ఉండాలన్నారు.ప్రతిరోజుఉదయం 5.30 నుంచి 10.30 గంటల వరకు వారు పనిగంటలు >>2

# 160 సీట్లు మావే

### 24 ఎంపీ స్థానాల్లోనూ గెలుపు

### సీట్లు త్యాగం చేసినవారిని మర్చిపోను

### రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా మూడు పార్టీల పొత్తు

### 'కూటమి' ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల వర్క్‌షాపులో చంద్రబాబు



శనివారం ఎన్నికల వ్యూహం అభ్యర్థుల వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న చంద్రబాబు. వేదికపై టిడిపి, జనసేన, బిజెపి నేతలు

**అమరావతి, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యానే టిడిపి, జనసేన, బిజెపి పొత్తు పెట్టుకున్నాయని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాజకీయ ప్రయోజనమో, వ్యక్తిగత ప్రయోజనమో కాకుండా రాష్ట్రాభివృద్ధి కోసమే మూడు పార్టీలు కలిసి వెళ్తున్నాయని తెలిపారు. శనివారం 'కూటమి' ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులతో విజయవాడలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.. పొత్తులోభాగంగా మనమంతా వ్యవహరించాలి అని, వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చాక రౌడీయిజం, అధికార దుర్వినియోగం ఎక్కువైందని అన్నారు. అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటేనే మంచి ఫలితాలువస్తాయన్నారు. పొత్తులోని మూడు పార్టీల్లో బిజెపి కేంద్రంలో అధికారంలో ఉందన్నారు. వైఎస్సార్సీ మళ్లీ అధికారంలోకివస్తే రాష్ట్రం నష్టపోతుందన్న ఉద్దేశ్యంతో వ్యతిరేక ఓటు చీలకుండా పొత్తు >>2

### భూటాన్ పంచవర్ష ప్రణాళికకు

## 10వేల కోట్ల ప్యాకేజి

### రెండురోజుల పర్యటన ముగించుకున్న ప్రధాని మోడీ

**థింపు(భూటాన్), మార్చి 23:** ప్రధాని నరేంద్ర మోడీ తన రెండురోజుల భూటాన్‌పర్యటనలో ఆదేశానికి పదివేల కోట్ల ప్యాకేజిని ప్రకటించారు. భూటాన్ 13వ పంచవర్ష ప్రణాళికకోసం ఈ నిధుల ప్యాకేజిని ఇస్తున్నట్లు ప్రధాని తెలిపారు. ఈ ప్యాకేజి పంచవర్షప్రణాళికతో రెండుదేశాల మధ్య బంధం మరింత పటిష్టం అవుతుందన్నారు. మోడీ చేసిన ఈ సాయానికి భూటాన్ ప్రధాని టోబ్గే మాట్లాడుతూ మోడీని తమ సోదరుడుగా భావిస్తున్నట్లు >>2

# విపక్షాల దుష్ప్రచారం తిప్పికొట్టండి

## పార్టీ శ్రేణులకు సిఎం జగన్ పిలుపు

**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంక్షేమ పథకాలపై విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని అంతే దీటుగా తిప్పి కొట్టాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పార్టీ శ్రేణులను ఆదేశించారు. మనం రాష్ట్రంలో అయిదేళ్లలో చేసిన ప్రతి మంచి పని ప్రజలకు తెలియాలన్నారు.ఈ నెల 27నుంచి తాను తలపెట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర నేపథ్యంలో శనివారం కుడా ఆయన సంక్షేమ పథకాల ద్వారా కలిగినలబ్ధిని, తద్వారా కలిగిన ప్రయోజనాన్ని ఇంటింటికి వెళ్లి వివరించే కార్యక్రమం నిరంత ప్రక్రియగా జరగాల న్నారు. పోల్ మేనేజ్‌మెంట్ విషయంలో వ్యూహాత్మ >>2




# ఓ కుటుంబానికి 'రెవెన్యూ' కాటు!

### ముగ్గురు బలవన్మరణం

### కొత్త మాధవరంలో విషాదం

### సూసైడ్ నోట్‌లో వెల్లడించిన బాధితులు

**రాజంపేట అర్బన్, మార్చి 23, ప్రభాతవార్త:** రెవెన్యూ అధికారుల అక్రమాలకు ఓ చేనేత కుటుంబం బలి అయిన ఓ విషాద సంఘటన కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలో చోటు చేసుకుంది. ఆ కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చిన డికెటి భూమిని ఓ తహసీల్దార్ అవినీతికి కక్కుర్తి పడి ఓ నాయకుడు చెప్పినట్లు రికార్డులు తారుమారు చేశారు. కరోనా సమయంలో ఆ కుటుంబం అప్పుల ఊబిలోకి వెల్లింది. ఆ పొలం అమ్ముకునేందుకు ప్రయత్నించే క్రమంలో

వారి పేరు కాకుండా రెవెన్యూ రికార్డులో ఓ నేత రక్తసంబంధీకుల పేరు కనబడటం కాళ్లరిగేలా ఒంటిమిట్ట తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో భార్య, భర్త, కుమార్తె బలవన్మరణానికి పాల్పడ్డారు.

ఈ విషాద సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో పాల వెంకటచలపతి అనే చేనేత కార్మికునికి సర్వే నెంబర్ 2187।2లో 3.10ఎకరాల పొలం ఉంది. ఈ పొలాన్ని వెంకట చలపతి కుమారుడు పాల సుబ్బారావు కాపాడుకుంటూ వచ్చాడు. కరోనా సమయంలో వెంకట చలపతి తీవ్ర ఇబ్బందులు పడి కుటుంబం ఆర్థికంగా చితికిపోయింది. ఈ తర్వాత ఇంట్లో కుమారుని పెళ్లి సమయంలో కూడ అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వారికున్న ఒకే ఒక్క ఆధారం పొలం అమ్మి అప్పులు తీర్చాలని సుబ్బారావు భావించాడు. పొలం విక్రయించేందుకు ప్రయత్నించగా అతనికి ఆ పొలం వేరొకరి పేరుపైన ఉందన్న విషయం బయటపడింది. పాల వెంకట చలపతి స్థానంలో పట్టాదారునిగా కట్టా శ్రావణీ పేరు వెబ్‌ల్యాండ్‌లో రెవెన్యూ అధికారులు అక్రమంగా ఎక్కించారు. అసలు విషయం ఏమిటంటే మొన్నటివరకు కూడ ఈ పొలంపైన ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద ఈ కుటుంబం >>2





ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా శనివారం ఢిల్లీలో భారీ ప్రదర్శన జరిపిన ఆప్ కార్యకర్తలు

# దుష్ప్రచారం తిప్పికొట్టండి

>> కంగా అడుగులు వేయాలన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందామన్నారు. ప్రజల ఇంటి ముంగింటకే సరఫరా చేయాలనే ఉద్దేశంతో 9,260 సంచార పంపిణీ వాహనాలను ప్రవేశ పెట్టిందన్నారు. ఇది వృద్దులు, వికలాంగులు, వేతన కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలను తొలిగించిం దన్నారు. సంచార వాహనాల యాజమానులైన షెడ్యూల్ కులాలు, షెడ్యూలన తెగలు, బలహీన వర్గాల, అల్ప సంఖ్యాక వర్గాలకు చెందిన వారికి ఇది లాభదాయమైన ఉపాధినికూడా అందించిందన్నారు.

మా ప్రభుత్వం 2019-2023 సంవత్స రాల మధ్య కాలంలో బియ్యం సబ్సిడీ కింద చేసే వ్యయం రూ.29,628కోట్లు అన్నారు. 2014-19 మధ్య తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయంలో బియ్యం రాయితీ కింద కేవలం 14,256 కోట్లు మాత్రమే వ్యయం చేసారన్నారు. కుటుంబంలో సంపాదించే కుటుంబ పెద్ద దురదృష్టవశాత్తు మరణిస్తే, ఆ పేత కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో వైఎస్సాఆర్ బీమా పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ పథకం కింద 2022-23 ఆర్దిక సంవత్సరం నుండి ఇప్పటి వరకు సహజ మరణం పొందిన 45,000కుటుంబాలు, ప్రమాదవశాత్తు మరణించిన 4000 కంటే ఎక్కువ కుటుంబాలకు రూ.650 కోట్లు ప్రయోజనం లభించిందన్నారు. కాపు, కమ్మ, రెడ్డి, బ్రాహ్మణ, ఆర్యవైశ్య, క్షత్రియ కులాలలో ఆర్దికంగా వెనుకబడిన వారితో సర్వతోముఖాభివృద్ధిపై దృష్టి సారించేందుకు, మన ప్రభుత్వం ఈ వర్గాల వారి సంక్షేమానికి ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ శాఖ 2019-2024 సంవత్స రాల మధ్య కాలంలో 1.15లక్షల మంది లబ్దిదారులకు రూ. 36,321 కోట్లు ఖర్చు చేసామన్నారు. వైఎస్సార్ ఇబిసి నేస్తం పథకం కింద అగ్రకులాలల్లో ఆర్దికంగా వెనుకబడిన రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమ మొదలైన ఓసీ వర్గాలలోని ఆర్దికంగా వెనుకబడిన 4,39లక్షల మంది మహిళలకు రూ.1,257కోట్లు పంపిణీ చేసామన్నారు. వైఎస్సార్ కాపు నేస్తం కింద కాపు,, బలిజ, తెలగ, ఒంటరి సామాజిక వర్గాలకు చెందిన 3.57లక్షల మంది మహిళలకు రూ.2,069 కోట్లు పంపిణీ చేసామన్నారు. వైఎస్సాఆర్ నేతన్న నేస్తం ద్వారా రూ.81,783 మంది లబ్దిదారులకు రూ.983కోట్లు పంపిణీ చేసామన్నారు.

జగనన్నతోడు పథకం కింద 16లక్షల 73వేల మంది వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, చేతివృత్తుల వారికి రూ.3,374 పంపిణీ చేయటం జరిగింది. జగనన్న చేదోడు పథకం కింద రజకులు, నాయీ బ్రహ్మణులు, దర్జీ పని వార్లకు చెందిన 3లక్షల 40వేల మంది లబ్దిదారులకు రూపే.1,268 కోట్లు అందించడం జరిగింది. వైఎస్సార్ వాహన మిత్ర పథకం కింద 2.78 లక్షల మందికిపైగా టాక్సీ, క్యాబ్, ఆటో డ్రైవర్లుకు రూ.1,305 కోట్లు ఆర్దిక సహాయాన్ని అందించారు.

# 160 సీట్లు మావే

>> అంశంలో పవన్‌కల్యాణ్ ముందుకొచ్చారన్నారు. పవన్‌కల్యాణ్ పద్ధతైన వ్యక్తి అని, జనసేన ఆవిర్భావం నుంచి నేడు అభ్యర్థుల ఎంపికలో కీలకపాత్ర పోషిస్తున్నానని అన్నారు. టిడిపికి ఒక విశ్వసనీయత ఉందన్నారు. బిజెపి జాతీయ పార్టీగా ఉందని తెలిపారు.

**సీట్లు త్యాగం చేసిన వారిని ఎపుడూ మర్చిపోను:**

పొత్తులో భాగంగా అందరికీ టిక్కెట్లు ఇవ్వలేకపోయామని, ఈ ఐదేళ్లలో ఎంతో పోరాడి జైళ్లకు కూడా వెళ్లారన్నారు. కానీ రాష్ట్రం గెలవాలి, ప్రజలకు న్యాయం జరగాలని అనుకున్నపుడు కొన్ని త్యాగాలు తప్పవన్నారు. విశాఖ సౌత్ నియోజకవర్గం నుంచి గండి బాబ్జీ, అనకాపల్లి నుంచి పీలా గోవింద్, పిఠాపురం నుంచి వర్మ, నిడదవోలు నుంచి శేషారావు, ఉంగుటూరు నుంచి గన్ని వీరాంజనేయులు, తెనాలి నుంచి ఆలపాటి రాజా, తిరుపతి నుంచి సుగుణమ్మ, పాతపట్నం నుంచి రమణ, శ్రీకాకుళం నుంచి లక్ష్మీదేవి, మైలవరం నుంచి దేవినేని ఉమామహేశ్వరరావు, పెదకూరపాడు నుంచి శ్రీధర్, ఇలా దాదాపు 31 మంది ముఖ్యనేతలకు మనం సీట్లు ఇవ్వలేకపోయామని అన్నారు. జనసేనదీ అదే పరిస్థితి అని చెప్పారు. దీనర్థం వారు కష్టపడలేదని కాదు కష్టపడ్డారని, కానీ రాష్ట్రం కోసం, ప్రజల కోసం త్యాగం చేయాల్సి వచ్చిందన్నారు.. సీట్లు త్యాగం చేసిన వారినిఎపుడూ మర్చిపోనని అన్నారు.

**నిలబెట్టిన ప్రతి అభ్యర్థి గెలవాలి:**

ఈసారి ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికను మూడు పార్టీల నేతలు కలిసి చర్చించామని, అభ్యర్థుల ఎంపికలో నిద్రలేని రాత్రులు కూడ గడిపామన్నారు. మూడు పార్టీలదీ ఒకటే ఆలోచన అని నిలబెట్టిన ప్రతి అభ్యర్థి గెలవాలని అన్నారు. జీవితంలో డబ్బు సంపాదిస్తారని, కోరుకున్న రంగాల్లో రాణిస్తారని, రాజకీయాల ద్వారా సమాజాన్ని ప్రభావితం చేయడంతోపాటు గుర్తింపుకూడ వస్తుందని నేటితరం ఆలోచిస్తోందని అన్నారు. రాగద్వేషాలకు అతీతంగా ఎంపిక చేశానని చంద్రబాబు తెలిపారు.

**రాష్ట్ర భవిష్యత్‌కు వేసే పునాదితో 30 ఏళ్లకు ఎదురుండదు:**

రాష్ట్ర భవిష్యత్‌కు ఈ మూడు పార్టీలు వేసే పునాదితో 30 ఏళ్లు ఎదురులేకుండా ఉండాలని అన్నారు. ఎడ్లబండ్లపై నుంచి డ్రైవర్ లెస్‌కార్ల దాకా వచ్చామని, కరెంట్ లేని స్థితి నుంచి సోలార్ ఉత్పత్తి వరకూ వచ్చామని అన్నారు. దేశానికి ఎన్డీయే ఉపయోగపడినట్టే రాష్ట్రాన్ని బాగుచేసేందుకు టిడిపి కంకణం కట్టుకుందన్నారు. పేదరికం లేని రాష్ట్రంగా ఎపిని తయారుచేస్తామన్నారు. నేను చాలా మంది ముఖ్యమంత్రులను చూశానని, జగన్‌రెడ్డి లాంటి వ్యక్తి ఉంటాడు. ఇలాంటి రాజకీయాలు చేస్తాడని జీవితంలో ఊహించలేదన్నారు. రాజకీయాలను వ్యాపారం చేశారన్నారు. ఒక సిఎంగా ఉండే వ్యక్తి ఇలా అబద్ధాలు చెప్పటం మామూలు విషయం కాదన్నారు.

**ఎపిని డ్రగ్స్‌కు అడ్డాగా మార్చిన జగన్:**

విశాఖలో ఇటీవల డ్రగ్స్ పట్టుకున్నారని, 25వేల కిలోల డ్రగ్స్ రాష్ట్రానికి బ్రెజిల్ నుంచి వచ్చాయని, ఆఫ్ఘనిస్థాన్ నుంచి కూడ డ్రగ్స్ వచ్చాయన్నారు. ఎపిలో డ్రగ్స్ వాడకం విపరీతంగా ఉందన్నారు. ముంద్రా పోర్టులో గతంలో డ్రగ్స్ పట్టుబడ్డాయని, ఇందులో కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి ప్రమేయముందని చెప్పినా, ఇంతవరకూ ఆ కేసు ఏమైందో తెలీదన్నారు. నిన్న విశాఖ డ్రగ్స్ పట్టుబడిన దాంట్లో వాళ్ల పార్టీ వ్యక్తే ఉన్నాడన్నారు. బ్రెజిల్ ప్రెసిడెంట్‌కు శుభాకాంక్షలు చెబుతూ, విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారని, బ్రెజిల్ ప్రెసిడెంటట్‌తో వీరికి సంబంధం ఉందన్నారు.

**ముస్లింలకు వైఎస్సార్సీ ప్రభుత్వం ఏం న్యాయం చేసింది?**

గంజాయి, డ్రగ్స్‌లో వేలకోట్లు దోపిడీ, మద్యం, మైన్, శాండ్, సెటిల్‌మెంట్లతో 40ఏళ్లుగా సంపాదించిన ఆస్తులను బెదిరించి లాక్కుంటున్నారని చంద్రబాబు దుయ్యబట్టారు. బ్యూరోక్రసీని దెబ్బతీయటంతోపాటు ఐఎఎస్, ఐపిఎస్‌లను భయపెట్టారని, వైఎస్సార్సీ నేతలుచెప్పింది చేయకపోతే బదిలీలు, లేకుంటే బెదిరింపులు అన్నారు. ఈ పోరాటం రాష్ట్ర భవిష్యత్ కోసం చేసే పోరాటం అన్నారు. వైఎస్సార్సీ అభ్యర్థుల జాబితా చూస్తే ముస్లింలు, ఎస్సీ, ఎస్టీలకు ఈ ప్రభుత్వం ఏం న్యాయం చేసింది? సబ్ ప్లాన్ నిధులు ఏమయ్యాయి? డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్‌డెలివరీ చేశారని అన్నారు.

**160 నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం:**

ఎన్డీయే జాతీయస్థాయిలో నూటికి నూరుశాతం అధికారంలోకి వస్తుందని, 400కు పైగా స్థానాలతో కేంద్రంలో, 160కి పైగా స్థానాలతో ఎపిలో అధికారంలోకి మనం రాబోతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.. 24 ఎంపిలూ గెలవబోతున్నామని తెలిపారు. 25 ఎంపిలు గెలిస్తే అదొక చరిత్రగా ఉంటుందన్నారు.. కడప పార్లమెంట్ స్థానాన్నికూడా మనమే గెలుస్తున్నామని అన్నారు. ఏముఖం పెట్టుకుని వైఎస్సార్సీ ఓట్లు అడుగుతుంది? అని అన్నారు. 160సీట్లు గెలిచేందుకు త్వరలోఎన్నికల ప్రచారం నిర్వహించబోతున్నామని అన్నారు. మళ్లీ ఇక్కడే సమావేశమవుదామని, విజయం దిశగా సమావేశం పెట్టుకుని ఎన్నికలకు వెళ్దామని చంద్రబాబు పిలుపునిచ్చారు.



శనివారం థింపూలో భూటాన్ రాజు జిగ్మే వాంగ్చుక్‌తో ప్రధాని మోడి

# 10 వేల కోట్ల ప్యాకేజి

>> తెలిపారు. భారత ప్రధాని మోడీకి భూటాన్ అత్యున్నత పౌరపురస్కారం ఆర్డర్ ఆఫ్‌ది డ్రగ్ గ్యాల్పో అందచేసింది. ఈఅవార్డును అందుకున్న తొలి విదేశీప్రభుత్వాదినేత మోడీయే కావడం గమనార్మం. రెండురోజులపర్యటనలో ప్రధాని భూటాన్ ప్రధాని త్సేరింగ్ టోబ్గేతో ద్వైపాక్షిక ఇంధన సహకారానికి సంబంధించిన అంశాలను సమీక్షించారు.

పునరుత్పాదక ఇంధనం, వ్యవసాయం, పర్యావరణం పర్యాటకం రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోడంపై అవగాహన ఏర్పాటు చేసుకున్నారు. రెండురోజుల పాటు భూటాన్‌లో పర్యటించిన ప్రధాని భూటాన్‌రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్ తనకు వీడ్కోలు చెప్పేందుకు ప్రధాని షేరింగ్ టోబ్గేతో కలిసి ఎయిర్‌పోర్టుకు వచ్చారు.

తాను ఢిల్లీకి బయలుదేరుతుండగా విమానాశ్రయానికి వచ్చినందుకు భూటాన్‌రాజుకు ధన్యవాదాలని, ఇది నేను మీనుంచి పొందినప్రత్యేక గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. రెండు దేశాలమధ్య జరిగిన చర్చలు పరస్పర స్నేహాన్ని మరింత బలపరుస్తాయని దేశ అత్యున్నతపురస్కారం ప్రధానంచేసినందుకు కృతజ్ఞతలు అని మోడీ తన సోషల్‌మీడియాలో రాసుకొచ్చారు.

# మంచినీటికోసం వెయ్యికోట్లు

>> నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ ద్వారా వీలైనంత వరకు కూలీలకు 100 రోజుల పని దినాలు కల్పించాలన్నారు. మంచినీటి సరఫరా, ఉపాధి పనుల విధులను నిర్వహించే అధికారులకు ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో మంచినీటి కోసం ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

గ్రామాల్లో ఊరిచివరి ప్రాంతాల్లో సహజంగానే మంచి నీటి సమస్యలుంటాయ న్నారు., వాటిని పరిష్కరిస్తూ వేసవిని దృష్టిలో ఉంచుకుని అవసరమై చోట ట్యాంకర్లతో మంచి నీటిని సరఫరా చేయాలన్నారు. 80శాతానికి పైగా పనులు పూర్తయిన మంచినీటి పథకాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రావాలని ఆదేశించారు.

మండల స్థాయిలో గ్రామీణ మంచినీటి సరఫరా అధికారులు పరిస్థితులను సమీక్షించుకోవాలన్నారు. పంచాయతీరాజ్ పరిధిలో పనిచేయని బోర్లు గుర్తించి వాటికి మరమ్మత్తులు చేయించాలన్నారు. బోర్లు అవసరమైనచోట పాయింట్లు గుర్తించి కొత్తగా బోర్లు వేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ మంచినీటి వ్యవస్థ నిర్వహణకు ఇప్పటికే విడుదల చేసిన నిధులకు తోడు అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేస్తామని స్పష్టం చేసారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:23/03/24

DAY - SINGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 953936
2nd Prize Rs.7000/- 52567
3rd Prize Rs.3500/-
24802 25758 32937 34086 37727
38621 45847 52962 70082 72437
4th Prize Rs.200/-
0553 1325 2832 2844 3309 4417 4844
5462 9729 9862
5th Prize Rs.100/-
0951 1723 5785 6349 7128 7363 7590
8423 9019 9475
6th Prize Rs.50/-
0045 1298 3081 4694 5787 7032 8920
0060 1374 3344 4763 5824 7052 9119
0107 1391 3531 4867 5989 7113 9150
0119 1392 3661 4924 5990 7159 9335
0139 1522 3773 5097 6085 7238 9461
0177 1544 3809 5118 6103 7378 9526
0186 1687 3826 5201 6146 7414 9592
0250 2155 3953 5281 6182 7620 9686
0373 2396 4105 5331 6254 7635 9815
0502 2411 4145 5426 6295 7678 9984
0719 2413 4166 5494 6495 7907
0968 2501 4239 5558 6552 7976
1026 2533 4256 5686 6606 8076
1093 2632 4266 5696 6618 8803
1257 2989 4377 5702 6669 8876

DAY - KUIL SERIES Dr No:231
1st Prize Rs.100000/- 327681
2nd Prize Rs.7000/- 91913
3rd Prize Rs.3500/-
07113 11603 19502 27971 56870
57827 68901 84404 91182 93968
4th Prize Rs.200/-
1769 4207 5525 5862 6034 7222 7233
8023 8578 9583
5th Prize Rs.100/-
1541 1707 1978 4022 4664 4910 5210
6132 7682 8725
6th Prize Rs.50/-
0046 1846 3585 5509 6582 7552 8802
0167 1851 3682 5529 6646 7555 8825
0217 1987 3693 5663 6679 7675 8916
0317 1991 3962 5697 6874 7820 8997
0335 2024 3981 5800 6903 7828 9072
0414 2098 4031 6107 7008 7877 9132
0445 2289 4056 6163 7018 8117 9352
0544 2297 4121 6169 7059 8145 9503
0830 2583 4148 6182 7064 8335 9682
0978 2604 4399 6209 7095 8352 9996
1198 2630 4722 6272 7170 8486
1279 2696 4846 6317 7382 8545
1517 3031 4875 6480 7422 8601
1681 3365 4980 6529 7480 8631
1761 3575 5276 6543 7525 8728

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:23/03/24

DAY - ROSA SERIES Dr No:231
1st Prize Rs.100000/- 386462
2nd Prize Rs.7000/- 21861
3rd Prize Rs.3500/-
05940 23288 27346 30970 52768
53286 57743 58337 59291 84295
4th Prize Rs.200/-
1322 1324 1986 2849 4048 4207 4873
5005 7202 9301
5th Prize Rs.100/-
1188 1462 1868 1889 3860 4024 5576
6112 6511 7011
6th Prize Rs.50/-
0095 2470 4122 5229 6764 7986 8928
0402 2637 4197 5315 6798 8073 9140
0689 2659 4240 5362 6841 8111 9237
0706 2784 4345 5404 7068 8194 9417
0748 2905 4554 5451 7086 8331 9620
0857 2915 4567 5466 7413 8506 9672
0987 2935 4617 5486 7425 8586 9791
0990 3093 4656 5517 7430 8588 9807
1210 3348 4770 5520 7561 8603 9821
1248 3394 4811 5579 7621 8671 9983
1256 3496 4827 5727 7631 8675
1774 3737 4849 5737 7880 8719
1967 3772 4899 5943 7915 8776
2149 3931 5098 6096 7943 8840
2316 4094 5154 6410 7949 8905

DAY - DEAR SERIES Dr No:231
1st Prize Rs.100000/- 577869
2nd Prize Rs.7000/- 89007
3rd Prize Rs.3500/-
03051 09956 13520 13575 25638
34818 41879 52091 61791 75599
4th Prize Rs.200/-
0377 1465 2327 2403 3205 5804 5817
6060 7009 8488
5th Prize Rs.100/-
0539 1292 2276 6256 6294 6297 6564
9313 9369 9373
6th Prize Rs.50/-
0069 1444 2597 3718 5007 6616 8988
0084 1590 2710 3744 5043 6723 9032
0338 1659 2714 3785 5152 6904 9033
0358 1817 2752 3831 5386 6922 9231
0509 1821 2768 3882 5622 7057 9350
0563 1889 2789 4013 5686 7225 9704
0652 1892 2849 4250 5762 7263 9738
0672 1893 3132 4297 5777 7684 9747
0812 1951 3242 4363 5863 7865 9910
0942 1961 3365 4467 6048 7920 9914
0946 2046 3397 4709 6275 8376
1148 2082 3511 4714 6350 8588
1336 2477 3581 4757 6458 8688
1343 2483 3620 4762 6487 8768
1376 2590 3633 4942 6605 8899

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:23/03/24

DAY - THANGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 135855
2nd Prize Rs.7000/- 42421
3rd Prize Rs.3500/-
10971 14941 39542 42967 54207
58970 82005 85283 95171 96607
4th Prize Rs.200/-
0122 0397 0714 2172 2451 3134 4006
4499 5911 6530
5th Prize Rs.100/-
0538 1629 3207 3730 4147 5112 6907
8151 8463 9953
6th Prize Rs.50/-
0101 1876 3376 5033 6647 7919 9406
0143 1949 3409 5098 6687 7958 9458
0260 2061 3435 5179 6858 8053 9512
0319 2179 3507 5406 6911 8106 9560
0415 2386 3568 5545 6937 8267 9566
0607 2407 3572 5578 7014 8278 9631
0679 2495 3595 5800 7125 8333 9723
0690 2707 3641 5927 7131 8348 9735
0777 2870 4641 5977 7179 8582 9737
0790 2876 4717 5983 7360 8724 9760
0912 3098 4820 6031 7456 8801
1271 3111 4873 6052 7465 9072
1339 3121 4874 6220 7642 9175
1534 3217 4884 6584 7742 9216
1777 3234 4889 6597 7908 9329

DAY - VAIRAM SERIES Dr No:90
1st Prize Rs.50000/- 946953
2nd Prize Rs.7000/- 83393
3rd Prize Rs.3500/-
03306 04156 30483 43027 46143
49420 57903 63075 85749 90491
4th Prize Rs.200/-
1295 3901 3994 4124 4225 5367 5933
6216 7685 8370
5th Prize Rs.100/-
0883 3761 3854 4085 4250 4503 5724
9626 9778 9950
6th Prize Rs.50/-
0068 2260 3166 4663 5726 7357 8983
0150 2302 3440 4670 5807 7617 9003
0537 2505 3577 4682 6195 7660 9216
0551 2610 3633 4739 6204 7665 9266
0643 2624 3866 4957 6234 7907 9465
0993 2659 3872 4970 6263 7931 9585
1035 2749 3875 4995 6303 8061 9657
1066 2818 3895 5060 6377 8096 9767
1136 2819 3946 5234 6398 8242 9939
1508 2825 3961 5375 6644 8532 9998
1588 2870 4019 5423 6720 8594
1592 2944 4089 5507 6743 8692
1748 3073 4184 5585 6821 8871
1767 3090 4298 5610 7224 8933
2006 3138 4577 5688 7353 8969

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:23/03/24

DAY - NALLANERAM SERIES Dr No:231
1st Prize Rs.50000/- 661114
2nd Prize Rs.7000/- 67079
3rd Prize Rs.3500/-
25323 27155 30252 36844 38955
46567 67351 84306 88382 91301
4th Prize Rs.200/-
0803 1930 2272 3123 3436 4938 6603
7144 7654 9364
5th Prize Rs.100/-
0450 1278 1942 2384 2967 2995 3081
5248 6597 7387
6th Prize Rs.50/-
0050 1722 2537 4522 6436 7822 8926
0054 1723 2673 4769 6513 7843 9048
0137 1777 2700 4806 6602 7845 9278
0142 1822 3062 4949 6678 7890 9298
0185 1910 3095 5218 6882 7990 9401
0190 2010 3165 5377 6968 8035 9656
0245 2023 4072 5636 7020 8136 9716
0381 2028 4088 5665 7075 8268 9766
0551 2091 4126 5676 7182 8362 9900
0647 2125 4301 5822 7472 8394 9951
0981 2211 4375 5951 7499 8517
1072 2228 4392 5956 7628 8621
1159 2311 4453 6251 7699 8683
1165 2341 4504 6274 7734 8740
1459 2369 4518 6405 7764 8783

DAY - MANI SERIES Dr No:90
1st Prize Rs.50000/- 276815
2nd Prize Rs.7000/- 62735
3rd Prize Rs.3500/-
03572 08801 09081 12114 12168
12243 14530 22291 53217 71273
4th Prize Rs.200/-
0561 1584 2274 2903 3567 4353 5812
7206 8390 9902
5th Prize Rs.100/-
1342 1640 2896 5538 7037 7560 7684
7772 7960 8556
6th Prize Rs.50/-
0220 1218 3998 6227 6997 8443 9256
0305 1240 4255 6245 7104 8489 9312
0359 1292 4300 6398 7441 8541 9329
0362 1346 4356 6413 7557 8547 9348
0479 1425 4381 6423 7773 8600 9459
0524 1539 4418 6473 7798 8619 9494
0529 1614 4822 6527 7841 8715 9526
0546 1734 4913 6545 8022 8735 9557
0555 2195 5024 6631 8038 8805 9621
0770 2660 5119 6640 8141 8811 9778
0794 2824 5126 6651 8221 8919
0902 3015 5470 6677 8234 8997
1041 3225 5835 6838 8298 9059
1044 3259 5880 6885 8323 9158
1191 3850 6141 6959 8372 9207

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:23/03/24

DAY - KUMARAN SERIES Dr No:231
1st Prize Rs.50000/- 448537
2nd Prize Rs.7000/- 27563
3rd Prize Rs.3500/-
21155 27023 28221 34353 35013
63555 67931 69250 92169 97928
4th Prize Rs.200/-
0153 1520 2490 2666 4880 5762 6127
6652 7285 9815
5th Prize Rs.100/-
0042 1195 2056 2103 3125 4107 6911
7591 8405 9094
6th Prize Rs.50/-
0036 1475 3333 4508 6233 7783 9035
0161 1506 3416 4524 6264 7825 9101
0189 1527 3457 4666 6321 7882 9233
0372 1710 3499 4705 6392 7967 9308
0496 1886 3604 4762 6526 7981 9363
0534 1900 3853 4827 6607 8331 9429
0648 1916 3893 4987 6718 8362 9499
0755 2044 3937 5088 6994 8416 9639
0793 2352 3970 5574 7171 8524 9916
0900 2697 4018 5754 7194 8553 9966
0904 2829 4201 5763 7269 8557
0961 2857 4225 5776 7274 8872
0984 3004 4266 5857 7395 8893
1151 3253 4268 6026 7492 8985
1196 3287 4433 6061 7522 8988

DAY - VISHNU SERIES Dr No:231
1st Prize Rs.50000/- 975302
2nd Prize Rs.7000/- 58409
3rd Prize Rs.3500/-
01710 04621 15544 20990 43660
62597 62687 68242 90430 93715
4th Prize Rs.200/-
0414 0798 1216 1859 4509 5323 6236
6418 6753 8742
5th Prize Rs.100/-
1728 1887 4371 5213 5270 5963 6873
9013 9765 9963
6th Prize Rs.50/-
0024 1661 2877 4311 5749 6562 8598
0103 1722 3002 4510 5756 6629 8901
0234 1747 3045 4534 5818 6651 8993
0496 1764 3068 4703 5869 6877 9562
0662 1802 3080 4782 5952 7075 9568
0771 1996 3129 4873 5980 7114 9657
0793 2053 3169 4994 6035 7312 9831
0799 2281 3371 5062 6143 7542 9909
1150 2415 3390 5180 6232 7635 9960
1153 2466 3443 5275 6234 7642 9980
1177 2581 3596 5360 6272 7716
1282 2604 3643 5524 6356 7978
1452 2681 3674 5628 6538 8090
1477 2740 3872 5672 6546 8228
1660 2873 4291 5709 6551 8329

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:23/03/24

SWARNALAXMI SERIES Dr No:231
1st Prize Rs.50000/- 258336
2nd Prize Rs.7000/- 36708
3rd Prize Rs.3500/-
14474 14891 25823 47420 69385
71261 82203 82745 93226 93644
4th Prize Rs.200/-
0037 0587 1021 1619 1725 1856 3367
4009 4206 4337
5th Prize Rs.100/-
1693 1732 1918 4262 5000 6161 6518
6989 7609 9234
6th Prize Rs.50/-
0057 1636 3275 4694 6162 7634 9022
0101 1737 3292 4858 6177 7682 9200
0134 1823 3481 5050 6387 7745 9216
0170 2087 3491 5147 6500 7810 9347
0176 2116 3494 5316 6527 7882 9438
0224 2362 3512 5451 6738 8045 9524
0408 2365 3589 5504 6772 8123 9794
0685 2398 3612 5512 6893 8254 9798
0754 2406 3783 5597 6895 8258 9945
0789 2523 4041 5786 6969 8458 9991
0821 2615 4061 5805 7077 8698
1023 2684 4121 5873 7142 8796
1248 2756 4187 5881 7244 8842
1270 2850 4322 5924 7358 8965
1397 2924 4487 6055 7606 9006

DAY - LION SERIES Dr No:90
1st Prize Rs.50000/- 946154
2nd Prize Rs.7000/- 46967
3rd Prize Rs.3500/-
13896 24346 35578 46380 57964
68386 68904 79682 81638 92537
4th Prize Rs.200/-
3779 4793 4849 6269 6326 6490 7313
7463 7472 8952
5th Prize Rs.100/-
1174 2508 3703 3740 4590 4723 5525
7544 7768 9473
6th Prize Rs.50/-
0010 1687 2832 4355 5854 7075 8854
0309 1756 2994 4439 5905 7299 8975
0506 1786 3019 4455 6070 7312 9043
0547 1788 3088 4580 6247 7556 9059
0588 1846 3194 4817 6444 7744 9124
0717 1940 3202 4922 6452 7775 9137
0843 2107 3279 4974 6555 8055 9397
0899 2242 3332 5019 6578 8140 9426
0955 2295 3340 5270 6626 8192 9880
1002 2364 3786 5535 6643 8196 9999
1030 2466 3817 5581 6661 8219
1165 2573 3842 5595 6935 8304
1290 2618 3932 5706 6978 8410
1394 2700 3998 5825 7023 8459
1484 2704 4067 5835 7062 8547

# గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు అస్వస్థత!



**విజయవాడ, మార్చి23, ప్రభాతవార్త:** గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అస్వస్థతకు గురైనట్లు సమాచారం. అందుబాటులోకి వచ్చిన సమాచారాన్ని అనుసరించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉదర భాగంలో నొప్పితో ఇబ్బంది పడుతుండగా రాజ్‌భవన్ వైద్యుల పరీక్షించారు. మెరుగైన వైద్యం కోసం విజయవాడ శివారుల్లోని మణి పాల్ ఆస్పత్రికి తీసుకుని వెళ్లారు. అక్కడి వైద్యులు ఆయనను చికిత్స, వైద్యపరీక్షల నిమిత్తం ఆస్పత్రిలో ఉండాలని సూచించారు. ఆస్పత్రిలో ప్రముఖులను నిర్దేశించిన విభాగంలో ఆయన అడ్మిట్ అయ్యారు. ఆయనకు ఎండోస్కోపి టెస్టులు నిర్వహించాలని గవర్నర్‌కు వైద్యులు సూచించారు. ఎండోస్కోపి వైద్య పరీక్ష లకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అంగీకరించ డంతో వైద్యులు అందుకు సిద్దపడుతున్నారు. రేపు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను వైద్యులు డిసార్జ్ చేసే అవకాశం ఉందంటున్నారు.

# కేజ్రీవాల్ పిటిషన్‌కు ఢిల్లీ హైకోర్టు తిరస్కృతి

## అత్యవసర విచారణ సాధ్యంకాదని వెల్లడి, బుధవారానికి వాయిదా

**న్యూఢిల్లీ, మార్చి 23:** ఇడి అధికారులు తనను అరెస్టుచేయడాన్ని సవాల్‌చేస్తూ ఢిల్లీహైకోర్టులో పిటిషన్ దాఖలుచేసి అత్యవసర విచారణచేయాలన్న ఢిల్లీ సిఎం అభ్యర్థనను ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చింది. ఈకేసులో ఉన్న తీవ్రతను పరిగణనలోనికి తీసుకుని ఆదివారం నాడు అత్యవసర విచారణచేయాలని కేజ్రీవాల్ తరపు న్యాయవాదులుకోరారు. ఢిల్లీ హైకోర్టు పిటిషన్‌ను స్వీకరించి బుధవారం ఈ పిటిషన్ విచారిస్తామని ప్రకటించింది. హైకోర్టు రిజిస్ట్రీకూడా ఈ సమాచారాన్ని ధృవీకరించింది. తన అరెస్టు చెల్లనేరదని, ఎలాంటి అక్రమాలు లేవని, రద్దయిన ఎక్సైజ్‌పాలసీపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, కేవలం రాజకీయ కుట్రతోనే తనను ఈకేసులో చేర్చారని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వాదిస్తున్న సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌ను స్వీకరించిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ అత్యవసర విచారణ అవసరం లేదని, బుధవారం విచారణచేస్తామని స్పష్టంచేయడంతో ఆప్ నేతలకు నిరాశ ఎదురయింది.

# ఢిల్లీకి తెలంగాణ బిజెపి నేతలు

## ఎంపి అభ్యర్థులపై కసరత్తు

**హైదరాబాద్, మార్చి 23 ప్రభాతవార్త:** లోకసభ ఎన్నికలపై బిజెపి దృష్టిసారించింది. అందులో భాగంగానే రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలువాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. అందులో భాగంగానే అభ్యర్థుల ఎంపిక మొదలు, ప్రచారం వరకు నేతలు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో బిజెపి సెంట్రల్ ఎలక్షన్ కమిటీ శనివారం ఢిల్లీలో భేటి అయింది. ఈ సమావేశంలో అభ్యర్థుల కసరత్తు జరుగుతంది. రాష్ట్రంలో ఇద్దరు నేతలను ఎంపిక చేయాల్సింది ఉంది. ఈ క్రమంలోనే రాష్ట్రం నుంచి పలువురు నేతలు ఢిల్లీకి వెళ్లారు. బిజెపి ఎంపి డా.లక్ష్మణ్‌తో పాటు పలువురు నేతలు ఉన్నారు.

# 'రెవెన్యూ' కాటు!

>> లబ్ది పొందుతూనే ఉంది. ఈ పొలం కట్టా శ్రావణీ పేరు తొలగించి తమ పొలం తమ పేరుతో ఎక్కించాలని సుబ్బారావు గత కొన్ని ఏళ్లుగా ఒంటిమిట్ట రెవెన్యూ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరిగాడు. అయినా ప్రయోజనం లేకపోవడంతో అప్పుల ఊబినుంచి గట్టెక్కలేమని భావించి సుబ్బారావు రైలు కింద పడి మరణించాడు. సుబ్బారావు భార్య పద్మ(37), కుమార్తె వినయ(17) ఇంట్లోనే విషద్రావణం సేవించి బలవన్మరణానికి పాల్పడ్డారు. సుబ్బారావు సూసైడ్ నోట్‌లో రెవెన్యూ అధికారుల అవినీతే కారణం అని పేర్కొన్నాడు. ఈ సంఘటన శనివారం ఉదయం వెలుగుచూసింది. సుబ్బారావు ఇంటికి వెళ్లిన వారికి విగతజీవులై పద్మ, వినయ పడిఉన్న దృశ్యాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఇంతలోపే ఒంటిమిట్ట చెరువుకట్ట సమీపంలో సుబ్బారావు కూడ ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగుచూసింది. ఒకే కుటుంబంలో ముగ్గురు మరణించడంతో అంతా చేనేత కార్మికులు ఉన్న కొత్త మాధవరం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. నందలూరు రైల్వే పోలీసులు, ఒంటిమట్ట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. రెవెన్యూ అధికారుల అవినీతి వల్లే చేనేత కార్మిక కుటుంబం బలవన్మరణానికి పాల్పడినట్లు సూసైడ్ నోట్‌తో సహా సామాజిక మాధ్యమాల్లో పెద్దఎత్తున ప్రసారం కావడంతో రికార్డుల తారుమారుపై కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజు విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది.

ఒంటిమిట్ట మండలంలో భూ అక్రమాలు పెద్ద ఎత్తున జరిగిఉన్నాయి. అక్రమాలపై రెవెన్యూ అధికారులు సిద్ధం చేసిన నివేదిక అక్రమార్కులపై కొరడా ఝులిపించలేని నిస్సహాయ స్థితిలో కనిపిస్తోంది. అధికారపార్టీ నేతల అక్రమాలకు ఒంటిమిట్ట మండలంలో అడ్డుఅదుపు లేకుండా పోయింది. సుబ్బారావు బలవన్నరణానికి కారణమైన రెవెన్యూ అధికారులపై ఇప్పటికైన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందో లేదో వేచి చూడాల్సిందే.

## వారం - వర్జ్యం

తేది: 24-03-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం,
శిశిర ఋతువు, శుక్ల పక్షం
చతుర్దశి ఉ 9:56, పుబ్బ ఉ 7:33
వ,మ 02:40 -5:28,
దు:సా 04:46 - 05:35,
శుభసమయం ఉ.7:00-8:00,
రాహుకాలం - సా. 04:30-6:00 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఇంటర్వ్యూలలో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృషభ:** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. భూవివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**మిథునం:** బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. ఇంటర్వ్యూలలో విజయం.

**కర్కాటకం:** పాతమిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

**సింహం:** పాతమిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

**కన్య:** భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. భూ వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**తుల:** బంధువులను కలిసి కీలక వార్తలు వింటారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** విలువైన ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**ధనుస్సు:** జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**మకరం:** ముఖ్యమైన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**కుంభం:** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కళల పట్ల ఆకర్షణ కలుగుతుంది.

**మీనం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఉల్లంఘనలపై ఫిర్యాదు చేస్తే దాడులా?

### చంద్రబాబు ట్వీట్

**అమరావతి, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎలక్షన్‌కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేస్తే.. దాడులకు తెగబడతారా? అంటూ టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు శనివారం ట్వీట్ చేశారు. కడప టిడిపి నేత మాధవీరెడ్డిపై గన్నవరంలో వైసిపి మూకల దాడిని ఖండిస్తున్నానని పేర్కొన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసేందుకు మాధవీరెడ్డి ఫొటోలో తీస్తుంటే బెదిరించి దాడికి తెగబడినవారిపై వెంటనే కేసు నమోదుచేయాలని పేర్కొ న్నారు. ఆమెనే స్టేషన్‌కు రావాలంటూ పోలీసులు ఒత్తిడి చేయటంపై ఎన్నికల కమిషనర్ వెంటనే చర్యలు తీసుకోవాలని చంద్రబాబు టీట్ పోస్ట్ చేశారు.

## రైల్వే మజ్దూర్ యూనియన్ అదనపు సహాయ కార్యదర్శిగా మధుసూధన్

**గుంతకల్లు రైల్వే, మార్చి 23 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రానున్న రోజుల్లో మజ్దూర్ యూనియన్ చేపట్టబోయే ఉద్యమాలను, పోరాటాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు డివిజన్ కమిటీలో కొత్త ర క్తాన్ని నింపే చర్యలకు శ్రీకారం చుట్టింది. గుంతకల్లు డివిజనల్ సహాయ కార్యదర్శి పని చేసిన కె.యండి.గౌస్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఏర్పడిన ఖాళీని, ఆయన స్థానంలో జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా పని చేస్తున్న జి.మధుసూధన్‌రావును ఎంపిక చేశారు. ఇతని స్థానంలో గుత్తి ఓపెన్ లైన్ బ్రాంచి కార్యదర్శిగా పని చేస్తున్న కె.శేఖర్‌బాబును జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా సర్దుబాటు చేస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

# ఎలుగుబంటి దాడిలో ఇద్దరు మృతి

## మరొకరికి తీవ్ర గాయాలు



**శ్రీకాకుళం, మార్చి 23 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం అనకాపల్లి గ్రామంలో ఎలుగుబంటి తోటలో పనుల్లో నిమగ్నమైన వారిపై ఊహించని రీతిలో దాడిచేసింది. ఈ దాడిలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే వజ్రపుకొత్తూరు మండలంలోని పలు గ్రామాల్లో ఎలుగుబంట్లు స్వైరవిహారం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో పలువురిపై దాడులు కూడా చేశాయి. ప్రస్తుతం జీడి పిక్కల సీజన్ కావడంతో ఎలుగుబంట్లు తోటల్లోకి వచ్చేస్తున్నాయి. ఉదయం జీడితోటల్లో పనులకు వెళ్లి వారంతా పనులు చేసుకుంటుండగా ఆకస్మాత్తుగా ఎలుగుబంటి ఆ తోటలో ప్రత్యక్షమై దాడి చేసింది. ఈ దాడిలో ఇప్పికొండ కూర్మారావు (45), సీడిపల్లి లోకనాథం (46)లు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందారు. అలాగే సావిత్రమ్మ అనే మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో మిగతా వారు చెరో పక్కకు పరుగులు తీశారు. ఈ విషయం గ్రామస్తులకు తెలియడంతో వారంతా కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారు. సావిత్రమ్మకు గాయాలు కావడంతో ఆమెను చికిత్స కోసం 108 ద్వారా పలాస ఆసుపత్రికి తరలించారు.

గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను ఎలుగుబంటి పొట్టన పెట్టుకున్న విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న గ్రామస్తులు, స్థానికులు ఇంకెంత మందిని ఆ భల్లూకం బలి తీసుకుంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఎలుగుదాడి ఘటన సమాచారం తెలుసుకున్న అటవీ, పోలీస్ అధికారులు అనకాపల్లి గ్రామానికి చేరుకుని దానిని బంధించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. అటవీశాఖ అధికారులు కంటి తుడుపు చర్యలు తీసుకుని పోస్టర్లును అతికించి వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోకుండా అటవీశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎన్నికలలో భాగమే మోడీ దాడులు

## కాంగ్రెస్ నేత మాంగాటి గోపాల్ రెడ్డి ఆగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తిరుపతి హెల్త్, మార్చి 23, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపక్షాలను బలహీనం చేయడానికి తెలంగాణలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె కవితను అలాగే ఆమ్ ఆద్మీ పార్టీ స్థాపకులు, ఢిల్లీ సిఎం అరవింద్ క్రేజీవాల్ తదితర జాతీయ ప్రతిపక్ష నేతల అక్రమ కేసులను వెలికి తీసి అరెస్టులకు పాల్పడడం బిజెపికి వెన్నతో పెట్టిన విద్య అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రైతు నాయకుడు మాంగాటి గోపాల్ రెడ్డి ఆరోపణలు చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శనివారం మీడియా ముం దు కాంగ్రెస్ నాయకులతో కలిసి మాంగాటి మాట్లాడుతూ ప్రధాని మోడీ ఈ సారి ఎన్నికల్లో నాలుగు వందల సీట్లు సాధిస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని, భాజాపా 200 స్థానాలు కూడా గెలవదని, బిజెపికి దమ్ము, ధైర్యం ఉంటే నీతి నిజాయితీతో ఎన్నికల్లో గెలవాలి కానీ ఇలాంటి పుట్టిన రోజులు చేయకూడదని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బాండ్ల వ్యవహారం ప్రజలు దృష్టి మార్చడానికి కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలు తొమ్మిది చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్రిజ్ చేసిన కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ ఖాతాలను వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రానున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మరో శవం డోర్ డెలివరీ

### చిత్తూరులో ఘటన

### హత్య చేసిన వారిని అరెస్టు చేయాలని

### చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట కుటుంబ సభ్యులు ధర్నా



చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న పాచిగుంట దళితవాడ ప్రజలు

**చిత్తూరు, మార్చి 23 ప్రభాతవార్త:** లారీ డ్రైవర్‌గా విధులు నిర్వర్తించడానికి వెళ్ళిన ఓ వ్యక్తి తిరిగి ఇంటికి మృ తదేహమై డోర్ డెలవరీ కావడంతో చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరు మండలం పాచిగుంట గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. లారీ ఓనర్‌తో పాటు లారీ డ్రైవర్‌కు సన్నిహితంగా వుంటే ఓ వ్యక్తి తన భర్తను హత్య చేసి మృతదేహంను డోర్ డెవలరీ చేశారని తన భర్తను హత్య చేసిన వారిని సత్వరం అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట పాచిగుంట దళితవాడలోని మృతుడి బంధువులు, గ్రామస్తులు ధర్నాకు దిగడంతో ఉద్రిక్తత చోటుచేసుకొంది. వన్‌టౌన్‌ఇన్‌స్పెక్టర్ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌ఐ షెక్షావలీ నేతృత్వంలో పోలీసులు ఈ ఘటనపై విచారించి కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా వున్నాయి. గంగా ధరనెల్లూరు మండలం పాచిగుంట దళితవాడకు చెందిన సుధాకర్(48) లారీ డ్రైవర్‌గా లారీ యాజమాని నాగరాజు వద్ద పని చేస్తుందేవాడు. ఈ క్రమంలో లారీ లోడ్ తీసుకొని సుధాకర్ బెంగళూరు వెళ్ళి శుక్రవారం తెల్లవారుజాము చిత్తూరు కొంగారెడ్డిపల్లి చేరుకొని లారీలోని మద్యం సేవించి పడుకొన్నాడు. సుధాకర్‌కు మద్యం సేవించే అలవాటు వుండటంతో శుక్రవారం ఉదయం లారీని రోడ్డు ప్రక్కన వదలి సుధాకర్ మద్యం సేవించి నిద్రపోతుండటంతో యాజమాని నాగరాజు లేచి ఇంటికి వెళ్ళాల్సిందిగా చెప్పినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో నిద్రపోతున్నసుధాకర్ లారీనుండి లేక పోవడంతో సుధాకర్‌తో పాటు డ్రైవర్‌గా విధులు నిర్వర్తించే రఘును తీసుకువచ్చి సుధాకర్ లారీలో మద్యం మత్తులో పడివున్నాడు. అతనిని ఆటోలో తీసుకెళ్ళి ఇంటి వద్ద దింపిరా అని చెప్పి లారీలో నిద్రపోతున్న సుధాకర్‌నుఇద్దరు పట్టి ఆటో ఎక్కించాడు. సుధాకర్‌తోపాటు రఘు తోడుగా పాచిగుంటలోని సుధాకర్ ఇంటి వరకు వెళ్ళి ఆటో నుండి సుధాకర్‌ను దించి ఇంట్లోని వారితో ఏమి మాట్లాడకుండా తిరిగి వచ్చి వేశాడు. ఇంటి ఎదుట మృతదేహంలా పడి వున్న సుధాకర్‌ను చూసి కుటుంబ సభ్యులు లేపగా అతను లేవకపోవడంతో అనుమానం వచ్చి సమీపంలోని తుంగూండ్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు చికిత్స నిమిత్తం తరలించారు. ఈ మేరకు అప్పటికే సుధాకర్ మృతి చెంది వుండటంతో అక్కడి వైద్యులు అతని మృతదేహంనుపోస్టుమార్టంనిమిత్తంచిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ లోపు సుధాకర్ కుటుంబ సభ్యులు సుధాకర్‌ను లారీ యాజమాని నాగరాజు, సుధాకర్ స్నేహితుడు రఘులు కలిసి హత్యచేసి మృతదేహంను ఇంటికి పార్శిల్ పంపారని ఆరోపిస్తూ రోడ్డెక్కారు. సత్వరం సుధాకర్‌ను హత్య చేసిన లారీ యాజమాని నాగరాజు, సుధాకర్ స్నేహితుడైన మరో డ్రైవర్ రఘును అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్పందించిన చిత్తూరు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ విశ్వనాధరెడ్డి ధర్నా చేస్తున్న వారి వద్దకు వచ్చి విచారించి న్యాయం చేస్తామని చెప్పడంతో వారు ధర్నా ఉపక్రమించారు. ఈ మేరకు పోస్టుమార్టం నివేదిక అందిన మేరకు సుధాకర్‌ను హత్య చేశారా! లేక నిజంగానే సుధాకర్ మద్యం సేవించి మృతి చెందాడా! అనే విషయాలపై స్పష్టత రానుంది.

# 25, 26తేదీల్లో చంద్రబాబు కుప్పం పర్యటన

**అమరావతి, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంలో ఈనెల 25, 26 తేదీల్లో పర్యటించనున్నారు. ఈనెల 25న ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి ఆయన బయలుదేరి 10.40కి బెంళలూరు హాల్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అనంతరం హెలికాప్టర్‌ద్వారా కుప్పం న్యూపేటకు చేరుకుంటారు. తదుపరి కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని సందర్శిసానతరు.. అనంతరం కుప్పం టిడిపి కార్యాలయంలో పార్టీనేతలతోసమావేశమవుతారు. మధ్యాహ్నం 3.30 గంటలకు కుప్పం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రజల నుద్దేశించి బహిరంగసభలో మాట్లాడారు.. రాత్రికి కెవిఆర్ కల్యాణమండపంలో ఇఫ్తార్ విందుకు హాజరవుతారు. అనంతరం టిడిపి కార్యాలయంలోపార్టీ నేతలతో బాబు సమావేశమవుతారు. రాత్రికి కుప్పం ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో బసచేస్తారు.

26వ తేదీన ఉదయం కెవిఆర్ కళ్యాణ మండపంలో పలువురు నేతలు పార్టీలో చేరే కార్యక్ర మంలో పాల్గొంటారు. తదుపరి మధ్యాహ్నం 1గంట నుంచి బాబునగర్‌లో బాబుష్యూరిటీ-భవిష్యకు గ్యారెంటీ.. ఇంటింటి ప్రచారంలో చంద్రబాబు పాల్గొ ననున్నారు. సాయంత్రం 4.30 గంటలకు రాజుపేట గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతిని సందర్శిస్తారు. అనంతరం సాయంత్రం 6గంటలకు కుప్పం టిడిపి కార్యాలయంలో పార్టీనేతల సమావేశంలో ఆయన పాల్గొంటారు. రాత్రికి కుప్పం ఆర్‌అండ్‌బి గెస్ట్‌హైస్‌లో చంద్రబాబు బసచేస్తారు.

# పొరుగురాష్ట్రాలనూ ప్రమాదంలోకి నెట్టేసిన ఎపి గంజాయి మాఫియా

## వైఎస్సార్సీ ప్రభుత్వ దాష్టీకానికి కడప జిల్లాలో చేనేత కుటుంబం బలి: చంద్రబాబు

**అమరావతి, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపిలోని గంజాయి మాఫియా మన రాష్ట్ర ప్రజలనేకాదు పొరుగు రాష్ట్రాలవారిని కూడా ప్రమాదంలో నెట్టేసిందని టిడిపి జాతీయ అధ్యక్షుడుచంద్రబాబు పేర్కొన్నారు.. తెలంగాణ రాష్ట్రం, జగిత్యాలలో గంజాయి ముఠా అరెస్టు సమయంలో వెలుగుచూసిన వాస్తవాలు నివ్వెర పరిచాయని తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న ఈ ముఠాకి విశాఖలోని సీలేరు నుంచి గంజాయి సరఫరా కావటం ఎంతో ఆందోళన కల్గిందని అన్నారు.. మన రాష్ట్రంలో గంజాయి అమ్మకాల గురించి పొరుగు రాష్ట్ర పోలీ సులుచెబుతుంటే, ఈ ముఖ్యమంత్రికి సిగ్గు అన్పించటం లేదా? అని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ అధికారులకు అవమానకరంకాదా? అంటూనిలదీశారు.. దేశంలోఎక్కడ ఏ గంజాయి కేసుకైనా మూలాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం జగన్ రెడ్డి పాలనా దౌర్భాగ్యం అని పేర్కొన్నారు. నిన్ననే 25 వేల కిలోల డ్రగ్స్ విశాఖ పోర్టులో పట్టుబడ్డాయని, రాష్ట్రాన్ని ఇలా అభాసుపాలు చేసిన జగన్ గ్యాంగ్‌పాపాలకు ప్రజలే శిక్ష విధిస్తారని అన్నారు.. నాడు అభివృద్ధిలో దేవంలో వెలిగిన మన రాష్ట్రం.. నేడు గంజాయతోచీకట్లోకి వెళ్లిపోయిందని చంద్రబాబు పేర్కొన్నారు.

**చేనేత కుటుంబం బలి:** రెవెన్యూ సిబ్బంది ద్వారా వైసిపి నాయకులు చేసిన అధికారిక కబ్జా నిండు కుటుంబం ఉసురుతీసిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. రికార్డుల్లో పేర్లు మార్చిన వైసిపి భూ బకాసురులతో పోరాడలేక పేద బిసి కుటుంబం బలవంతంగా ప్రాణాలు తీసుకుందని, మాటలకు అందని ఈ విషాదం రాష్ట్రంలోని ప్రతి ఒక్కరినీ ఆందోళనలోపడేస్తోందని చంద్రబాబు పేర్కొన్నారు.

కడప జిల్లా, ఒంటిమిట్ట మండలం, కతనత మాధవంరలో చోటుచేసుకున్న ఈ దారుణంపై ఏ సమాధానం చెబుతావు జగన్ రెడ్డి? అంటూచంద్రబాబు ప్రశ్నించారు. ఎంత ఆవేదన , ఎంత క్షోభ ఉంటే ఓ నిండు కుటుంబం ఇలా ప్రాణాలు తీసు కుంటుందో మీకు, మీ కబ్జాకోరులకు తెలుసా? అంటూ నిలదీశారు. సొంత జిల్లాలో చోటుచేసుకున్న ఈ అమా నవీయ ఘటనపై జగన్‌రెడ్డి తక్షణమే స్పందించాలని అన్నారు. ఇందుకు కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

# నన్ను ఓడించేందుకు జగన్ రూ.300 కోట్లు పంపారు

### పెన్షన్లు, సంక్షేమం ఆగిపోతాయని పేటిఎం బ్యాచ్‌తో తప్పుడు ప్రచారం

### సంక్షేమాన్ని దేశానికి పరిచయం చేసింది టిడిపినే

### మంగళగిరిలో నారా లోకేష్

**అమరావతి, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్ గంజాయి, ఇసుక, మద్యం ద్వారా వేలకోట్లు సంపాదిస్తున్నారని, నన్ను మంగళగిరిలో ఓడించేందుకు రూ.300 కోట్లు పంపారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, వైసిపి కుట్రలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. మాయ మాటలకు మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. శనివారం సాయంత్రం ఆయన తాడేపల్లి, ఎన్టీఆర్‌కట్ట, ప్రాతూరు చర్చిసెంటర్, మెల్లంపూడి మసీదు వద్ద నిర్వహించిన రచ్చబండ సభల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ, టిడిపి ప్రభుత్వం వస్తే, పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలు రద్దుచేస్తారంటూ వైసిపి పేటియం బ్యాచ్ తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు అని అన్నారు. రాబోయే ప్రజాప్రభుత్వంలో వలంటీర్ల ద్వారా పెన్షన్‌తోపాటు ఇతర సంక్షేమపథకాలను అందజేస్తామని లోకేష్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెన్షన్ మొదట ప్రవేశపెట్టింది ఎన్టీఆర్ అని అన్నారు. 2014కు ముందు రూ.200ఉన్న పెన్షన్‌ను చంద్రబాబు రూ.2వేలకు పెంచారని అన్నారు. అన్నక్యాంటీన్లు, పసుపుకుంకుమ, పెళ్లికానుకలు, చంద్రబీమా, వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలుచేశామని అన్నారు. దేశానికి సంక్షేమాన్నిపరిచయం చేసిన మాపై తప్పుడు ప్రచారానికి దిగుతున్నారని లోకేష్ మండిపడ్డారు.. గత ఎన్నికల్లో ఓడిపోయినా నేను మంగళగిరిలో 29 అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. తాడేపల్లిలో ఆరోగ్య ఉపకేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. వాటర్ ట్యాంకర్‌ను అందుబాటులో ఉంచామని, తోపుడుబండ్లు, కుట్టుమిషన్లు అందించామని వెల్లడించారు.

**మాయమైన ఆర్కే:** ఆళ్ల రామకృష్ణారెడ్డి 2019 ఎన్నికల సమయంలో కన్పించారని, ఎక్కడ ఇళ్లపట్టాలు అడుగుతారేమోనని తప్పించుకుని తిరిగి మళ్లీ ఇపుడే కన్పిస్తున్నారని లోకేష్ అన్నారు. ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో గంజాయిపై ఉక్కుపాదం మోపుతామని లోకేష్ అన్నారు.

అమరావతి కొనసాగి ఉంటే నిరుద్యోగం ఉండేది కాదని లోకేష్ వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక దేశమంతా మంగళగిరివైపు చూసేలా అభివృద్ధిచేస్తామని, నియోజకవర్గంలో పేదరికాన్ని నిర్మూలిస్తామన్నారు.

**మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్‌పై సానుకూల నిర్ణయం:** మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ అంశం కోర్టు పరిధిలో ఉందని, పన్నుల భారంతో పేదలుసతమత మవుతున్నారని లోకేష్ అన్నారు. దీనిపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటాఇమని తెలిపారు. పేదలకు విద్యను దూరంచేసే ఎయిడెడ్ విద్యాసంస్థల విలీనం జీవో 117ను రద్దుచేస్తామని లోకేష్ వెల్లడిం చారు.

అనంతరం ప్రాతూరు వాసులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకురాగా ఆయా సమస్యలను పరిష్కరిస్తామని లోకేష్ హామీనిచ్చారు.



శనివారం రాత్రి మంగళగిరిలో ప్రసంగిస్తున్న నారా లోకేష్, సమావేశానికి హాజరైన స్థానిక ప్రజలు

# తిరుమల సమాచారం



## ఉభయ దేవేరులతో తెప్పపై మలయప్ప అభయం

**తిరుమల,మార్చి 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని పవిత్ర పుష్కరిణిలో జరుగుతున్న సాలకట్ల తెప్పోత్స వాల్లో నాల్గవరోజు శనివారం సాయంత్రం శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామి తెప్పపై భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల గోవిందనామస్మరణల మధ్య పుష్కరిణిలో ఐదుచుట్లు ప్రదక్షణలు చేశారు. ఈ తెప్పోత్స వాల్లో టిటిడి పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, విఎస్‌ఒలు నందకిశోర్, గిరిధర్, తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్, 2టౌన్ సిఐ సత్యనారాయణ. ఆలయ అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.



## రేపు పౌర్ణమి గరుడసేవ

**తిరుమల,మార్చి 23ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం పౌర్ణమి ఘడియల్లో సోమవారం సాయంత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి గరుడవాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. రేపు పౌర్ణమి సందర్భంగా సాయంత్రం మలయప్పస్వామి సర్వాలంకారభూషితుడై వాహనమండపం వద్ద గరుడ వాహనాన్ని అదిరోహించి ఆలయ మాఢవీధుల్లో రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు భక్తులకు దర్శనమిస్తారు.

## దేశం అన్ని విధాలా అభివృద్ధికి నరేంద్రమోడీ మళ్లీ ప్రధాని కావాలి: మాజీ ఎంపి సిఎం రమేశ్



**తిరుమల,మార్చి 23ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశం అన్ని విధాలా మరింత అభివృద్ధి జరగాలంటే మళ్లీ ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ రావాలని, అందుకు అవసరమైన ఆశీస్సు లు స్వామివారిని వేడుకున్నట్లు మాజీ ఎంపి సిఎం రమేశ్ తెలిపారు. రాష్ట్రంలో రాక్షసపాలన పోవాలని, ప్రతి ఒక్కరూ గత ఐదేళ్ళలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఈ దేశం సర్వోతోముఖాభివృద్ధికి మోడీ కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు శనివారంఉదయం తిరుమలకువచ్చిన ఆయన విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## శ్రీవారి సేవలో రైల్వే జిఎం జైన్



**తిరుమల,మార్చి 23ప్రభాత వార్తప్రతినిధి:** దక్షిణమధ్యరైల్వే జిఎం ఎకె జైన్ కుటుం బంతో కలసి శనివారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనంలో ఆలయం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బర్డ్ ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,మార్చి 23ప్రభాతవార్తప్రతినిధి:** ముంబైకి చెందిన కమల్ ఝుంఝున్వాలా బాల సుదర్శన్‌రెడ్డి టిటిడి బర్డ్ ట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు చెక్కును అందించారు. ఈ విరాళం మొత్తాన్ని శనివారం ఉదయం బర్డ్ ఆస్పత్రి ప్రత్యేకాధికారి డాక్టర్ రెడ్డప్పరెడ్డికి అందజేశారు. ఎందరో పేద చిన్నారులు, పేదవర్గాల ప్రజలు పలు రకాల వైద్యసేవలకు బర్డ్‌కు వస్తున్నారు. వారందరికీ సేవలందించేందుకు దాతలు విరాళాలిస్తున్నారు.

## తెలంగాణలో అత్యధిక ఎంపి స్థానాలు కాంగ్రెస్‌వే

### ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నాం: టిఎస్ మంత్రి రాజనర్సింహ



**తిరుమల,మార్చి 23ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ ప్రజల ఆకాంక్ష,ఆశయాలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటైందని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రజాప్రభుత్వం నడుస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ప్రజలకు మంచి పరిపాలన అందించే దిశగా పనిచేస్తున్నా మన్నారు. తెలంగాణలో వందరోజుల పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నామన్నారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణ ప్రజలు జరగనున్న ఎంపి ఎన్నికల్లో మళ్ళీ కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు సిద్ధమయ్యారన్నారు. గత ప్రభుత్వం మాటల్లోనే ప్రజలను నమ్మించి మోసంచేసిందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన దామోదర రాజనర్సింహ తొలిసారిగా శనివారం తిరుమలకు చేరుకుని స్వామివారికి తలనీలాలు సమర్పించారు.మొక్కులు తీర్చుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పెరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల వేడి

దేశంలో సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. తాజాగా లోక్‌సభతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలను కేంద్రం ఎన్నికల సంఘం ప్రకటించింది. మొత్తం ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్ జరగనుంది. జూన్1న జరిగే ఏడో విడత పోలింగ్‌తో ఎన్నికల ప్రక్రియ ముగియనుంది. జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టి అన్ని ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఇక ఢిల్లీ నుంచి గల్లీదాకా దేశం నలుమూలలా ప్రచారంతో మోత మోగించే పనిలో పడ్డాయి. ఒక వైపు విడతల వారీగా అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తూ మరోవైపు ఎన్నికల ప్రచార హోరులో పడ్డాయి. పోటాపోటీగా ఓటర్లపై హామీల వర్షం కురిపించి అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సన్నద్ధమయ్యాయి. రాజకీయ పక్షాల మధ్య విమర్శలు,ప్రతి విమర్శలు ప్రారంభమయ్యాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ చరిష్మా ఆధారంగా నడుస్తున్న హామీ 'మోదీకి గ్యారంటీ' ఇటీవల రాజస్థాన్,మధ్యప్రదేశ్, చత్తీసగఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇది వర్కౌట్ అయింది. ఈ మూడు రాష్ట్రాల్లోనూ కనీసం ముఖ్యమంత్రి అభ్యర్థులను ప్రకటించకుండానే ప్రధాని మోడీ ఒంటరిగా ప్రచార రథాన్ని లాగారు. ఈ నినాదం బాగానే ఓట్లు రాల్చింది. ఫలితంగా కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాజస్థాన్, చత్తీసగఢ్ కూడా బిజెపి అకౌంట్‌లోకి వచ్చేశాయి. అందుకే సార్వత్రిక ఎన్నికల్లోనూ దీనికి బిజెపి టాప్ ప్రయారిటీ ఇవ్వనుంది.యువత, మహిళలు, రైతులు,బడుగు బలహీన వర్గాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు మోడీకి గ్యారంటీ అనే ట్యాగ్‌ను విరివిగా వాడుతున్నారు.కాగా, కాంగ్రెస్ నారీ న్యాయ్ పేరుతో మహిళలకు ఐదు కీలక హామీలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అర్హులైన నిరుపేద మహిళలకు ఏటా రూ.లక్ష ఆర్థికసాయం అందించే జనాకర్షక స్కీమ్ కూడా వీటిలో ఉంది.ఇక కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడోన్యాయ్ యాత్రలోనూ ఈ హామీలను బాగానే ప్రచారం చేశారు. ఈసారిఎన్నికల్లో ఉచిత హామీలపైనే కాంగ్రెస్ పార్టీ ఆశలు పెట్టుకుంది. గెలుపు

డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు

ఓటములను ఆవే నిర్ణయిస్తాయని భావిస్తోంది. కేంద్రంలో అధికారంలోకి రాగానే లక్షలాది ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లను ప్రకటిస్తామని రాహుల్ ప్రకటిస్తున్నారు. రేషన్ షాపుల వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామని ఆ పార్టీ చెబుతోంది. కాగా, పదేళ్లు దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్‌పార్టీ వరుసగారెండుసార్లు ఓడిపోవడం వల్ల దేశ వ్యాప్తంగా పార్టీ రాజకీయ ప్రతిష్ట గణనీయంగా దెబ్బతింది. నరేంద్రమోడీ నాయకత్వంలో బిజెపి శక్తివంతంగా



మారడం వల్ల పార్టీప్రతిష్ట మనుగడకోసం పోరాడుతున్నకాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో కఠినపోటీని ఎదుర్కోనుంది. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు నుంచి గత దశాబ్దం వరకు దేశ రాజకీయాల మీద ఆధిపత్యం చలాయించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఉనికికోసం పోరాడుతోంది. కర్ణాటక,హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణ కేవలం మూడు రాష్ట్రాల్లో మాత్రమే కాంగ్రెస్ పార్టీ సొంతంగా అధికారంలో ఉంది. అటువంటిది రానున్న ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల కూటమి ఇండియాకు కాంగ్రెస్ నాయకత్వం వహించడం ప్రశ్నార్థకమే. అయితే ఈసారి పార్లమెంట్ ఎన్నికలు వేదికగా బిజెపి,కాంగ్రెస్ మధ్య సైద్ధాంతిక యుద్ధం జరగనుంది. లౌకిక వాదం పేరుతో కాంగ్రెస్ జాతీయ వాద హిందుత్వం పేరుతో బిజెపి తలపడనున్నాయి. చారిత్రక వైభవాన్ని

కాపాడుకుంటూ దేశాన్ని వికాస పథంలో తీసుకెళ్లడమే తమ లక్ష్యమని బిజెపి అంటోంది.కులమతాలకు తావు లేకుండా శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే దేశం పురోగతి సాధిస్తుందని కాంగ్రెస్ వాదిస్తోంది. ఇదే వాదనను ఇరు పార్టీలు ప్రజల్లోకి తీసుకెళ్లనున్నాయి. 2024లో ప్రపంచ వ్యాప్తంగా అనేక చోట్ల ఎన్నికలు జరుగుతున్నాయని,ఈ సంవత్సరాన్ని ఎలక్షన్స్ ఇయర్‌గా చెప్పుకోవచ్చని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ అభివర్ణించారు. దేశ వ్యాప్తంగా 97 కోట్ల మంది ఓటు వేసేలా ఏర్పాటు చేశామని వివరించారు. ఈ ఎన్నికల్లో 55లక్షల ఈవీఎంలు వినియోగించనున్నట్లు తెలిపారు. 1.25 కోట్ల మంది సిబ్బందితో ఎలాంటి లోపం లేకుండా ఎన్నికలు నిర్వహిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. 85 ఏళ్ల పైబడిన వారికి,వికలాంగులకు ఇంటి నుంచి ఓటు వేసే అవకాశాన్ని కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు. దేశంలో మొత్తం ఓటర్లు 96.8 కోట్లు, పురుష ఓటరు 49.7 కోట్లు, మహిళా ఓటర్లు 47.1 కోట్లు, తొలిసారి ఓటు వేయనున్న యువత 1.85 కోట్లు, 49వేల మంది ట్రాన్స్‌జెండర్లు, 88.4లక్షల మంది దివ్యాంగులు, 12 రాష్ట్రాల్లో పురుష ఓటర్ల కంటే మహిళాఓటర్లే ఎక్కువ.పోటీ చేస్తున్న అభ్యర్థుల పూర్తి వివరాలు కెవైసీ యాప్‌లో చూడవచ్చు.కాగా1951లో తొలి లోక్‌సభ ఎన్నికలు జరిగినప్పటి నుంచి ఇప్పటిదాకా సార్వత్రిక ఎన్నికల్లో 71వేల మందికి పైగా అభ్యర్థులు సెక్యూరిటీ డిపాజిట్లు కోల్పోయారు. వీటిని కాపాడుకోవడంలో జాతీయ పార్టీలు ఎంతో కొంత ముందున్నాయి. తొలి లోక్‌సభ ఎన్నికల్లో నామినేషన్ సమయంలో సెక్యూరిటీ డిపాజిట్ కింద జనరల్ అభ్యర్థులకు రూ.500 ఉండేది, ఎస్సీ,ఎస్టీలకు అందులో సగం అంటే రూ.250 ఉండేది, క్రమంగా సెక్యూరిటీ డిపాజిట్‌ను ఎన్నికల సంఘం పెంచుతూ వచ్చింది. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో జనరల్ అభ్యర్థులు రూ.25వేలు, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు రూ.12.500లకు పెరిగింది. అసెంబ్లీ ఎన్నికలకు అయితే జనరల్ అభ్యర్థులు రూ.10వేలు, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు రూ.5000 ఎన్నికల అధికారులకు సమర్పించాలి. ఎన్నికల్లో గెలిచినా, ఎన్నికల తేదీ ముందు అభ్యర్థి చనిపోయినా, నిర్దేశిత తేదీలోగా నామినేషన్ ఉపసంహరించుకున్నా ఆ మొత్తాన్ని అభ్యర్థిని తిరిగి ఇస్తారు. లేదా నియోజకవర్గంలో పోలైన చెల్లుబాటయ్యే మొత్తం ఓట్లలో ఆరింట ఒకవంతు కన్నా ఎక్కువ వచ్చినా సెక్యూరిటీ డిపాజిట్‌ను తిరిగి ఇచ్చేస్తారు. ఆరింట ఒక వంతు కన్నా తక్కువ ఓట్లు వస్తే మాత్రం డిపాజిట్ గల్లంతవుతుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఒకేసారి పోలింగ్ జరగనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాలతోపాటు ఇటీవల లాస్య నందిత మృతితో ఖాళీ అయిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే స్థానానికి మే 13న ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ మే 13న ఎన్నికల పోలింగ్ జరగనుండగా, జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలు, 25 పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. ఏప్రిల్ 25న నామినేషన్ల స్వీకరణకు తుదిగడువు కాగా.26 నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుంది. మే 13న పోలింగ్, జూన్ 4న ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలను వెల్లడించనున్నారు.దేశవ్యాప్తంగా 7 విడతల్లో పోలింగ్ జరగనుండగా, మే 13న నాలుగో విడతలో భాగంగా ఏపీ,తెలంగాణలో పోలింగ్ జరగనుంది. తెలుగు రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికలు రసవత్తరంగానే జరుగనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో విపక్షంలో ఉన్న టిడిపి,జనసేన, బిజెపిలతో పొత్తులు పెట్టుకుని పోటీ చేస్తుండగా, అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుంది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత టిడిపి, బిజెపిలు మళ్లీ జట్టు కట్టాయి. ఈసారి ఎన్నికల్లో ఈ రెండు పార్టీలతో జనసేన కూడా జత కలిసింది. అప్పట్లో గుంటూరులో జరిగిన సభలో మోడీ, చంద్రబాబు,పవన్ ఒకే వేదికపై ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మళ్లీపదేళ్ల తర్వాత ఇటీవల చిలకలూరిపేట వద్ద భారీ బహిరంగ సభలో ముగ్గురు అగ్రనేతలు ఒకే వేదికపై కలిసి ప్రసంగించారు. చరిత్రలో నిలిచేలా ప్రజాగళం సభ విజయవంతమైంది. బిజెపి,జనసేనతో పొత్తుపెట్టుకున్న టిడిపి 31అసెంబ్లీ, 7లోక్‌సభ స్థానాలను మిత్ర పక్షాలకు కేటాయించింది. ఈ నేపథ్యంలో పార్టీలో తీవ్ర పోటీ నెలకొనగా,అభ్యర్థుల ఎంపికలో పలు సమీకరణాలు, సర్వేలు కీలకంగా మారాయి. తొలి,రెండు విడతలో సీనియర్లకు స్థానం దక్కలేదు. మూడో జాబితాలో అంతంత మాత్రమే. ●

తాజా జాబితాలో టిడిపి సీనియర్ నేత దేవినేని ఉమా మహేశ్వరరావుకు అవకాశం లభించకపోవడం గమనార్హం. తెలుగుదేశం ఆవిర్భావం నుంచి ప్రతి ఎన్నికల్లో పోటీ చేస్తూ వచ్చిన దేవినేని కుటుంబం ఈ సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కోల్పోవటం చర్చనీయాంశమైంది. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో 14సీట్ల గెలుపులక్ష్యంగా పనిచేస్తోంది. తొలి జాబితాలో నాలుగు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన ఎఐసిసి, తాజాగా మరో జాబితాలో ఐదుస్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. ఇంకా ఎనిమిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఈస్థానాలపై కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. హోలీ పండుగ తర్వాతనే తెలంగాణకు సంబంధించి మూడో విడత జాబితా వెల్లడయ్యే అవకాశం ఉంది. తెలంగాణలో విపక్షంలో ఉన్న బిఆర్ఎస్ రిటైర్డ్ ఐపిఎస్,ఐఎఎస్ అధికారులను లోక్‌సభ ఎన్నికల బరిలో దింపింది.నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగాఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్(రిటైర్డ్ ఐపిఎస్), మెదక్ లోక్‌సభ స్థానానికి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి వెంకట్రామిరెడ్డి(ఎమ్మెల్సీ) పోటీ చేస్తున్నట్లు తెలిపింది. ఇటీవలే చేవెళ్ల అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, వరంగల్ నుంచి డాక్టర్ కడియంకావ్య,జహీరాబాద్ నుంచిఅనిల్‌కుమార్, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్దన్, కరీంనగర్ నుంచి వినోద్‌కుమార్,పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వర రావు,మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత,మహబూబ్‌నగర్ నుంచి మన్నె శ్రీనివాస్ రెడ్డి,మల్కాజ్‌గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ నుంచి మాత్రం సక్కు పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు 13 స్థానాలకు బిఆర్ఎస్ అభ్యర్థులను ఖరారు చేసింది. హైదరాబాద్, సికింద్రాబాద్, నల్లగొండ, భువనగిరి స్థానాలు పెండింగ్‌లో ఉన్నాయి. బిజెపి 17 స్థానాల్లో 15 మంది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. మరో ఖమ్మంతో పాటు మరో స్థానం ప్రకటించాల్సి ఉంది.

# శరద్ 'చక్రం'!

రాష్ట్రం

మహారాష్ట్ర

సార్వత్రిక ఎన్నికలకు సమర భేరి మోగడంతో రాజకీయ వేడి ఒక్కసారిగా అనేక రెట్లు పెరిగింది. రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉండే మహారాష్ట్రలో ఈవేడి మరింత ఎక్కువగా కనిపిస్తోంది. సాధారణంగా ఒకటి రెండు పార్టీలు ఎక్కువ శక్తిమంతంగాను, మిగిలినపార్టీలు వాటి కంటె తక్కువ బలంతోను ఏరాష్ట్రంలోనైనా కనిపిస్తాయి. కానీ మహారాష్ట్రలో దానికి భిన్నమైన వాతావరణం ఉంది.ఇక్కడప్రతి పార్టీ రాజకీయంగా ఎక్కువ ప్రభావం చూపేవిగా కనిపించడానికి కారణం మహారాష్ట్రలోప్రతి ప్రాంతంలోను రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉండడమే. మహారాష్ట్ర రాజకీయాలు గత కొన్నేళ్లుగా చీలిక పీలికలైనా, అవి జాతీయ రాజకీయాలను ప్రభావితం చేస్తుంటాయి.అందుకే ఈసారి కూడా ఒక్కసారిగా మరింత వేడి పెరిగి సమీకరణాలు మారిపోతున్నాయి. శివసేన,ఎన్సీపిలు నిలువునా చీలినా దేనికదే ప్రధానపార్టీ అనిపించుకుంటున్నాయి. ఈ రెండు పార్టీల నుంచి వేరుపడి, అసలు పార్టీలుగా ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన ఏక్‌నాథ్ షిండే, అజిత్‌పవార్ గ్రూపులు రెండూ బిజెపి కూటమిలోనే ఉన్నాయి.అవి చాలదన్నట్లు, రాజ్‌ఠాక్రే నాయకత్వంలోని మహారాష్ట్ర నవ నిర్మాణసేన (ఎంఎన్ఎస్)ను కూడా తన గొడుగు కిందకు తేవడానికి గతనాలుగు రోజులుగా బిజెపి తీవ్రంగా ప్రయత్నిస్తోంది.ఆ ప్రయత్నాలు నెరవేరినట్లే కనిపిస్తున్నాయి కూడా. దీనితో బిజెపి కూటమి అయిన ఎన్‌డిఎకు మరింత బలం పెరిగినట్లే భావించాలి.అయితే శివసేనలోని ఉద్ధవ్‌ఠాక్రే వర్గం, ఎన్సీపిలోని శరద్‌పవార్ వర్గం కూడా తక్కువేమీ కాదు.మరాఠామహానేతగా జాతీయ రాజకీయాల్లో సైతం చాలాకాలం చక్రం తిప్పిన శరద్‌పవార్ కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపి)ని స్థాపించి మరొక బలమైన రాజకీయ శక్తిగా ఎదిగినా, ఆ పార్టీలోని మరో ముఖ్యనేత అజిత్‌పవార్ పార్టీలో చీలికతెచ్చి బిజెపికి మద్దతు నిస్తూషిండే ప్రభుత్వంతో కలియడంతో గత సంవత్సరం ఒక్కసారిగా చాలా రాజకీయ పరిణామాలే సంభవించాయి. అయినా శరద్‌పవార్ నాయకత్వంలోని ఎన్సీపి కూడా తన ఉనికిని చాటుకుంటూ న్యాయపోరాటంసాగించింది. ఆపోరాటంలో అజిత్ గ్రూపు విజయం సాధించి,

ఎ.వి.వి ప్రసాద్

ఆయన నాయకత్వంలో ఉన్నదే అసలు ఎన్సీపిగా గుర్తింపు పొందినా శరద్‌పవార్ వర్గం కూడా లోక్‌సభ ఎన్నికలకు ఇనుమడించిన బలంతో ముందుకు కదులుతోంది. గత మంగళవారం (19,మార్చి) సుప్రీంకోర్టు వెలువరించిన నిర్ణయం శరద్‌పవార్ గ్రూపునకు నిజంగానే కొత్త శక్తినిచ్చిందని చెప్పవచ్చు. వారి రాజకీయ పార్టీ పేరును 'ఎన్సీపి-శరద్‌చంద్ర పవార్'గాను, ఎన్నికల గుర్తు 'బాకా'ను కొనసాగించాలని ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. అంతేగాక లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి దేశంలో ఇతర ఏ పార్టీలకు అంటే ఏ స్వతంత్ర పార్టీకి గాని, అభ్యర్థులకు గాని ఆ పేరును,గుర్తును కేటాయించరాదని కూడా ఆదేశించింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈతీర్పు రాజకీయంగా శరద్‌పవార్‌కు



శరద్‌పవార్

కొత్త శక్తినివ్వడమే.అజిత్‌పవార్ వర్గాన్నే అసలైన ఎన్సీపిగా గుర్తించిన ఇసి ఆపార్టీ జెండా,ఎన్నికల గుర్తు (గడియారం)ను కూడా వారికే కేటాయించింది. అయితే ఎన్నికల్లో సమాన అవకాశాలను దెబ్బతీస్తుందని పేర్కొంటూ, ఎన్సీపి ఆ గుర్తును ఉపయోగించకుండా ఆదేశించాలని కోరుతూ శరద్‌పవార్ వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే ఆ గడియారం గుర్తు ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్నందున తుది ఆదేశాలు వెలువడే దాకా అజిత్ వర్గం దానిని ఉపయోగించరాదని కూడా ఆదేశించింది. అన్న కొడుకు అజిత్‌పవార్ తన పార్టీని సొంతం చేసు కొన్నప్పటికి, సుప్రీంకోర్టు ఇచ్చిన కొత్త పేరుతోనే శరద్‌పవార్ ఇప్పుడు ప్రత్యక్ష ఎన్నికలకు సిద్ధమ వుతున్నారు. ఏక్‌నాథ్‌షిండే చీల్చగా మిగిలిన శివసేనతో కలిసి ఉంటే ఉద్ధవ్ ఠాక్రేతో కలిసి బిజెపిని ఎదుర్కొనడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పుడాయన 83యేళ్లు. ప్రధాని కావాలన్నది ఆయన చిరకాల వాంఛ. కాంగ్రెస్‌లో ఉన్నప్పుడే ఆయన తన కోరికను వెలిబుచ్చారు.తర్వాతఎన్సీ పీని పెట్టి ప్రధాని కావాలనే ప్రయత్నం ముమ్మ రంచేశారు. కానీ ఇన్నేళ్లుగా ఆ కోరిక తీరకపోయి నా, ప్రతిసార్వత్రిక ఎన్నికల్లోను, అసెంబ్లీ ఎన్నికల్లోను ఆయన ప్రభావం చూపుతూనే ఉన్నారు. ప్రస్తుతం 'ఇండియా' కూటమికి మద్దతు ఇస్తుండడంతో ఈసారైనా తనకు ఆ అవకాశం రావాలనే ఎదురుచూపుతో కనిపిస్తున్నారు.రాష్ట్రంలోమొత్తం 48 ఎంపిసీట్లుండగా గత ఎన్నికల్లో శివసేన, బిజెపి కలిసిపోటీ చేసి 41 సీట్లు గెలుచుకొన్నాయి. తర్వాత శివసేనలో చీలికరావడంతో షిండే గ్రూపు బిజెపికి మద్దతు ఇస్తుండగా, ఉద్ధవ్‌గ్రూపు కాంగ్రెస్‌తో జతకడుతోంది. ఈ పొత్తులు ప్రతి ఎన్నికల్లోను అటు ఇటు మారడం మహారాష్ట్రలో మామూలే కావడంతో ఎన్నికల ముందు కొత్త సమీకరణాలు కూడాఏర్పడుతుంటాయి.కాంగ్రెస్, ఉద్ధవ్ శివసేన,శరద్ ఎన్సీపి ఈసారి బిజెపికి గట్టిపోటీనిస్తున్నాయి. శివసేన రెండుగా చీలినా ఉద్ధవ్ గ్రూపు (యుబిటి) మరాఠాల్లో ఎక్కువ ప్రభావం చూపుతోంది.అందుకే ఠాక్రే కుటుంబంలోని మరో ప్రజాకర్షక నేత అయిన రాజ్‌ఠాక్రేను తమవైపు తిప్పుకొనేందుకు బిజెపి ప్రయత్నించింది. 2006లో శివసేన నుంచి బయటకు వచ్చి 'మహారాష్ట్ర నవనిర్మాణసేన' ఏర్పాటుచేసిన రాజ్ ఠాక్రే కూడా గణనీయమైన ఓట్ల బలాన్నే కలిగి ఉండడంతో ఈఎన్నికల్లో ఆయన మద్దతు కూడా బిజెపి ఆశిస్తోంది. ఈ నేపథ్యంలో శరద్‌పవార్ తనపాతమిత్రులందరిని కూడగట్టుకొని'ఇండియా' కూటమికి కనీసం 20నుంచి 25స్థానాలు సాధించగలిగితే కేంద్రంలో మళ్లీ చక్రం తిప్పవచ్చునని భావిస్తున్నారు. కుమార్తె సుప్రియాసూలెకు రాజకీయంగా ఎన్నికలుఎక్కువ ప్రయోజనం కలిగించవచ్చని కూడా పరిశీలకులు భావిస్తున్నారు. శరద్ పవార్ కూటమికిఎక్కువ సీట్లువస్తే ఆమె కేంద్రంలోకి వెళ్లవచ్చనీ, ఇండియా కూటమికి అధికారం వస్తే శరద్‌పవార్‌కు గాని, ఆయన కుమార్తెకుగాని కీలక పదవులు లభించవచ్చనీ భావిస్తున్నారు. ●

# అధ్యక్ష ఎన్నికపై 'ఉక్రెయిన్' ఎఫెక్ట్!

దేశం

స్లోవేకియా

మధ్య ఐరోపా దేశంగా కొనసాగుతున్న స్లోవేకియాలో జరుగుతున్న అధ్యక్ష ఎన్నికలు ఆ దేశ విదేశాంగ విధానానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. హంగరీ,పోలండ్, చెక్‌రిపబ్లిక్, ఆస్ట్రియా, ఉక్రెయిన్ దేశాల సరిహద్దులుగా ఉన్న స్లోవేకియాలో ఇప్పుడు అధ్యక్షపీఠంపైకి ఆరుగురు అభ్యర్థులు పోటీ పడుతున్నా చివరికి రంగంలో నిలిచింది ఇద్దరేనని చెప్పాలి.54లక్షలకు మించని జనాభా ఉన్న ఈచిన్నదేశం ఇప్పటివరకూ ఉక్రెయిన్‌కు మద్దతుగానే నిలిచింది. అయితే ఈ ఎన్నికల్లో ఇప్పుడు అధ్యక్షపదవికి జరిగే ఎన్నికలు రెండుగా చీలిపోయాయి.ఉక్రెయిన్‌కు మద్దతిచ్చేవర్గం ఒకటి అయితే రష్యాపట్ల సానుకూలంగా వ్యవహరించే వర్గం మరోటిగా తయారైంది. స్లోవేకియాకు ఇప్పటి వరకూ మొదటిసారిగా ఒక మహిళ జుజానా క్యాపుటోవా అధ్యక్షురాలిగా కొనసాగారు. ఆమె సైతం ఉక్రెయిన్‌పట్ల ఉదారవాదాన్నే అనుసరించారు. కాగా ఈ ఎన్నికల్లో ఇప్పుడు పార్లమెంటు స్పీకర్ పీటర్ పెల్లిగ్రిని, లిబరల్ పార్టీ నాయకుడు మాజీ విదేశాంగమంత్రి ఇవాన్ కోర్క్యాక్‌ల మధ్యనే పోటీ కొనసాగుతోంది. పోటీలో మొత్తం తొమ్మిది మందివరకూ ఉన్నప్పటికీ రేసులో మిగిలింది ఇద్దరేనని చెప్పాలి. స్పీకర్ పెల్లిగ్రినిని ప్రస్తుతప్రధాని రాబర్ట్‌ఫికో కూడా మద్దతిస్తున్నారు. రష్యా దండయాత్రపై ఉక్రెయిన్ సార్వభౌమత్వంపై వ్యాఖ్యలుచేసి వార్తల్లో నిలిచిన ఫికో ఇప్పుడు పెల్లిగ్రినికి మద్దతిస్తున్నారు. ఇక విపక్ష నాయకుడు కోర్క్యాక్ ఉక్రెయిన్ సానుకూల వాదంతోనే ముందునుంచి ఉన్నారు. ప్రస్తుత అధ్యక్షురాలు జుజానా క్యాపుటోవా తరహాలోనే ఉక్రెయిన్‌పట్ల ఉదారవాదంతో వ్యవహరించారు. అయితే జుజానా అధ్యక్షపదవికి రెండోసారి మళ్లీ పోటీలోకి రాకపోవడంతో ఇప్పుడు స్పీకర్, విపక్ష నేతల మధ్యనే పోటీనడుస్తోంది.శనివారం ప్రాథమిక స్థాయిలో జరిగిన ఓటింగ్‌లో పెల్లిగ్రినికి 39 శాతం ఓట్లు లభిస్తే కోర్క్యాక్‌కు 36శాతం ఓట్లు లభించాయి. ఎక్కువశాతం స్లోవేకియా ప్రజలు మాజీ ప్రధాని పెల్లెగ్రినివైపే నిలిచినట్లు తెలుస్తోంది. రెండోవిడతగా మళ్లీ ఏప్రిల్ ఆరవ తేదీ ఎన్నికలుజరగనున్నాయి. మొదటిరౌండ్ పూర్తయిన తర్వాత రెండోరౌండ్‌లో 50శాతానికిపైగా ఏ అభ్యర్థికి ఓట్లశాతం లభిస్తుందో

గన్ని మోహన్

అతనికే అధ్యక్షపదవి దక్కుతుందని ఆదేశ పార్లమెంటు చట్టాలు చెపుతున్నాయి. అయితే ఇతర దేశాల తరహాలోకాకుండా ఎవరికి ఓటువేయాలి? ఎందుకు ఓటు వేయాలి? అన్న వైఖరిని ఆదేశ ప్రజలు బాహాటంగానే చెపుతున్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో అనుభవజ్ఞుడు మాజీ ప్రధాని అయిన పెల్లిగ్రిని అయితేనే మంచిదని కొందరు చెపుతుంటే మరికొందరు కోర్క్యాక్ ఈ పదవికి సమర్థుడని పేర్కొంటున్నారు. పోల్ సర్వేలో పెల్లిగ్రినీని ఎన్నుకుంటేప్రస్తుతప్రధాని ఫికో 2.0గానే కొనసాగుతారని సర్వేలో అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఎవరు ఎన్నికైనా స్లోవేకియా పరంగా యాంటీ ఉక్రెయిన్ విదేశాంగ విధానానికే మద్దతిస్తారన్నది తెలుస్తోంది. ఈచిన్నదేశం స్లోవేకియాలో ఉక్రెయిన్ యుద్ధం ఆదేశ రాజకీయాలను రెండుగాచీల్చింది. ఒకవర్గంయుద్ధం కొనసాగాల్సిందేనని చెపుతుంటే మరొక వర్గం యుద్ధం అశాంతిని పెంచిందని, ప్రజలకు అపారమైన నష్టంతెచ్చిపెట్టిందని ఇలాంటి యుద్ధం అవసరమా కేవలం సామ్రాజ్యవిస్తరణ కాంక్షకాక మరేమిటి? అన్నవాదనలు కూడా వచ్చాయి. వెంటనే శాంతిచర్చలు జరపాలని ప్రస్తుతపోటీలో ఉన్న పెల్లిగ్రిని చెపుతున్నారు. అతని దీర్ఘకాలిక మిత్రు డు ప్రస్తుతప్రధాని ఫికో అయితే తన మిత్రుడికి అనేక ఉన్నతస్థాయి పదవులు కూడా ఇచ్చాడు. విద్యామంత్రిగాకొనసాగిన పెల్లిగ్రినిని ప్రస్తుతం స్పీకర్‌పదవికి కూడా నామినేట్‌చేసాడు.అందుకోసమే ఇపుడు ఉక్రెయిన్ యుద్ధతంత్రం మధ్య యూరోప్ దేశాన్ని రాజకీయంగా రెండుగా చీల్చిందని చెప్పాల్సివస్తోంది. గతంలో కోర్క్యాక్అమెరికా, జర్మనీ, స్విట్జర్లాండ్‌లలో స్లోవేకియా రాయబారిగా కొనసాగారు.



పెల్లిగ్రిని


అందువల్లనే ప్రధాని ఫికో వాదనను నిరంతరం వ్యతిరేకిస్తూనే వచ్చారు. తాను ఎన్నికైతే స్లోవేకియా దౌత్యవిధానం,విదేశాంగ విధానాన్నే సమూలంగామార్చివేస్తానని చెపుతున్నాడు. ఉక్రెయిన్‌పై రష్యాక్షిపణుల దాడులను ముందు నిలిపివేసేందుకు కృషిచేస్తానని ఆయన బాహాటంగానే చెపుతున్నాడు.అదే పెల్లిగ్రిని అయితే వెంటనేకాల్పుల విరమణ పాటించి శాంతిచర్చలను ప్రారంభించాలని తనప్రసంగాల్లో చెప్పుకుంటూ వస్తున్నాడు. ప్రభుత్వంలో మిత్రులపై అవినీతి ఆరోపణలు వచ్చినా వాటికి క్షమాభిక్ష ప్రసాదిస్తామని కూడా ఆయన తాయిలాలు చూపిస్తున్నాడు.రంగంలో ఇంకా రష్యాసానుకూల నేత సుప్రీంకోర్టు చీఫ్ స్టెఫాన్ హరాబిన్, వామపక్ష నేత మాజీ ఎంపి మారియన్ కోట్లేబా,అవినీతి వ్యతిరేక ఉద్యమనేత మాజీ ప్రీమియర్ఇగార్ మాటోవిక్‌లు కూడా రంగంలో ఉన్నాప్రస్తుతం పోటీమాత్రం పెల్లిగ్రిని, కోర్క్యాక్‌లమధ్యనే కొనసాగుతోంది. అభివృద్ధిచెందిన, అడ్వాన్స్‌డ్ దేశంగా పరిగణిస్తున్న ఈ చిన్న యూరోపియన్ దేశంలో జిడిపి ర్యాంక్‌చూస్తే ప్రపంచవ్యాప్తంగా 59వర్యాంక్‌లోఉంది. మొత్తం 54.28లక్షల జనాభాఉన్న ఈదేశంలో జరుగుతున్న ఎన్నికలు ఆదేశ ఆర్థికాభివృద్ధికి కీలకం కానున్నాయి.ఇతరదేశాలకు 107 బిలియన్ డాలర్లమే ఎగుమతులు చేసింది.ఆటోమొబైల్,విద్యుత్,అణురియాక్టర్లు,బ్లాస్ట్ ఫర్నేసులు,ఇనుము,ఇతర ఖనిజవనరులు,ఇంధనాలుకూడా ఎగుమతులుచేస్తోంది. జర్మనీ, చెచియా,పోలండ్,ఫ్రాన్స్, హంగరీ,ఆస్ట్రియా,యుకెలకు ఎగుమతులుచేస్తోంది. ఆదాయ వనరులు జిడిపిలో41.5శాతం ఉంటే వ్యయాలు కూడా 42.8శాతంగా ఉన్నాయి.ఇతర యూరోపియన్ కూటమినుంచి వనరులు పొందుతున్న ఈ దేశంఎన్నికలు ఐరోపా కూటమిపట్ల అనుసరించే విధానం,ఉక్రెయిన్‌పట్ల కొనసాగించే ధోరణికి కీలకంగా నిలుస్తున్నాయి.ఒకచిన్న యూరోపియన్ దేశంలో జరుగుతున్న ఈఎన్నికలకు ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న దండయాత్రం కీలకఅంశంగా నిలి చిందంటే ప్రపంచదేశాల్లో ఈ యుద్ధంపై ఉన్నభావనేమిటోసులువుగా అర్థంచేసుకోవచ్చు. ●

# మహిళా సాధికారతకు పెను సవాలు జెండర్ వివక్ష!

పురుషుల దయాదాక్షిణ్యాల మీద, వారి అనుమతులపైన ఏ కోణంలోనూ ఆధారపడకుండా వారితో సమానంగా స్వతంత్ర వైఖరితో జీవించగలగడమే కాకుండా భావజాల పరంగా పురుషులచే, సంఘం లేదా సమాజం చేత ఎలాంటి వివక్షకు లోనుకాకుండా స్వేచ్ఛతో కూడిన జీవితాలను అనుభవించగలగడం. సునిశితమైన జెండర్ దృక్పథంతో పరిశీలించినప్పుడు జనన, మరణాలతోపాటు విద్య, వైద్య, ఆరోగ్య, ఉపాధి, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో పురుషులతో సమానమైన అవకాశాలను కల్పించే ప్రత్యేక స్థితియే మహిళా సాధికారతగా భావించాలి. ఈ నేపథ్యంలో మనదేశంలో మహిళా సాధికారత వర్తమాన స్థితిపై దృష్టిని సారించినప్పుడు కళ్లకుకట్టినట్లు కనపడే దృశ్యాలలో మొదట మన దేశంలో స్త్రీలను దేవతలుగా ఆరాధిస్తామంటూ పాలకులు చర్విత చర్వణంగా చెప్తున్న ఊకదంపుడు మాటలే. మన వేదభూమిలో వారిని దేవతలుగా పూజించడం మాట దేవుడెరుగు.తల్లిగర్భంలో శిషువుగా ఉన్నప్పుడే బాలిక అని నిర్ధారణ జరిగిన మరుక్షణమే అనేకమంది భ్రూణహత్యలకు బలవుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఒకవేళ పిండం ఆ గర్భస్రావ గండాన్ని అధిగమించి పురుడుపోసుకునే అదృష్టాన్ని సొంతం చేసుకునే అవకాశాలను పొందగలిగినా మగపిల్లలతో సమానంగా పోషక విలువలతో కూడిన ఆహారంతోపాటు నాణ్యమైన విద్య, వైద్య సదుపాయాలను పొందడంలో పూర్తిస్థాయిలో వివక్షకు గురవుతున్న వైనం నిస్సందేహంగా బాధను కలిగించేదే.దేశంలో ఆరోగ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం ఎనభైశాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు. ముప్పైశాతం మంది అవిద్యతో అల్లాడుతున్నారు. ఫలితంగా ఎనభై శాతం మంది నైపుణ్యాలు గల శ్రామికులుగా మారలేకపోతున్నారు. అంతే కాకుండా పురుషులతో సమాన వేతనాలను పొందలేకపోతున్నారు. సాంప్రదాయ ఉక్కుసంకెళ్లలో చిక్కి విలవిల్లాడుతున్న ఫలితంగా ఎలాంటి సామాజిక, ఆర్థికస్వేచ్ఛ లేనిపరాన్న జీవులుగా మెజార్టీ మహిళలు బతుకులీడ్చాల్సి నదుర్భర పరిస్థితులు నెలకొని ఉన్న వైనం ఆందోళన కలిగిస్తోంది. వంటగదీ, పడకగదీతో కూడిన నాలుగు గోడల మధ్యబందీగా జీవిస్తూ పురుషాధిక్య భావజాలానికి బానిసలుగా వ్యవహరిస్తున్న మహిళలు వారి కుటుంబ వ్యవస్థల నిర్వహణకు సంబంధించిన నిర్ణయీకరణతోపాటు పంచుకునే హక్కులను కలిగి లేకపోవడం శోచనీయమే. కనీసం తమ జీవిత భాగస్వాములను సైతం ఎంపిక చేసుకునే స్వేచ్ఛకూడా వారికి లేకపోవడం అత్యంత దురదృష్టకరం. ప్రేమలతో నిమ్నకులాల వారిని వివాహం చేసుకోవాలనుకునే నిర్ణయం తీసుకుంటున్న అనేక మంది యువతులు పరువుహత్యల పాలవుతున్న వైనం గుండెల్ని ద్రవింపచేస్తోంది. ఈ నేపథ్యంలో 76 యేళ్ల స్వతంత్ర భారతంలో మహిళల రక్షణ కోసం, భద్రత కోసం రూపొందించిన వరకట్న నిషేధచట్టం, గృహహింస నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నుండి రక్షణ చట్టం లాంటి చట్టాలను వందల సంఖ్యలో జారీ చేసినా పురుషాధిక్య సమాజపు క్రీనీడలో కొనసాగుతున్న రాజకీయ క్రీడలో భాగంగా ఆచరణలో ఆ చట్టాలన్నీ చట్టుబండలవుతున్నవేళ అరవైశాతంమంది మహిళలు అమానవీయ గృహహింసకు బలవుతూ చావుబతుకులతో పోరాడుతున్నారనే సత్యాన్ని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరోగణాంకాలే చాటిచెప్తున్నాయి. ఇక రాజ్యాంగం పురుషులతోపాటు మహిళలకు సమాన రాజకీయ అధికారానికి అవకాశాలను కల్పించినప్పటికీ దాని మాట దేవుడెరుగు చట్టసభల్లో కనీసం ముప్పై మూడు శాతమైనా మాకివ్వండంటూ దాదాపు మూడు దశాబ్దాలుగా పోరాడుతున్న మహిళలకు ఎట్టకేలకే నిన్నటికి నిన్న మహిళలకు చట్టసభల్లో ముప్పైమూడు

డాక్టర్ నీలం సంపత్

శాతం రిజర్వేషన్లను ప్రతిపాదిస్తూ కేంద్ర ప్రభుత్వం నారీ శక్తి వందన్ పథకాన్ని ప్రవేశపెట్టింది.ఈ నేపథ్యంలో కొవిడ్ కారణంగా 2021వ సంవత్సరంలో చేయాల్సిన జనాభా గణనతోపాటు డీలిమిటేషన్, నియోజకవర్గాల పునర్విభజన లాంటి షరతులను తృప్తి పరిచిన తర్వాత చట్టసభల్లో మూడోవంతు మహిళలకు రిజర్వేషన్లను కల్పిస్తామని తిరకాసు పెట్టిన వైనం బహిరంగ రహస్యమే. రాజకీయ



విశ్లేషకుల అంచనా ప్రకారం పై షరతులను తృప్తి పరచడానికి తక్కువలో తక్కువ పది సంవత్సరాల కాలమైనా పట్టవచ్చుననే నిష్ఠురసత్యాన్ని ఈ దేశ మహిళాలోకం జీర్ణించుకోక తప్పదు. కనీసం ఆ పదేళ్ల తర్వాతనైనా మహిళా జనాభాలో అరవైశాతానికిపైగా ఉన్న వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలకు చట్టసభల్లో ప్రవేశించే అధికారం లభిస్తుందనే రాజ్యాంగపరమైన హామీ ఈచట్టంలో లేకపోవడం వల్ల సింగిల్ డిజిట్‌లో ఉన్న అగ్రవర్ణాలకు చెందిన మహిళలలే ఎన్నికలలో పోటీ చేస్తూ ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో ప్రవేశిస్తూ మెజార్టీ తలరాతల్ని రాసే విధాన కర్తలుగా మారిపోకతప్పదు.ఈనేపథ్యంలో జనాభాలో మెజార్టీగా కొనసాగుతున్న ఒబిసి వర్గాలకు చెందిన మహిళలకు మహిళా రిజర్వేషన్ల చట్టం అమలులోకి వచ్చినా చట్టసభల్లో మూడోవంతు ప్రాతినిధ్యం కలగా,కల్లగా మారే అవకాశముందని చెప్పక తప్పదు.ఇకపోతే వరల్డ్ ఎకనామిక్ ఫోరంఅధ్యయనం ప్రకారంమరో 267సంవత్సరాల తర్వాత మాత్రమే ఈదేశంలో రాజకీయ సమానత సాధ్యమవుతుంది. జనాభాలో సగభాగంగా కొనసాగుతున్న మహిళలు రాజకీయ వైకుంఠపాళిలో పావులుగా మారి ఆయా రాజకీయ పార్టీల ప్రయోజనాల పరిరక్షణకోసం తమ తోటిమహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, హత్యలు,అమానవీయమైన హింస పట్ల కుట్రపూరితమైన మౌనాన్ని పాటించడంతో వారిని బలిపశువులుగా మారుస్తున్నారు. ఢిల్లీలో, ఉత్తరప్రదేశ్‌లో, మధ్యప్రదేశ్‌లో, మహారాష్ట్రలో, గుజరాత్‌లో, ఆంధ్రప్రదేశ్, కేరళ, మణిపూర్, పశ్చిమబెంగాల్‌లలోనే కాకుండా ఇతర అనేక రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో మహిళలపై లైంగిక దాడులతోపాటు అత్యంత కిరాతకంగా హత్యల పరంపర కొనసాగుతున్నా జాతీయమహిళా కమిషన్‌తోపాటు ఆయా రాష్ట్రాల మహిళా కమిషన్లు రాజ్యాంగ సంస్థలుగా తమ అస్థిత్వానికి తగిన విధంగా వ్యవహరిస్తూ మహిళల రక్షణ కోసం పాటుపడడంలేదని బుద్ధిజీవులు అనుకుంటున్నారు. జాతి,మత, విద్వేషాల పోరాటంగా చిత్రీకరించబడి అగ్ని గుండంగా రగిలిపోతున్న మణిపూర్‌లో ఓ మతానికి, జాతికి చెందినస్త్రీలపై జరిగిన అత్యంత హేయమైన దాడిని దేశంతోపాటు మొత్తం ప్రపంచమంతా ఖండించిన రెండు నెలల తర్వాతవరకు జాతీయ మహిళా కమిషన్ స్పందించలేదు. ఇలాంటి హేయమైన సంఘటనలను లోతుగా పరిశీలించినప్పుడు తమ జాతిఅస్థిత్వం కోసం మనుగడ కోసం కలిసికట్టుగా పోరాడాల్సి న మహిళలు, పురుషుల కుట్రలూ, కుతంత్రాల వలలోచిక్కుకుని తమను తామే నరకంలోకి తీసుకుంటున్నవైనం ఆందోళన కలిగిస్తోంది. వీటన్నింటి ఫలితంగా ప్రపంచ వేదికపై జెండర్ సమానతతో, మహిళా సాధికారతలో భారతదేశ స్థాయి అత్యంత దయనీయమైన స్థాయికి నెట్టి వేయబడిందనడానికి ఇటీవల వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ తయారుచేసిన గ్లోబల్ జెండర్‌గ్యాప్‌ఇండెక్స్‌లో చేర్చబడిన 156 దేశాలలో మనదేశం స్థానం 140గా గుర్తించబడడమే తిరుగులేని ఉదాహరణగా భావించకతప్పదు.ఈ నేపథ్యంలో మరో 136.06సంవత్సరాలు గడిస్తే తప్ప దేశంలో జెండర్ సమానత సాధ్యంకాదు. తరతరాలుగా సాంప్రదాయ ఉక్కు సంకెళ్లలో చిక్కుకుని విలవిల్లాడుతున్న మహిళలు ఐక్యపోరాటాలతో ఆ ఉక్కుసంకెళ్లను చేధించుకొని బయటకు రావాలి.పురుషాధిక్య సమాజంపై రాజీలేని పోరాటాలతోనే సమానత్వ సాధన సాధ్యమవుతుందనే సత్యాన్ని గుర్తించాలి. విద్య ద్వారానే మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని ఆశించినప్పటికీ సదరు విద్యతో ఉన్నత ఉద్యోగాలు సంపాదించిన మహిళల్లో అధికశాతం మంది తమ భర్తలకు ఎటియమ్ కార్డులుగా మారుతున్న వైనం శోచనీయమే. దేశంలో మహిళలపై వివక్షను సమూలంగా నిర్మూలించడానికి భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 14,15,16,51లద్వారాపురుషులతో సమాన హక్కుల సాధన కోసం న్యాయ పోరాటాలతోపాటు విస్తృతమైన మహిళా ఉద్యమాలను చేపట్టాలి. సామాజిక, ఆర్థిక, రాజకీయ స్వేచ్ఛతో స్వావలంబనవైపు సాగిపోవడానికి అవసరమైనచట్టాలు, విధానాల రూపకల్పనతోపాటు వాటిని వంద శాతం అమలుపరిచే చిత్తశుద్ధిని ప్రభుత్వాలుప్రదర్శించినప్పుడే జెండర్ వివక్ష కూకటివేళ్లతో పెకిలించబడుతుంది. ●

# స్వతంత్రులు సహా బిజెపిలో చేరిన కాంగ్రెస్ రెబల్స్!




## చిక్కుల్లో సుఖ్వీందర్‌సింగ్ సర్కార్

**సిమ్లా, మార్చి 23:** హిమాచల్‌ప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రానురాను చిక్కులు మరింత పెరుగుతున్నాయి. అనర్హత వేటుపడిన ఆరుగురు రెబెల్ ఎమ్మెల్యేలు నేడు భారతీయ జనతా పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. వారితో పాటు ముగ్గురు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు కూడా అంతకుముందురోజే బిజెపిలో చేరారు. లోక్‌సభ ఎన్నికలపరంగా హిమాచల్‌ప్రదేశ్‌లో ఇపుడు బిజెపికి మరింత పెట్టుపెరిగినట్లయింది. హిమాచల్‌లో గేమ్‌ప్లాన్ బిజెపి జోరుగా సాగిస్తోంది. ఈ ఎమ్మెల్యేలను తమవైపునకు లాక్కోవడంతోపాటు రాష్ట్రంలో ఉన్న నాలుగు లోక్‌సభ స్థానాలను కూడా గెలుచుకునే పట్టుదలతో ఉంది. అంతేకాకుండా సుఖ్వీందర్ సింగ్ సుఖు నేతృత్వంలోని కాంగ్రెస్‌ప్రభుత్వానికి చెమటలు పట్టించాలన్నది కూడా లక్ష్యమే. లోక్‌సభ ఎన్నికలతోపాటు హిమాచల్‌ప్రదేశ్ మొత్తం ఈ తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. అంతకుముందు వీటిని స్వతంత్రులు, రెబెల్ ఎమ్మెల్యేలే గెలిచారు. అందువల్ల ఇపుడు బిజెపి నాలుగు లోక్‌సభస్థానాలతోపాటు తొమ్మిది అసెంబ్లీ స్థానాలను కూడా గెలిపించుకోవాలి అదే జరిగితే మళ్లీ హిమాచల్‌లో బిజెపి ప్రభుత్వం పాలన పగ్గాలుచేపట్టే అవకాశం ఉంది. 68 మంది సభ్యులున్న అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి 43 మంది ఎమ్మెల్యేల మద్దతుంది. వారిలో 40 మంది పార్టీకి చెందినవారే. ముగ్గురు స్వతంత్రులు ఉంటే మిగిలిన ఎమ్మెల్యేంతా 25 మంది బిజెపికి చెందినవారు కావడం గమనార్హం. గాంధీ కుటుంబానికి విధేయుడైన సుఖ్వీందర్‌సుఖును రాష్ట్రముఖ్యమంత్రిగా ఎంపికచేసారు. వీరభద్ర సింగ్ కుటుంబీకులు గట్టిపోటీ ఇచ్చినా సుఖుకే హైకమాండ్ మొగ్గుచూపించింది.

అయితే ఇపుడు ఆ సింగ్ కుటుంబీకుల ఆధ్వర్యంలోనే రెబెల్స్ తిరుగుబాటుచేసారు. దీనితో సుఖు ప్రభుత్వం మెజార్టీ కోల్పోతూవస్తోంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి 34 మంది ఎమ్మెల్యేల మద్దతుంది. మెజార్టీమార్కు 35కు ఒకసీటు తక్కువలో ఉంది. ఇపుడు రెబెల్స్, స్వతంత్రులతో కలుపుకుంటే బిజెపికి కూడా 34 మంది ఎమ్మెల్యేలు వచ్చినట్లయింది. ఉప ఎన్నికల తర్వాత ఎమ్మెల్యేలు మళ్లీ గెలిస్తే హిమాచల్‌లో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని నిస్సందేహంగా చెప్పుకోవాలి. రాజ్యసభ ఎన్నికలవరకూ సుఖు ప్రభుత్వం సజావుగానే నడిచింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అభిషేక్‌సింగ్విని నిలిపింది. ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజీందర్‌సింగ్ రాణా, సుధీర్‌శర్మ, చైతన్యశర్మ, రవిఠాకూర్, ఇందర్‌దత్ లఖన్‌పాల్, దావిందర్‌భుట్టోలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారు. బిజెపి అభ్యర్థి హర్షమహాజన్‌కు ఓటువేయడంతో పార్టీ వీరిపై వేటువేసింది. ముగ్గురు స్వతంత్రులు హోషియార్ సింగ్, ఆశీష్ శర్మ, కెఎల్ ఠాకూర్‌లు సుఖు శిబిరంనుంచి బిజెపికి మారిపోయారు. అప్పటి నుంచి కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రమాదంలోపడింది. అసెంబ్లీ ఎన్నికలప్పటినుంచి కూడా పార్టీ మెజార్టీ పట్టు కోల్పోతూ వచ్చింది. వీరభద్రసింగ్ భార్య ప్రతిభా సింగ్ మండి పార్లమెంటు స్థానంనుంచి పోటీకి తిరస్కరించింది. పార్టీరెబెల్స్ ప్రాతినిధ్యం వహించిననియోజకవర్గాలపై ఫోకస్‌పెట్టాలని ఆమె కోరారు. దీన్నిబట్టిచూస్తే భవిష్యత్తులో సుఖు, ప్రతిభల మధ్య మరింత దూరం పెరుగుతుందని అంచనా.




# మాస్కో ఉగ్రదాడిలో 143కు పెరిగిన మృతులు

## 145 మందికి పైగా గాయాలు

## 12 మందిని అరెస్టు చేసిన పోలీసులు

**వాషిగ్టన్, మార్చి 23:** మాస్కోలోని సంగీత కచేరీపై జరిగిన ఉగ్రదాడి గురించి అగ్రరాజ్యం అమెరికా నెలక్రితమే రష్యాను హెచ్చరించింది. ఈ మేరకు శ్వేతసౌధం వెల్లడించింది. రాజధాని మాస్కోలో జరిగిన భీకర ఉగ్రదాడితో యావత్ ప్రపంచం ఉలిక్కిపడింది. క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లోకి ముష్కరులు జరిపిన కాల్పుల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి పాల్పడింది తామేనంటూ ఇస్లామిక్ స్టేట్ ప్రకటించింది. అయితే, ఈ ఘటనపై అగ్రరాజ్యం అమెరికా గతంలోనే రష్యాను హెచ్చరించడం గమనార్హం. మాస్కో ఘటనపై వైట్‌హౌస్ భద్రతా మండలి అధికార ప్రతినిధి వాట్సప్ మీడియాతో మాట్లాడారు. మాస్కోలో ప్రణాళిక బద్ధమైన ఉగ్రదాడి జరిగే అవకాశముందని దాదాపు నెలరోజుల క్రితం అమెరికా ప్రభుత్వానికి నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. కాన్సర్ట్‌లు, ప్రజలు ఎక్కు వగా గుమిగూడే ప్రదేశాలను లక్ష్యంగా ఈ దాడులు జరగొచ్చని తెలిపింది. ఈ సమాచారాన్ని వాషింగ్టన్ వెంటనే రష్యా అధికారులను లక్ష్యంగా ఈ దాడులు జరగొచ్చని తెలిసింది. ఈ సమాచారాన్ని వాషింగ్టన్ వెంటనే అధికారులతో పంచుకుంది. సామూహిక హత్యలు, కిడ్నాప్‌ల వంటి ముప్పుల గురించి నిఘా వర్గాల నుంచి సమాచారం అందిన వెంటనే అమెరికా ఆ దేశాలను అలర్ట్ చేస్తుంది. సుదీర్ఘకాలంగా కొనాసగుతున్న ఈ పాలసీని బైడెన్ సర్కారు విధిగా పాటిస్తోంది. అని వాట్సన్ వెల్లడించారు. ఈ ఉగ్రదాడి ఘటనను భారత ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రంగా ఖండించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు భారత ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. బాధిత కుటుంబాలు త్వరగా ఈ బాధ నుంచి బయటపడాలని క్షతగాత్రులు కోలుకోవాలని ఆకాంక్షించారు. నిన్న మాస్కోలోని అతిపెద్ద క్యాన్సర్ హాల్‌లో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. సాయుధ ముష్కరులు హాల్‌లోకి ప్రవేశించి విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ దాడిలో 143 మంది చనిపోయారు. దాదాపు 145 మందికి పైగా గాయపడ్డారు. పోలీసులు 12 మందిని అరెస్టు చేశారు. వారిలో నలుగురు ఉగ్రవాదులున్నట్లు పోలీసులు తెలిపారు. గత రెండు దశాబ్దాల్లో రష్యాలో ఇదే అతిపెద్ద ఉగ్రదాడి ఇది. దాడి అనంతరం ముష్కరులు ఉక్రెయిన్‌వైపు వెళ్లారని, ఆదేశంతో సంబంధాలున్నాయని రష్యా నిఘా సంస్థ ఎఫ్ఎస్‌బీ ఆరోపించింది. తమకేమీ సంబంధం లేదని ఉక్రెయిన్ వెంటనే స్పందించింది. రష్యా ఉక్రెయిన్‌యుద్ధానికి ఈఘటనతో సంబంధం ఉన్నట్లు ఇప్పటివరకూ ఆధారాలేమీ లేవని అమెరికా తెలిపింది. దాడికి పాల్పడింది తామేనంటూ ఇస్లామిక్ స్టేట్ ఇప్పటికే ప్రకటించింది. ఇప్పటికే హెచ్చరించినా మాస్కో పెడచెవినపెట్టిందని అమెరికా పేర్కొంది. గతరెండుదశాబ్దాల్లో రష్యాలో ఇదే అతిపెద్ద ఉగ్రదాడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆదుకునేందుకు రక్తం, ప్లాస్మా దానానికి వందలమంది ప్రజలు బారులు తీరి ముందుకువచ్చారు.

# వేల్స్ యువరాణి కేట్‌కు కేన్సర్



**లండన్:** బ్రిటన్ యువరాజు విలియమ్ సతీమణి, ప్రిన్సెస్‌ఆఫ్ కేట్ మిడిల్టన్ (42) కేన్సర్ బారిన పడ్డారు..ఈ విషయాన్ని స్వయంగా ఆమె ప్రకటించారు. కిమోథెరపీ తీసుకుంటున్నానని వెల్లడించారు. ప్రస్తుతం బాగానే ఉన్నాని మరింత శక్తిమంతంగా తయారయ్యేందుకు చికిత్సపై దృష్టిపెట్టానని, తమ ప్రైవసిని గౌరవించాలని ఆమె కోరారు. 2011లో వివాహం చేసుకున్న విలియం, కేట్‌లకు ముగ్గురు సంతానం. ఇప్పటికే బ్రిటన్ రాజు, విలియం తండ్రి చార్లెస్, బ్రిటన్ రాజు విలియం తండ్రి విలియమ్స్ కేన్యర్ చికిత్స తీసుకుంటున్న సంగతి తెలిసిందే.

# దేశంలో కరోనా తాజా కేసులు - 180 మరో ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 180 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఇద్దరు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,33,512కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,98,985 మంది కోలుకోగా 990మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,537కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారిన పడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,044కి చేరగా, 80,27,241 మంది వరకు కోలుకున్నారు. 1,48,590 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,577కి చేరింది. అందులో 6,45,461 మంది కోలుకున్నారు. 72,103 మంది మరణించారు.

# గుజరాత్‌లో బిజెపికి షాక్

## బరినుంచి తప్పుకున్న పలువురు ఎంపి అభ్యర్థులు

**అహ్మదాబాద్, మార్చి 23:** గుజరాత్‌లో బిజెపికి బిగ్‌షాక్ తగిలింది. పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రకటించిన ఇద్దరు అభ్యర్థులు పోటీకి విముఖత వ్యక్తం చేశారు. గుజరాత్‌లోని వడోదర సెగ్మెంట్ నుంచి సిట్టింగ్ ఎంపీ రంజన్ భట్ బరిలోకి దింపగా .. తాజాగా ఆమె పోటీ నుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని రంజన్ భట్ ఎక్స్‌ద్వారా వెల్లడించారు. ఆమె అభ్యర్థిత్వాన్ని ఇజెపిలోని పలువురు తీవ్రంగా వ్యతిరేకించడంతోనే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు సమాచారం. వడోదర లోక్‌సభ స్థానం నుంచి ఆమెను మళ్లీ నామినేట్ చేయాలనే బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ. నగరంలోని పలు ప్రదేశాల్లో బ్యానర్లు కూడా ప్రదర్శించారట. 2014లో జరిగిన ఉప ఎన్నికల్లో ప్రధాని మోడీ ఆ స్థానం నుంచి తప్పుకోవడంతో భట్ పోటీచేసి గెలిచారు. అనంతరం ఇదే స్థానం నుంచి 2019 లోనూ బరిలో దిగి విజయం సాధించారు.

# హలో బిగ్‌బాస్..తీహార్‌జైలు మీకు స్వాగతం పలుకుతోంది..

## కేజ్రీవాల్ అరెస్టుపై ఆర్థిక నేరగాడు సుకేశ్ చంద్రశేఖర్ లేఖ



**న్యూఢిల్లీ, మార్చి 23:** ఆర్థికనేరారోపణలకింద తీహార్‌జైలులో ఉన్న సుకేశ్‌చంద్రశేఖర్ ఎప్పటికప్పుడు లేఖలు విడుదలచేయడం సాంప్రదాయంగా పెట్టుకున్నాడు. పలు సంచలనాలకు కేరాఫ్‌గా మారాడు. ఢిల్లీ లిక్కర్‌స్కామ్‌లో కవిత, ఆప్ నేతలు కేజ్రీవాల్, సత్యేంద్రజైన్, సిసోడియాలపై సంచలన ఆరోపణలుచేస్తూ సుఖేష్ ఇప్పటికే పలు లేఖలు విడుదలచేసాడు. తాజాగా కవిత అరెస్టుకు తీహార్ జైలు స్వాగతం పలుకుతున్నదంటూ లేఖరాసిన సుఖేష్ అరవింద్ కేజ్రీవాల్‌ను కూడా వదిలిపెట్టలేదు. కేజ్రీవాల్‌ను ఏడురోజుల ఇడి కస్టడీకి కోర్టు అనుమతించిన సందర్భాన్ని పురస్కరించుకుని తీహార్ క్లబ్‌లోకి స్వాగతం అంటూ సుఖేష్ మరోలేఖ విడుదలచేసాడు. కేజ్రీవాల్ పచ్చిమోసగాడని, సత్యం ఎప్పటికీ గెలుస్తుందని, చట్టానికి ఎవ్వరూ అతీతులు కాదని చెప్పడానికిదే ఉదాహరణ అంటూ సుఖేష్ లేఖలో పేర్కొన్నాడు. తీహార్ క్లబ్ బిగ్‌బాస్‌గా మీకు స్వాగతం చెపుతున్నానంటూ లేఖలో వెల్లడించాడు. మీ డ్రామాలు చివరిదశకు చేరుకున్నాయని, ఇక ఎంత నటించినా తప్పించుకోలేరని సుఖేష్ లేఖలో రాసాడు. మార్చి 25వ తేదీన తన పుట్టినరోజు అని మూడురోజులముందే బర్త్‌డే సెలబ్రేషన్స్ చేసుకుంటున్నట్లు తెలిపాడు. మీ అరెస్టును నా పుట్టినరోజు బహుమతిగా భావిస్తున్నట్లు తెలిపాడు. తీహార్‌జైలును నడపడానికితన ముగ్గురు సోదరులు వచ్చారని, ఒకరు ఛైర్మన్ బిగ్‌బాస్ అరవింద్‌కేజ్రీవాల్ కాగా సిఇఒ మనీష్ సిసోడియా, సిఒఒ సత్యేందర్‌జైన్ అంటూ సుఖేష్ తనలేఖలో పేర్కొన్నాడు. బ్రదర్ కేజ్రీవాల్ మీ అవినీతి అంతా బయటపడుతున్నది మీరు సిఎం హోదాలోచేసిన స్కామ్‌లతో పేద ప్రజలను దోచుకున్నారని సుఖేస్ ఆరోపించారు. మీ మోసాలను పూర్తిగా బయటపెడతానని సుకేష్ హెచ్చరించాడు.

# బహిష్కృత ఎంపి మహువా ఇంట్లో సిబిఐ సోదాలు

**కోల్‌కత్తా, మార్చి 23:** పార్లమెంటులో ప్రశ్నలు అడిగేందుకు సొమ్ములు తీసుకున్నారంటూ తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపి మహువా మొయినత్రాపై వచ్చిన ఆరోపణలపై కేసు నమోదుచేసిన సిబిఐ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఇందులోభాగంగానే దర్యాప్తు అధికారులు శనివారం సోదాలుచేపట్టారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కత్తాలోని మహువా నివాసంతోపాటు ఇతర నగరాల్లో ఆమెకు చెందిన కార్యాలయాల్లో తనిఖీలు జరుగుతున్నాయి. ఈ కేసులో బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ఫిర్యాదుమేరకు మహువాపై దర్యాప్తు చేపట్టాలని సిబిఐని లోక్‌పాల్ ఆదేశించింది. ఆరువారాల్లోగా నివేదిక ఇవ్వాలనిసూచించింది. రెండురోజులక్రితమే ఎఫ్ఐఆర్ నమోదుచేసిన కేంద్ర దర్యాప్తుసంస్థ సోదాలుచేపట్టింది. ఆదాని గ్రూప్‌ను ప్రధానిమోడీని లక్ష్యంగాచేసుకునేలా ప్రశ్నలు అడిగేందుకు ప్రముఖ వ్యాపారవేత్త దర్శన్ హీరానందానినుంచి మహువా రెండు కోట్లరూపాయలతోపాటు ఖరీదైన బహుమతులు తీసుకున్నారని బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ఫిర్యాదుచేసారు. దీనిపై విచారణజరిపిన లోక్‌సభ నైతిక విలువలకమిటీ ఆమె అనైతిక ప్రవర్తనకు సభాధిక్కరణకు పాల్పడినట్లు తేల్చింది. నివేదిక ఆధారంగా గత ఏడాది డిసెంబరులో స్పీకర్ బహిష్కరణ వేటు వేయడంతో లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. దీన్ని మహువా తీవ్రంగా ఖండించారు. బహిష్కరణవేటుపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మరోవైపు ఇదే అంశానికి సంబంధించి విదేశీ మారకద్రవ్య నిర్వహణ చట్టం నిబంధనల ఉల్లంఘన కేసులో ఇడి ఆమెకు సమన్లు జారీచేసింది.

# విరాళాలు లేకుండా పార్టీని నడపలేం



## ఎన్నికల బాండ్లపై గడ్కరీ

**అహ్మదాబాద్,మార్చి 23:** లోక్‌సభ ఎన్నికల ముందు ఎన్నికల బాండ్ల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ పథకాన్ని సుప్రీం కోర్టు రద్దు చేసిన నేపథ్యంలో కేంద్రంలో విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ పరిణామాల వేళ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా దీనిపై స్పందిచారు. మంచి ఉద్దేశంతోనే ఎన్నికల బాండ్ల స్కీమ్‌ను కేంద్రం ప్రవేశపెట్టిందని తెలిపారు. విరాళాలు లేకుండా ఏ రాజకీయ పార్టీని నడపడం సాధ్యం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. గుజరాత్‌లోని గాంధీ నగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల బాండ్ల అంశాన్ని ప్రస్తావించారు. 'అరుణ్ జైట్లీ ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఈ పథకం గురించి జరిగిన చర్చల్లో నేను కూడా పాల్గొన్నా. ఆర్థిక వనరులు లేకుండా ఏ పార్టీ మనుగడ సాధించలేదు. కొన్ని దేశాల్లో రాజకీయ పార్టీలు ప్రభుత్వమే నిధులు సమకూరుస్తుంది. మన దగ్గర అలాంటి వ్యవస్థ లేదు. అందుకు కేంద్రం ఈ స్కీమ్‌ను తీసుకొచ్చింది. దీని వెనుక ప్రధాన ఉద్దేశం..పార్టీలు నేరుగా నిధులు పొందేందకే. అయితే, అధికారంలో ఉన్న పార్టీ మారితే సమస్యలు తలెత్తుతాయన్న కారణంతో పేర్లను బయట పెట్టలేదు' అని గడ్కరీ వెల్లడించారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలి. నిధుల్లేకుండా పార్టీ ఎన్నికల్లో ఎలా పోరాడుతాయి? విరాళాల్లోన పారదర్శకత ఉండాలన్న ఉద్దేశంతో మేం ఈ బాండ్ల పథకాన్ని ప్రవేశపెట్టాం. ఇందులో ఏవైనా లోటుపాటు ఉన్నట్లు సుప్రీం కోర్టుగుర్తిస్తే సరిదిద్దమని పార్టీలను కోరాల్సింది. అలాంటి ఆదేశాలు వస్తే పార్టీలన్నీ కలిసి కూర్చుని దీనిపై చర్చించు కోవాలి. అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేస్తూ ఈ ఏడాది ఫిబ్రవరి సుప్రీం కోర్టు సంచలన తీర్పువెలువరించిన విషయం తెలిసిందే అనంతరం కోర్టు ఆదేశాలప్రకారం బాండ్ల వివరాలన్నింటినీ ఇసికి ఎస్‌బిఐ సమర్పించగా కేంద్ర ఏన్నికల సంఘం వాటిని వెబ్‌సైట్‌లో ఉంచింది.

# 56 యేళ్లుగా గర్భంతో మహిళ..



## 81 యేళ్ల వయసులో పిండం తొలగింపు!

**బ్రాసిలియా, మార్చి 23:** సాధారణంగా గర్భిణులు 9 నెలలపాటు పిండాన్ని మోస్తారు. ఆ తర్వాత బిడ్డకు జన్మనిస్తారు. కానీ బ్రెజిల్‌కు చెందిన ఓ 81 యేళ్ల మహిళ దాదాపు 56 యేళ్లుగా గర్భంతో ఉంది. ఆమె గర్భం దాల్చిన సంగతి ఆమెకే తెలియదు. ఇటీవల ఓ రోజు కడుపునొప్పి రావడంతో డాక్టర్ వద్దకు వెళ్లగా విషయం బయటపడింది. దాంతో డాక్టర్లే షాకయ్యారు. ఈ వార్త ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వైరల్ అవుతోంది. బ్రెజిల్ మీడియా కథనాల ప్రకారం.. ఆ దేశానికి చెందిన డానియెలా వెరా అనే మహిళ 56 యేళ్ల క్రితం గర్భం దాల్చింది. కానీ ఆమెకు 81 యేళ్ల వయసు వచ్చినా ప్రసవించలేదు. దాదాపు ఐదు దశాబ్దాలుగా ఆమె కడుపులో పిండం అలాగే ఉండిపోయింది. చాలా యేళ్ల క్రితమే మృతి చెందిన పిండం కడుపులో అలాగే గడ్డ కట్టుకుపోయింది. కానీ ఆమెలో ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించలేదు. దాంతో ఆమె ఈ విషయాన్ని గుర్తించలేకపోయింది.

ఇటీవల ఆమె పరాగ్వా సరిహద్దు మీదుగా స్వదేశానికి వస్తుండగా కడుపులో నొప్పి మొదలైంది. వెంటనే వైద్యులను సంప్రదించిన ఆమెకు కడుపులో పిండం ఉన్నట్టు తేలింది. స్కానింగ్ ఫిల్మ్‌లో బాధితురాలి కడుపులో పిండం కనిపించడంతో వైద్యులు షాకయ్యారు. వైద్యుల ద్వారా విషయం తెలుసుకుని డానియెలా కూడా షాకయ్యింది. ఆ పిండం మరణించి దాదాపు 56 యేళ్లయిందని వైద్య నిపుణుల పరిశీలనలో తేలింది.

వృద్ధురాలి ఆరోగ్య పరిస్థితిరీత్యా వైద్యులు మార్చి15న ఆపరేషన్ చేసి మృత పిండాన్ని వెలికితీసారు. ఈ తర్వాత మహిళ ఇన్‌ఫెక్షన్ బారినపడి ఇటీవలే మృతి చెందింది. కాగా, ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ కలిగిన సందర్భాల్లో ఇలా జరుగుతుందని వైద్యులు తెలిపారు. గర్భసంచి బయట పిండం పెరిగితే దాన్ని ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ అంటారని చెప్పారు. ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ వల్ల పిండం ఎక్కువ కాలం మనలేక మరణించడంతో ఇలా జరుగుతుందన్నారు.

# హౌతీల స్థావరాలపై అమెరికా దాడులు

**వాషింగ్టన్, మార్చి23:** హౌతీ గ్రూపు మిలిటెంట్లు తమ ఆయుధాలు దాచుకున్న యెమెన్‌లోని వారి భూగర్భ స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు జరిపింది. ఈ మేరకు అమెరికా సెంట్రల్ కమాండ్ ఒకప్రకటన విడుదల చేసింది. ఈ దాడుల్లో హౌతీలకు చెందిన నాలుగు అన్‌మ్యాన్డ్ ఏరియల్ వెహికిల్స్‌లను ధ్వంసం చేసినట్లు అమెరికా తెలిపింది. దాడుల సమయంలో హౌతీ ఎర్రసముద్రంలోకి నాలుగు యాంటీషిప్ బాలిస్టిక్ మిస్సైళ్లను ప్రయోగించినట్లు సెంట్‌కామ్ వెల్లడించింది. హౌతీల దాడుల్లో నౌకలకు, సిబ్బం దికి ఎలాంటి నష్టం జరగలేదని తెలిపింది. ఎర్రసముద్రంలో వాణిజ్య నౌకలపై హౌతీల దాడులను నివారించేందుకే వారి ఆయుధ స్థావరాలపై దాడులు చేసినట్లు ప్రకటించింది. కాగా, ఇజ్రాయెల్, హమాస్ యుద్ధంలో పాలస్తీనాకు మద్దతుగా ఎర్రసముద్రంలో వాణిజ్యనౌకలపై హౌతీ మిలిటెంట్లు గత కొంత కాలంగా దాడులు చేస్తున్నారు. దీంతో ఆసియా నుంచి యూరప్ అమెరికా వెళ్లేనౌకలు దక్షిణాఫ్రికా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుంది. దీంతో నౌకయాన ఖర్చు విపరీతంగా పెరిగిపోయింది.

# 35 మంది సముద్ర దొంగలను పోలీసులకు అప్పగించిన భారత్ నౌకాదళం

**న్యూఢిల్లీ,మార్చి 23:** ఇటీవలకాలంలో సముద్రం దొంగలు రెచ్చిపోతున్నారు. హిందు మహా సముద్రం మీదుగా రాకపోకలు సాగిస్తున్న వాణిజ్యనౌకలను హైజాక్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారత్ నేవీ వారి ఆట కట్టించింది. ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో 35 మంది సముద్రపు దొంగలను బంధించింది. సోమాలియా తీరంలో పట్టుబడిన ఆ 35 మంది దొంగలతో కూడిన భారత యుద్ధ నౌక ఇవాళ ఉదయం ముంబైకి చేరింది. అనంతరం పట్టుబడినవారిని పోలీసులకు అప్పగించింది. ఈ విషయాన్ని భారత నేవి శనివారం వెల్లడించింది. కాగా, ఆరేబియా సముద్రం, గల్ఫ్, ఆఫ్ఎడెన్ వాణిజ్య నౌకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా సాగిపోయేందుకు ఇండియాన్ నేవీ ఆపరేషన్ సంకల్ప్ చేపట్టిన విషయం తెలిసిందే. సముద్రంలో భారీగా యుద్ధ నౌకలను మోహరించింది. ఈ నేపథ్యంలోనే గతేడాది సముద్రపు దొంగలు హైజాక్ చేసిన ఎంవీ రుయెన్ అనే నౌకను ఈ నెల 15న సమారు 40 గంటల పాటు ఆపరేషన్ చేపట్టి ఐఎన్ఎస్ కోల్‌కత్తా రక్షించింది. అందులోని 35 మంది సముద్రపు దొంగలను బంధించింది. ఈ క్రమంలోనే వారిని ముంబైకి తరలించి పోలీసులకు అప్పగించింది. ఈ ఆపరేషన్ ఐఎన్ఎస్‌కోల్‌కత్తాకు సాయంగా ఐఎన్ఎస్ సుభద్ర కూడా చేరంది. ఈరెండింటికి సపోర్టుగా భారత్ వాయుసేనకూడా రంగంలోకి దిగటంతో ఆపరేషన్ ఈజీగా ముగిసింది. ఈ ఆపరేషన్ సీగార్డియన్ యూఏవీ, పలు ఆధునిక డ్రోన్ల సైతం నేవీ ఉపయోగించింది.

# అమెరికాలో అమూల్ పాల ఉత్పత్తికి గ్రీన్‌సిగ్నల్

**ఆనంద్, మార్చి 23:** ప్రఖ్యాతి గాంచిన అమూల్ డెయిరీ ప్రొడక్ట్స్ ఇప్పుడు అమెరికాలో కూడా అందుబాటులోకి రానున్నాయి. గుజరాత్‌లో చిన్న కుటీర పరిశ్రమగా ప్రారంభమైన అమూల్ ప్రస్థానం అంచెలంచెలుగా ఎదిగి అగ్రరాజ్యం వరకు చేరడంలో యాజమాన్యం, కార్మికులు, రైతుల ఎన్నో యేళ్ల కృషి దాగి ఉంది. 'అమూల్ కంపెనీ అమెరికాలో సామ్రాజ్యాన్ని విస్తరించడానికి సిద్ధమైంది. యుఎస్-మిచిగాన్ మిల్క్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్‌లో 108 యేళ్ల నాటి డెయిరీ కోఆపరేటివ్‌తో మార్చి 20న డెట్రాయిట్‌లో జరిగిన వార్షిక సమావేశంలో ఒప్పందం కుదిరింది. అమూల్ విదేశాల్లో తమ ప్రొడక్ట్స్ అందించడం ఇదే తొలిసారి. అమూల్ స్వర్ణోత్సవ వేడుకలకు హాజరైన ప్రధాని నరేంద్రమోడీ విజన్‌కు అనుగుణంగా అమూల్ బ్రాండ్ విస్తరించాలని, అతిపెద్ద డెయిరీ కంపెనీగా అవతరించాలని భావిస్తున్నాం. ప్రపంచంలోని బలమైన డెయిరీ బ్రాండ్‌లలో అమూల్ ఒకటిగా నిలిచింది' అని అమూల్ గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (జిసిఎంఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ జయేన్ మెహతా తెలిపారు.

స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. గుజరాత్ రైతులు 50 యేళ్ల క్రితం నాటిన మొక్క ఒక పెద్ద వృక్షంగా మారిందని అన్నారు. అమూల్ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా 50 కంటే ఎక్కువ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. దీని కింద 18,000 పాల సహకార కమిటీలు ఉన్నాయి. రోజుకు 36,000 మంది రైతుల నుంచి సమీకరించిన 3.5 కోట్ల లీటర్లకు పైగా పాలను ప్రాసెస్ చేస్తున్నారు ప్రపంచ పాల ఉత్పత్తిలో భారత్ దాదాపు 21 శాతం వాటా కలిగి ఉంది.



# టిడిపిలోకి భారీగా చేరికలు

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన అధినేత చంద్రబాబు

**అమరావతి, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల తరుణం సమీపిస్తున్న కొద్దీ టిడిపిలో భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. పెద్దఎత్తున వైసిపి నేతలు, కార్యకర్తలు తాజాగా ఆ పార్టీని వీడి టిడిపి చేరారు. శనివారం పార్టీ అధినేత చంద్రబాబు సమక్షంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాలకుచెందిన కౌన్సిలర్లు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు టిడిపిలో చేరారు.

వారం దరికీ చంద్రబాబు పసుపుకండువాలు కప్పి సాదా రంగా పార్టీలోకి ఆహ్వానించారు.. మాలమహా నాడు రాష్ట్ర అధ్యక్షుడు పాల్తేటి పెంటారావు, మాలమహానాడు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు నెకనకలి నాగమణి, బనగానపల్లె నియోజకవర్గానికి చెందిన దివంగత మాజీ ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి సోదరుడు చల్లా భాస్కర్‌రెడ్డి, కె.రామిరెడ్డి, పులివెందుల నియోజకవర్గానికి చెందిన చక్రాయపేట మాజీ జడ్పీటిసి రాధాకృష్ణయ్య, వేంపల్లికి చెందిన జయరామిరెడ్డి, ప్రొద్దుటూరు 19వ వార్డు కౌన్సిలర్ షేక్ మునీర్, మాజీకౌన్సిలర్ గంజికుంట ఆంజనేయులు, మాజీ జడ్పీటీసి రామనాథుల భాస్కర్, తూర్పుగోదావరి జిల్లా రాజానగరం ఎంపిటిసి కుర్రి శ్రీనివాసు, 10వ వార్డు సభ్యుడు కుర్రి నాగబాబు, జెడీ నెల్లూరు నియోజకవర్గం నుంచి సర్పంచ్ ఏ.గోవిందస్వామితోపాటు ఆయా నియోజకవర్గాల నుంచి పెద్దఎత్తున వైసిపి నేతలు, కార్యకర్తలు టిడిపి గూటికి చేరారు.

## నారా భువనేశ్వరి పై ఫిర్యాదు: స్పందించిన ఎన్నికల కమిషన్

**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్త:** టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఎన్నికల నిబంధనావళిని అతిక్రమించారనే అభియోగంపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈవో) స్పందించారు.

ఆమె ఎన్నికల కోడ్‌ను అతిక్రమించి నిజం గెలవాలి పేరుతో పర్యటిస్తూ ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఆర్థిక సహాయం చేస్తున్నారంటూ వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ఎలక్షన్ కమీషన్‌కు ఫిర్యాదు చేసారు. దీనిపై ఈసీ సీఈవో ఈ ఫిర్యాదుపై విచారించి 24గంటల్లోపు నివేదికను ఇవ్వాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఈ నెల 20న భువనేశ్వరి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని, ఇది ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రలోభాలకిందకే వస్తుందని ఈసీకి లేళ్ళ అప్పిరెడ్డి ఈనెల21 ఆధారాలతో ఫిర్యాదు చేసారు. దీనిపై మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ప్రకారం విచారణ జరిపి నివేదికను ఒక రోజులో తమకు పంపాలని అన్నమయ్య జిల్లా కలెక్టరుకు సీఈవో ఆదేశాలు జారీ చేసారు.



శనీశ్వరస్వామికి హారతులిస్తున్న అర్చకులు

# శివయ్య సన్నిధిలో శని త్రయోదశి రద్దీ

## శనీశ్వరునికి విశేషాభిషేకాలు:వెంకటేశ్వరునికి ప్రత్యేకాలంకారాలు

**శ్రీకాళహస్తి,మార్చి 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి త్రయోదశి సందర్భంగా విశేష పూజలు,అభిషేకాలు నిర్వహించారు. పట్టణ ప్రజలే కాకుం డా పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన వారు కూడా శనిత్రయోదశి సందర్బంగా ప్రత్యక అభిషేకాలు జరిపించుకున్నారు. వారాంతంలో భక్తుల రద్దీ పెరిగింది. పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో నాలుగైదు రోజులుగా భక్తుల్లేక వెల వెల లాడిన ఆల యానికి భక్తుల కళ వచ్చింది.ఈ నేపథ్యంలో శనివారం ఆలయంలో విపరీతమైన రద్దీ ఏర్పడింది. ముఖ్యంగా శనీశ్వరాభిషేకాలకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. మరో వైపు ఇక్కడ వెలసిన అభయ వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేకాలంకారాలు జరిపి భక్తులను అకట్టుకున్నారు. కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులుక్యూకట్టారు. సాధారణంగా ఏ ఆలయంలో కూడా శనీశ్వరునికి విగ్రహం లేదు.కానీ దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విగ్రహాన్ని ఏర్పాటు చేయటమే కాకుండా బంగారు,వెండి ఉరువులు తయారు చేయించారు.

**ఎటు చూసినా భక్తుల రద్దీ**

తమిళనాడు, అటు కర్నాటకల నుంచి భక్తులు సునామిలా వచ్చారు. శనివారం ఉదయం నుంచి ఇసుకేస్తే రాలనంత రద్దీ ఏర్పడింది. తిరుమలేశుని దర్శనానికి వస్తున్న భక్తులు అక్కడ ఇబ్బందులు ఎదుర్కొనటంతో సమీపంలోని శైవక్షేత్రంలో వెలసిన వాయు లింగేశ్వరుని దర్శించుకుంటే మంచిదని భక్తులు కదలివచ్చారు.



ప్రాచీన చెంచులక్ష్మి-ఆదిశక్తి సమేత శ్రీవలస శిఖరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం.

# రేపు చెంచులక్ష్మి-ఆదిశక్తి సమేత శ్రీవలస శిఖరి లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

**జగ్గయ్యపేట, మార్చి 23,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్- తెలంగాణ రాష్ట్రాలకు సరిహద్దుగావున్న ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం అన్నవరం గ్రామ శివార్లలో కొలువుతీరిన చెంచులక్ష్మి -ఆదిశక్తి సమేత శ్రీవలస శిఖరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈనెల 25వ తేదీ రాత్రి స్వామవారి కళ్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు, మేనేజింగ్ ట్రస్టీ గెంటేల భరత్‌కుమార్ తెలిపారు. ప్రముఖ తాత్వికులు, ధర్మప్రచారకులు, డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం ఇంటర్నేషనల్ పురస్కార గ్రహీత గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంప తులు ముఖ్యఅతిధులుగా హాజరై ఆంజనేయ స్వామి యంత్ర ప్రతిష్ట, సుదర్శన హోమ కార్యక్రమాల్లో పాల్గొంటారని వివరించారు. పౌర్ణమి రాత్రి గం.8.30లకు స్వామివారి కళ్యాణ వేడుక, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు శనివారం తెలిపారు. పరిసర ప్రాంతాల్లోని ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి దాదాపు 30 గ్రామల భక్తులు 10 వేల మంది శ్రీవారి కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు.

# డ్రగ్స్ రవాణాలో ఏపిని అగ్రస్థానంలో నిలిపిన సిఎం

## మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ధ్వజం



**జగ్గయ్యపేట, మార్చి 23, ప్రభాతవార్త :** దేశంలో ఎక్కడ గంజాయి, డ్రగ్స్ పట్టుబడినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ నుండి దొరుకుతున్నా యని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అవినీతి ప్రభుత్వం డ్రగ్స్ రవాణాలో రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా అగ్రస్థానంలో నిలుపుతోందని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ఆరోపించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డ్రగ్స్ సీజ్ చేసేందుకు వెళ్ళిన సిబిఐ అధికారులను స్థానిక పోలీసులు ఎవరి ప్రోద్బలంతో ప్రతిఘటించారంటూ ధ్వజమెత్తారు. బ్రెజిల్ నుండి మత్తు పదార్థాలు దిగుమతి చేస్తున్నారని తెలిసే జగన్మోహన్‌రెడ్డి తమ అధికారులను పంపారనేది స్పష్టం అవుతుందన్నారు. యువత భవితను చిదిమేస్తున్న జగన్ డ్రగ్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖను స్టేట్ క్యాపిటల్‌గా మారుస్తానని చెప్పి డ్రగ్స్ క్యాపిటల్‌గా ఎవరు మార్చారని ప్రశ్నించారు. బ్రెజిల్ దేశాధ్యక్షునికి విజయసాయిరెడ్డి ఎందుకు ట్వీట్ చేశారు, ఈ వ్యవహారంలోని కూనం పూర్ణచంద్రరావు వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకుడని, కూనం కుటుంబం మొత్తం వైసిపివ్యవస్థాపక సభ్యులేనని అన్నారు. నేరం చేసి ప్రతిపక్షాలపై నేరారోపణ చేయటం జగన్‌కు, ఆపార్టీ నాయకులకు అలవాటుగా మారిందని, బాబాయి హత్య కేసులో కూడా ఇదే రీతిలో అసత్య ప్రచారాలుచేసి ప్రజల ఈసడింపుకు గురయ్యారని దుయ్యబట్టారు. కల్తీ మద్యం మాఫియాతో ఇన్నాళ్ళు ప్రజల ఇల్లు, వళ్ళు గుల్లచేస్తూ ప్రాణాలు హరించిన అవినీతి ఇప్పుడు గంజాయి, డ్రగ్స్, క్యాసినోవా వంటి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చి అధికార దుర్వినియోగాలకు పాల్పడుతూ అన్ని విధాలుగా రాష్ట్రాన్ని అధోగతికి తీసుకువెళ్తున్న జగన్‌రెడ్డికి ప్రజల తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కాగా సంక్షేమం, అభివృద్ధితో కూడిన సమర్ధవంతమైన పరిపాలనకు కూటమి ఆధ్వర్యంలో భవిష్యత్ నాంది పడుతుందన్నారు.



సుప్రీంకోర్టు న్యాయమూర్తి వెంకటనారాయణ భట్టికి, పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జి అనుపమ చక్రవర్తి దంపతులకు, నిత్యాన్న ప్రసాద దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# దుర్గమ్మను దర్శించుకున్న న్యాయమూర్తులు

**ఇంద్రకీలాద్రి, మార్చి 23, ప్రభాతవార్త:** దుర్గమ్మను శనివారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్ వెంకట నారాయణ భట్టి తమ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అలాగే పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి అనుపమ చక్రవర్తి దంపతులు దుర్గమ్మను శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఇఓ కెఎస్ రామారావు అనంతరం దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**25న గిరి ప్రదక్షణ:** ఈనెల 25న మార్గశిరమాసం పౌర్ణమి సందర్భంగా దుర్గమ్మ ఆలయ గిరి ప్రదక్షణ నిర్వహిస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఉదయం 5.55 గంటలకు గాలిగోపురం వద్ద వున్న శ్రీ కామధేను మాత ఆలయం వద్ద గిరి ప్రదక్షణ ప్రారంభమయ్యి, విద్యాధరపురం, కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, బ్రాహ్మణ వీధి ద్వారా ఉదయం 9 గంటలకు మహామండపం వద్దకు చేరుకుంటారన్నారు. ఈ సందర్భంగా భక్తులు ఈ గిరిప్రదక్షణలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఇఓ పేర్కొన్నారు.

**నిత్యాన్నదానానికి రు.లక్ష విరాళం**

దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి హైద రాబాద్‌కు చెందిన వి జోత్స్న కుటుంబసభ్యులు రు.1లక్షను విరాళంగా శనివారం అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనం తరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఆదివాసి హక్కుల రక్షణ

## ఎఐసిసి కార్యదర్శి, తెలంగాణ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి

**హైదరాబాద్,మార్చి 23,ప్రభాతవార్త :** కాంగ్రెస్ దేశంలో అధికారంలోకి వస్తేనే ఆదివాసి హక్కుల పరిరక్షణ జరుగుతుందని ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఆదివాసి కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గాల కోఆర్డినేటర్ల సమావేశం జరిగింది.ఈసమావేశానికి ఏఐసిసి జనరల్ సెక్రటరీ తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవడం కోసం గిరిజనులను ఎన్నికలలో పూర్తిగా భాగస్వాములు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై తొలుత 17 నియోజకవర్గ కోఆర్డినేటర్ల అభిప్రాయం దీపాదాస్ తెలుసుకున్నారు. అనంతరం దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ కోఆర్డినేటర్ల తండా, గిరిజన గూడెం ఇంటింటికి తిరిగి భారతీయ జనతాపార్టీ తూర్పు ఇండియా రాష్ట్రాలలో ఆదివాసిలపై సాగిస్తున్న దమకనకాండ రేపు ఇక్కడ కూడా అమలు చేసే ప్రమాదం ఉందని వారికి తెలియజేయాలని ఆమె కోరరు. పార్లమెంట్ స్థాయిలో గిరిజన బహిరంగసభలు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితేనే గిరిజన సమస్యలు పరిష్కారం అవుతాయని ఆమె తెలిపారు.గిరిజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశించిన రీతిలో14 ఎంపి స్థానాలు గెలిపించడానికి ప్రతి గిరిజన కాంగ్రెస్ కార్యకర్త పూనుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్ రఘునాయక్ గణేష్‌నాయక్, బిక్షపతినాయక్,తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలను విస్మరిస్తే కాంగ్రెస్‌పై తిరుగుబాటు

## ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ తదితరులు

**హైదరాబాద్, మార్చి 23,ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ మాదిగలను విస్మరిస్తే తిరుగుబాటు తప్పదని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్గంలో మాదిగలకు మంత్రి పదవులు, నామినేటెడ్ పోస్టుల్లో తీరని అన్యాయం జరుగుతుందని విమర్శించారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలను కాదని ,మాల సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తున్నారని ఆరోపించారు. నాగర్ కర్నూల్ టికెట్ మాదిగలకు ఇవ్వాల్సింది పోయి స్థానికేతరుడైన మాల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి కేటాయించారన్నారు. అంతే కాకుండా గతంలో దివంగత వెంకటస్వామి కొడుకులకు, ప్రస్తుతం ఆయన మనుమళ్లకు టికెట్ ఇస్తున్నారని, కాంగ్రెస్ కుటుంబ పాలనను ప్రోత్సహిస్తుం దడనాకి ఇదే నిదర్శనమన్నారు. ఎన్నివందల కోట్లు ఆ కుటుంబం నుంచి వచ్చాయో త్వరలో బయటపెడతామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో ఎక్కువగా రెడ్లకే అవకాశం ఇచ్చారన్న మందకృష్ణ 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి గెలుపుకు మాదిగలంతా చేసిన కృషిని గుర్తుం చుకోవాలన్నారు. అనేక ఎన్నికల్లో మాదిగల ఓట్లతోనే కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో జనాభా దామాషాను దృష్టిలోపెట్టుకుని మాదిగలకుసీట్లు కేటా యించాలని లేనిపక్షంలో తగిన బుద్ధిచెబుతామని హెచ్చరించారు.

# మల్కాజ్‌గిరి ఎంపి సిట్టింగ్ సీటుపై రేవంత్ ప్రత్యేక దృష్టి

## నియోజకవర్గ నాయకులతో తరచుగా సమీక్షలు



మల్కాజ్‌గిరి ఎంపి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో సమావేశమైన సిఎం రేవంత్‌రెడ్డి,పాల్గొన్న మల్కాజ్‌గిరి కాంగ్రెస్ అభ్యర్థి పి.సునితమహేందర్‌రెడ్డి తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 23, ప్రభాతవార్త :** మల్కాజ్‌గిరి పార్లమెంట్ సీటును ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ దక్కించుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టిని సారించారు. నిత్యం మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం అవుతుంది. మల్కాజ్‌గిరి కాంగ్రెస్ సిట్టింగ్ స్థానంగ భావించి ఎలాగైనా కాంగ్రెస్ ఎంపి సీటును కైవసం చేసుకోవాలని నిత్యం పార్టీ నాయకులతో సమీక్షిస్తున్నట్లు స్పష్టం అవుతుంది. శనివారం సిఎం రేవంత్‌రెడ్డి నివాసంలో మల్కాజ్‌గిరి కాంగ్రెస్ అభ్యర్థి పి.సునీతమహేందర్‌రెడ్డితో పాటు మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు సిఎంతో సమావేశమయ్యారు. ఇప్పటికే సిఎం రేవంత్‌రెడ్డి రెండుసార్లు నియోజకవర్గ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## చట్టవిరుద్ధంగా దత్తత తీసుకున్నందుకు

# కన్నడ నటి అరెస్టు

**బెంగళూరు, మార్చి 23:** కన్నడ నటి సోనుగౌడను బెంగ ళూరు పోలీసులు అరెస్టుచేసారు. ఉత్తర కర్ణాటక నుంచి ఎనిమిదేళ్ల బాలికను తాను దత్తత తీసుకున్నట్లుప్రకటించడంతో పోలీసులకు ఫిర్యాదులువెళ్లాయి. దత్తతకు సంబంధించిన ప్రమాణాలు, నిబంధనలను నటి అనుసరించలేదని ఇది కేవలం ప్రచారం స్టంట్‌గా మాత్రమే చేసిందని పోలీసులు తెలిపారు. బాలల రక్షణ కార్యాలయం స్థానిక బెంగళూరుపోలీసులు జాయింట్ ఆపరేషన్‌లో చిన్నారిని తాము తీసుకునివెంటనేకన్నడ నటిని అరెస్టుచేసారు. సోనుగౌడ కన్నడ ఎంటిటి బిగ్‌బాస్ కంటెస్టెంట్‌గా నిలతిచింది. బాలల హక్కులను హరించివేసారన్న ఫిర్యాదుపై ఆమెకు నోటీసులు కూడా ఇచ్చామని బాలల హక్కుల సమితి వెల్లడించింది. ఆమె దత్తతతీసుకున్న బాలిక ఫోటోను సోషల్‌మీడియాలో పోస్టుచేసి నిబంధనలు అతిక్రమించిందన్నారు. విచారణ సమయంలోసోను పూర్తిగా మౌనంగానే ఉండపోయిందని అందువల్ల కేవలంప్రచార ప్రహసనం గానే భావించి ఆమెపై కేసునమోదు చేసామని, అంతేకాకుండా అమెను అరెస్టు చేసినట్లు బెంగళూరు పోలీసులు తెలిపారు.

# భద్రాద్రిలో భారీగా గంజాయి పట్టివేత

## రూ.16,66,000ల విలువైన సరకు స్వాధీనం

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలోని శుక్రవారం ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద పట్టణ ఎస్సై విజయ్‌లక్ష్మి తన సిబ్బందితో వాహనాల తనిఖీలు నిర్వ హిస్తుంచారు. ఈ తనిఖీల్లో ఓ బొలెరో వాహనాన్ని తనిఖీ చేయ డం కొరకు ఆపుటకు ప్రయత్నించగా ఆపకుండా వెళ్లాడంతో అనుమానం వచ్చిన పోలీసులు వాహనంను ఆపి తనిఖీ చేసి ప్రభుత్వ నిషేధిత గంజాయి ఉన్నట్లు నిర్ధారించారు. దీంతో వెంటనే వాహనంను, వాహన దారుడిని అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం పోలీసు స్టేషన్‌కు తరలించారు. విచారణ అనంతరం శనివారం పట్టుబడిన గంజాయి వివరాలను పట్టణ సీఐ సంజీవరావు, ఎస్సై విజయలక్ష్మి పాత్రికేయులకు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సిద్దిపేట జిల్లాకు చెందిన కోటగిరి గణేష్ అనే వ్యక్తి డ్రైవింగ్ ద్వారా వచ్చే ఆదాయం ఖర్చులకు సరిపోకపోవడం వలన సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో తన చిన్ననాటిస్నేహితుడు అయిన మహారాష్ట్ర రాష్ట్రంలోని షోలాపూర్‌కు చెందిన రాజన్ అను వ్యక్తిని కలిసి చెప్పగా, అతను గంజాయి వ్యాపారం చేస్తున్నానని, దాని కోసమే ప్రత్యేకంగా కొనుగోలు చేసిన ఏపీ28డీకే 6558 బొలెరో వాహనానికి డ్రైవర్‌గా పనిచేస్తే ఎక్కువ డబ్బులు ఇస్తానని చెప్పడంతో ఒప్పుకుని, అతని వద్ద నుంచి ఆ వాహనంలో బయలుదేరి చింతూరు పరిసర ప్రాంతాల నుంచి గంజాయిని లోడ్ చేసుకుని వెళ్తున్నాడని విచారణలో తేలిందని పేర్కొన్నారు. పట్టుబడిన గంజాయి బరువు 66 కిలోల 670 గ్రాములు ఉందని, దీని విలువ రూ.16,66,000 ఉంటుందని వెల్లడించారు. ఈ విషయమై కేసు నమోదు చేసి గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన గణేష్ అను నిందితుడిని రిమాండ్‌కు తరలించి, రెండో వ్యక్తి గురించి దర్యాప్తు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలోనూ యువత మత్తు పదార్థాలను వినియోగించే ప్రదేశాలను గుర్తించడం జరిగిందని, ఎవరై నా మత్తుపదార్థాలను తీసుకొంటున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## టిఎస్ మంత్రి కొండా సురేఖతో ఎంపి రంజిత్‌రెడ్డి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 23:** అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హైదరాబాద్‌లోనే ఆమె నివాసంలో శనివారం ఎంపీ రంజిత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో నానాటికి పెరుగుతున్న విశ్వాసం,క్షేత్ర స్థాయిలో ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్న తీరును ఎంపీ రంజిత్‌రెడ్డి మంత్రికి వివరించారు.

# దండకారణ్యంలో ఎదురుకాల్పులు

## ఇద్దరు మావోయిస్టుల మృతి

## ఇద్దరు బస్తర్ ఫైటర్స్‌కు గాయాలు

## పీడియా అటవీప్రాంతంలో ఘటన

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో నిత్యం కాల్పుల మోతతో దద్దరిల్లుతోంది. దండకారణ్యంలో పీడియా ప్రాంతం మావోయిస్టులకు పెట్టినకోట వంటింది. ఛత్తీస్‌గఢ్‌లోకి మావోయిస్టులు ఆరంగ్రేటం చేసిన దగ్గర నుంచి ఈ ప్రాంతానికి పోలీసు బలగాలు వెళ్లిన దాఖలాలు లేవు. ఈ ప్రాంతంలోని అంత తేలికగా ఎవరూ వెళ్ళడానికి సాహసించరు. ఎవరైనా ఈ ప్రాంతానికి వెళ్ళాలంటే మావోయిస్టుల పర్మిషన్ తప్పనిసరి. అటువంటి శత్రుదర్బేరిమైన ఈ ప్రాంతానికి భద్రతా బలగాలు చొచ్చుకు వచ్చాయి. బీజాపూర్, దంతెవాడ, సుకుమా, సరిహద్దు ప్రాంతమే పిడియా పూర్తి దండకారణ్యం ఎత్తున గుట్టలు కలిగి ఉంటుంది. ఈ అటవీ ప్రాంతం మావోయిస్టుల షెల్టర్ జోన్ చెప్పుకుంటారు. మావోయిస్టుల అణచివేతే లక్ష్యంగా పనిచేస్తున్న బీజేపీ ప్రభుత్వం పోలీసు ఉన్నతాధికారులు మావోల షెల్టర్ జోన్‌లపై కన్నేసారు. ఈ క్రమంలో వారి ప్రాంతాలను ముందుగా గుర్తించి ఒక్కక్క ప్రాంతంపై దాడులు చేస్తున్నారు. అందులో బాగంగా శనివారం బీజాపూర్ దంతెవాడ సుకుమా జిల్లా డీఆర్జీ జవాన్లు బస్తర్ ఫైటర్స్ సీఆర్‌పీఎఫ్ ఉమ్మడి బలగాలు పిడియా ప్రాంతాన్ని చుట్టుముట్టాయి.

భద్రతా బలగాల రాకను ముందుగా గమనించిన మావోయిస్టులు కాల్పులు జరిపారు. మావోయిస్టులు కాల్పులు జరపడంతో విధిగా భద్రత బలగాలు సైతం ఎదురుకాల్పులు జరిపారు. ఇరువురి కొంత సేపు పరస్పర కాల్పులు జరిగాయి. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుని శోధించగా ఇద్దరు మావోయిస్టు మృతదేహాలను గుర్తించి వాటిని తరలించే ప్రక్రియలో ముందుకు సాగుతుండగా భద్రతా బలగాల రాకను గుర్తించిన మావోయిస్టులు ఐఈడీ బాంబ్‌ను పేల్చారు.

ఈ ఘటనలో బస్తర్ ఫైటర్స్‌కు చెందిన ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. జవాన్లకు గాయాలు అవ్వడంతో హుటాహుటిన పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన ఆ ప్రాంతానికి హెలికాప్ట్ పంపించారు. గాయపడిన వారు దంతెవాడ జిల్లాకు చెందిన వారని, ఆ జిల్లా ఎస్పీ గౌరవ్‌రాయ్ తెలిపారు. జవాన్లను చికిత్స నిమిత్తం హెలికాప్టర్ సాయంతో రాయ్‌పూర్ తరలించారు. మూడు జిల్లాల ఎస్పీలు జితేంద్రకుమార్‌యాదవ్, కిరణ్‌చవాన్ గౌరవ్‌రాయ్ ఎదురుకాల్పుల విషయాన్ని ధృవీకరించారు.

## పార్లమెంటు ఎన్నికలపై బిజెపి ఫోకస్

### నేడు పార్టీ కార్యాలయంలో సమావేశం

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** రానున్న లోకసభ ఎన్నికలలో రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలచుకునేందుకు బిజెపి నేతలు దృష్టి సారించారు. అందుకు అనుగుణంగా నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పార్లమెంటు ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహం, ఇతర అంశాలపై బిజెపి నేతలు ఆదివారం సమావేశం అవుతున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఎంపిలు డా.లక్ష్మణ్, బండి సంజయ్, రాష్ట్ర ఇంచార్జ్‌లు సునిల్ బన్సాల్, తరుణ్‌చుగ్‌తో పాటు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణలు పాల్గొనున్నారు. ఈ సమావేశంలో రాబోయే ఎన్నికలలో దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాలను రూపొందించడం, కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో హామిలిచ్చి ప్రజలను మోసం చేసిన విధానాన్ని హామీలను నెరవేర్చే విధంగా రాష్ట్ర పార్టీ చర్చించి కార్యక్రమాలను రూపొందించనున్నారు.

## ఉల్లి ఎగుమతులపై నిషేధం నిరవధిక పొడిగింపు

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** భారత్ నుండి ఉల్లి ఎగుమతుల నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం నిరవధికంగా పొడిగించింది. గతంలో దేశ వ్యాప్తంగా ఉల్లి లభ్యతను పెంచడానికి, ధరల కట్టడికి ఎగుమతులపై ఈ నెలాఖరు వరకూ నిషేధాన్ని విధించింది. ఈ గడువు మరో వారం రోజుల్లో ముగియనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం శనివారం అధికారిక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నెల 31వ తేదీ తర్వాత కూడా ఉల్లి ఎగుమతులపై నిషేధం కొనసాగుతుందని ఈ నోటిఫికేషన్‌లో పేర్కొంది. విదేశీ వాణిజ్య విధానాన్ని రూపొందించి వాటిని అమలు పరిచే డైరక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఇది అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది. కాగా ఉల్లి పంట దిగుబడి తక్కువగా ఉండటం వల్ల కొతర ఏర్పడి దాని ధర అమాంతం పెరగడంతో 2023 డిసెంబరు నెలలో ఉల్లి ఎగుమతులపై కేంద్రం నిషేధం విధించింది. ప్రస్తుతం దేశంలో ధరలు అందుబాటులో ఉన్నాయి. ఉల్లి నిల్వలు అధికంగా ఉన్నప్పటితో పోలిస్తే ధరలు సగానికి పైగా తగ్గాయి. దీంతో వ్యాపారులు ఉల్లి ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తివేస్తుందని అంచనా వేయగా, తాజాగా దాన్ని నిరవధికంగా పొడిగిస్తూ నిర్ణయించడం విశేషం.

# విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలపై నిషేధం ఎత్తివేత

### కీలక నిర్ణయం తీసుకున్న రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థల్లో కారుణ్య నియామకాలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. విధి నిర్వహణలో ఉంటూ చనిపోయిన వారి పిల్లలకు కారుణ్య నిమాకాలు ఇచ్చే అవకాశాన్ని పునరుద్ధరించింది. ఈ మేరకు దీనికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం ఆదేశాలు జారీ చేసింది. విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలకు బ్రేక్ వేస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఇందుకు అనుగుణంగా గత ప్రభుత్వం 2020 మార్చి 4వ తేదీన జరిగిన 42వ బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకుంది. అందుకు అనుగుణంగా 2020 ఏప్రిల్ నెల 29వ తేదీన కారుణ్య నియామకాల విధానాన్ని నిలుపుదల చేసినట్లు జీవోను విడుదల చేసింది. అయితే దీన్ని తీవ్రంగా వ్యతిరేకించిన ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలకు వెసులుబాటు కల్పిస్తూ తాజాగా ఈ ఉత్తర్వులను ఇచ్చింది. అంతేకాకుండా కారుణ్య నియామకాల కోసం వచ్చిన దరఖాస్తులను గత ప్రభుత్వం హయంలో వాటిని తిరస్కరించింది. ఇప్పుడు ఆ దరఖాస్తులను కూడా పరిణలోకి తీసుకోవాలని, అందుకు అనుగుణంగా ఏకీకృత పాలసీని రూపొందించాలని విద్యుత్ శాఖ పరిధిలోని అన్ని కార్పొరేట్ కార్యాలయాలకు సూచించింది. గతంలో కారుణ్య నియామకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మళ్లీ అప్లై చేసుకునేందుకు వీలుగా ప్రొఫార్మాను వారికి అందుబాటులోకి తేవాలని పేర్కొంది.

# పదేళ్ల మోడీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి


వివేకానంద్‌నగర్‌లో బిజెపి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్

### మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), మార్చి 23, ప్రభాతవార్త:** దేశ ప్రధాని నరేంద్రమోడీ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. శనివారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానంద్ కాలనీలో ఒబిసి మోర్చా కార్యదర్శి పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. గతంలో ఎక్కడ చూసినా అల్లర్లు ఉండేవని మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాలపాటు శాంతియుతంగా ఉందన్నారు. భారత దేశం ఆర్థికంగా ప్రపంచ దేశాలతో పోల్చుకుంటూ ఎంతో మెరుగుగా ముందుకు వెళ్తుందన్నారు. విదేశాల్లో వైద్యు లను, ఇంజినీర్లను అందించిన ఘనత భారత దేశానికే దక్కుతుందని పేర్కొన్నారు. కరోనా సమయంలో వ్యాక్సిన్‌ను తయారు చేసి ప్రపంచ దేశాలకు సరఫరా చేయటం జరిగిందని గుర్తు చేశారు. ప్రతి బీజేపీ కార్యకర్త రాబోయే రోజుల్లో తనవంతు కష్టపడి గెలుపునకు కృషి చేయాలన్నారు. సమావేశానికి ముందు కాలనీలోని శ్రీ భూనీల సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్‌లో నార్లపురం శ్రీనివాస్‌తోపాటు పెద్దఎత్తున యువత ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బొడిగె శోభ, కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ పులిగోళ్ల లక్ష్మీయాదవ్, డివిజన్ బీజేపీ అధ్యక్షులు విజయ్‌కుమార్, బొంతు హరికృష్ణ, రామకృష్ణ(టిల్లు), సుదర్శన్ ముదిరాజు, చల్లయ్య, సాయి,భూషన్‌రావు, సైదయ్య, కృష్ణమరాజు, వెంకట్‌రెడ్డి, కృష్ణశర్మ, శివ యాదవ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బక్కచిక్కుతున్న బాల్యం

### 17.74 శాతం పిల్లల్లో పౌష్టికాహార లోపం

### దృష్టి సారించని మహిళా, శిశు సంక్షేమ అధికారులు

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** తెలంగాణలో పౌష్టికాహార లోపంతో పిల్లలు బక్కచిక్కిపోతున్నారు. చిన్నారులకు బలవర్ధకమైన ఆహారం అందక వారంతా బలహీనంగా తయారవుతున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర వ్యాప్తంగా 17.74 శాతం మంది పిల్లల్లో పౌష్టికాహార లోపం ఉన్నట్లు తేలింది. అంగన్వాడీ కేంద్రాల్లో నమోదైన 5 ఏళ్ల లోపు చిన్నారుల అభివృద్ధి సూచీలను పరిశీలిస్తే దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల 18.93 లక్షల మంది చిన్నారుల బరువు, ఎత్తు వివరాలను నమోదు చేసినప్పుడు దాదాపు 17.74 శాతం మంది తక్కువ బరువుతో బలహీనంగా, సన్నగా ఉన్నట్లు వెల్లడైంది. వీరిలో 3.89 శాతం మంది అంటే సుమారు 74 వేల మంది అత్యంత బలహీనంగా ఉన్నారని, వెంటనే వీరికి అదనపు పోషకాహారం అవసరమని తేలింది. వీరిలోనూ మూడేళ్ల లోపు చిన్నారులు ఎక్కువ ఉన్నట్లు గుర్తించారు. రాష్ట్రంలోని ములుగు, కొత్త గూడెం, మెదక్, వికారాబాద్, నారాయణ్‌పేట్, ఆసిఫాబాద్, మహబూబాబాద్ జిల్లాలోని చిన్నారుల్లో ఎక్కువగా పౌష్టికాహార సమస్య ఉన్నట్లు వెలుగుచూసింది. కాగా పిల్లలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలలో పోషికాహార లోపాన్ని నివారించేందుకు కృషి చేయాల్సిన మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు అవేమీ తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు అవసరమైన బలవర్ధ ఆహారం ఇచ్చేందుకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చెబుతున్నా దీన్ని అధికమించలేకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో సంబంధిత అధికారులకే తెలియాలి.

## నాలుగోరోజు ఎస్ఎస్‌సి పరీక్షల్లో ఆరుగురు సస్పెన్షన్

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షల్లో భాగంగా నాలుగో రోజు ఇద్దరు చీఫ్ సూపరింటెండెంట్స్‌ను పరీక్షల విధుల నుంచి తొలగించారు. మరో ముగ్గురు ఇన్విజిలేటర్లను కూడా పరీక్షల విధుల నుంచి తప్పించినట్లు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగో రోజు జరిగిన గణితం పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలు 2676 కేంద్రాల్లో కొనసాగుతున్నాయి. నాలుగో రోజైన శనివారం పరీక్షలకు 99.67 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షలకు 4,95,293 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4,93,652 మంది హాజరయ్యారు. మరో 1641 మంది పరీక్షలకు హాజరు కాలేదు. ప్రైవేటు విద్యార్థులు 6069 నమోదు కాగా వారిలో 5301 మంది పరీక్షలకు హాజరు కాగా.. 768 మంది గైర్హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లాలో ఒక సీఎస్, ఇద్దరు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్‌ను, ఒక కస్టోడి యన్‌ను విధుల నుంచి తొలగించారు. అలాగే హైదరాబాద్ జిల్లాలో ఒక సీఎస్‌ని, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌ను పరీక్షల విధుల నుంచి తొలగించారు.


మద్యం సీసాలను అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన వ్యాపారి

## హోలీ రోజున అక్రమ మద్యం అమ్మకాలకు పథకం

### టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన వ్యాపారి

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** హోలీ పండగ రోజున మద్యం బాటిళ్లను అధిక ధరలకు విక్రయించేందుకు పెద్దఎత్తున ముందుగానే భారీగా మద్యం బాటిళ్లను కొను గోలుచేసిన ఓ వ్యాపారి కారులో వాటిని ఇంటికి తరలిస్తూ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు దొరికిపోయాడు. సదరు వ్యాపారి వద్ద నుంచి రెండున్నర లక్షల రూపాయల విలువైన మద్యం సీసాలను జప్తు చేశారు. వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రశ్మీ పెరుమాళ్ శనివారం మీడియాకు వెల్లడించారు. బషీర్‌బాగ్‌లోని ఫూల్‌బాగ్‌కు చెందిన కిరణ్‌కుమార్ (35) పళ్ల వ్యాపారి. సోమవారం హోలీ పండగ రోజున మద్యం దుకాణాలను మూసి వేస్తారు. ఈ నేపథ్యంలో కిరణ్‌కుమార్ లక్‌డికాపూల్‌లోని మమూరీ వైన్స్ అనే మద్యం దుకాణం నుంచి 432 బీర్ బాటిళ్లు (పలు రకాల బ్రాండ్లు), 179 మద్యం బాటిళ్లను (క్వార్టర్ బాటిళ్లు) శనివారం కొన్నాడు. అనంతరం వీటిని కారులో వుంచి తన ఇంటికి తరలించసాగాడు. ఈ క్రమంలో ఇక్బాల్‌మినార్ చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు ఇతడి వాహనం కంటబడింది. పోలీసులను చూడగానే కిరణ్‌కుమార్ కారును వేగంగా తీసుకువెళ్లేందుకు యత్నించగా పోలీసులు వెంటాడి పట్టుకున్నారు. అనంతరం ఆ వాహనాన్ని తనిఖీ చేయగా అక్రమం గా తరలిస్తున్న మద్యం బాటిళ్లు కనిపించాయి. అయితే వీటిని తాను సక్రమంగానే కొన్నానని, హోలీ రోజున అధిక ధరలకు అమ్మాలని అనుకున్నానని తెలిపాడు. నిందితుడిని అరెస్టుచేసి మద్యం బాటిళ్లను జప్తు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు తదుపరి విచారణ నిమిత్తం సైఫాబాద్ పోలీసులకు అప్పగించారు.


సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య, బూర్గుల వెంకటేశ్వర్లు తదితరులు

## కాంగ్రెస్ పార్టీతోనే దళిత, బహుజనులకు న్యాయం

### మంద కృష్ణ బిజెపికి మద్దతిచ్చి కాంగ్రెస్‌ను సీట్లు అడగటం తగదు

### మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీతోనే దళితబహుజనులకు న్యాయం జరుగుతందని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య అన్నారు. ఈమేరకు శనివారం బంజారాహిల్స్‌లోని సంఘం జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పెద్దపల్లి, నాగర్ కర్నూల్ ఎంపి స్థానాలను మాలలకు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మాలలు మొదటినుంచి కాంగ్రెస్‌పార్టీ వెన్నంటే ఉన్నారని ఈనేపథ్యంలో దళిత గిరిజన బలహీనవర్గాలకు వారికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అబివృద్ధి చేయాలని ఆపార్టీ భావిస్తుందన్నారు. ఈపార్లమెంట్ ఎన్నికల్లో మూడు ఎస్సీ రిజర్వ్‌డు స్థానాలు ఉంటే బిఆర్ఎస్, బిజెపిలు మాలలకు ఒక్కసీటు కేటాయించలేదని కేవలం కాంగ్రెస్ పార్టీ ఇద్దరికి అవకాశం ఇచ్చిందన్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ బిజెపికి మద్దతిస్తూ కాంగ్రెస్ పార్టీని సీట్లు అడగటం హాస్యాస్పదం అన్నారు. అలాగే వెంకటస్వామి, మల్లు రవి కుటుంబాల మీద విమర్శలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈసమావేశంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ ఛైర్మన్లు బూరుగుల వెంకటేశ్వర్లు, గోపూజ రమేష్, మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు తాలూక రాజేష్, గ్రేటర్ అధ్యక్షులు బండ్ల శ్రీనివాస్, గోకుల కళ్యాణ్, ఆదర్శ మోర్య, గడవల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రంగస్థల దినోత్సవాల్లో రసరంజని నాటకోత్సవాలు

**డా. కె.వి.రమణాచారి**

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 23, ప్రభాతవార్త :** ప్రపంచ రంగస్థల దినోత్సవం, రసరంజని 31వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని మూడురోజులపాటు ప్రతీ రోజూ రాత్రి 6.30గంటల నుండి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రసరంజని నాటకోత్స వాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఐఎఎస్ విశ్రాంత అధికారి, రసరంజని అధ్యక్షులు డా. కె.వి.రమణాచారి రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ తెలిపారు. రసరంజని నాటక సంస్థ తెలుగు నాటకరంగాన్ని పదిలపరిచి ప్రోత్సహిస్తూ రాబోయేతరాలకు అందించాలన్న లక్ష్యంతో రంగస్థల ప్రముఖులు గరిమెళ్ళ రామమూర్తి, ఆచార్య మొదలి నాగభూషణశర్మ, జె.వి.సోమయాజులు, చాట్ల శ్రీరాములు, దుగ్గిరాల సోమేశ్వరరావు తదితర మహోన్నతులచే 1993 మార్చి 8న ప్రారంభించి గత మూడు దశాబ్దాలుగా నాటకరంగ అభ్యున్నతికి కృషిచేస్తోందన్నారు. ఈ సందర్భంగా రమణాచారి సంస్థ కార్యదర్శి ముట్నూరి కామేశ్వరరావు, కె.నటరాజ్, మోహన్ సేనాపతి, అరుణకుమార్, వి.రాధాకృష్ణ తదితరులతో కలిసి ఈ నెల 25నుండి 27వరకు జరిగే రసరంజని నాటకోత్సవాల బ్రోచర్-ఆహ్వానపత్రికను ఆవిష్కరించి వివరాలను తెలిపారు. 25 సోమవారం తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని నాటకోత్సవాలను లాంఛనంగా ప్రారంభిస్తారని, అనంతరం అభ్యుదయ నటసమాఖ్య హైదరాబాద్ సమర్పణలో అపరాధ పరిశోధక నాటకం నివురు; 26 మంగళవారం రసరంజని హైదరాబాద్ వారిచే పాండవోద్యోగమ్ శ్రీకృష్ణరాయబారం పద్యనాటకం-డిపిటల్ ప్లే; 27 బుధవారం రసరంజని హైదరాబాద్ వారిచే నచికేత నాటకం ప్రదర్శింపబడతాయని పేర్కొన్నారు. ప్రతియేడూ సంస్థ వార్షికోత్సవంలో 25వేల నగదు బహుమతితో అందించే యువరంగస్థల పురస్కారం వచ్చే సంవత్సరం నుంచి అభ్యర్థి వయస్సును 40ఏళ్లకుపెంచి ఎంపికచేస్తామని, 2024, 2025 సంవత్సరాలకు యువపురస్కారం అందిస్తామని డా. కె.వి.రమణాచారి విన్నవించారు.


నాటకోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న రమణాచారి, కామేశ్వరరావు, నటరాజ్, మోహన్‌సేనాపతి తదితరులు

## ఏప్రిల్ 1 నుండి యాసంగి ధాన్యం కొనుగోళ్లు

### రైతుల నుండి 75.2 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి మార్కెటింగ్ సీజనుకు సంబంధించి ఏప్రిల్ 1వ తేదీ నుండి తెలంగాణలో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోళ్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ యాసంగి సీజనులో 75.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని అధికారులను ఆదేశించింది. రాష్ట్ర వ్యాప్తంగా యాసంగి పంట సీజనులో 66.06 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. తద్వారా 1 కోటి 20 లక్షల 91 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో మిల్లర్లు, ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేయగా పోను మరి కొంత తమ అవసరాల కోసం రైతులు ఉంచుకోగా, మిగిలిన సగం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తాయని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే 75.2 లక్షల టన్నులను కొనుగోలు చేసేందుకు లక్ష్యాలను నిర్ధారించుకున్నారు. కాగా గత యాసంగి మార్కెటింగ్ సీజనులో రాష్ట్రం మొత్తం మీద ప్రభుత్వం 68.84 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది.

## కల్లు సొసైటీలపై పోలీసుల దౌర్జన్యాలను ఆపాలి

### రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర పరిధిలోని కల్లుసొసైటీలపై పోలీసుల దౌర్జన్యాలను తక్షణమే ఆపాలని తెలంగాణ గౌడసంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈమేరకు శనివారం బేగంపేట్‌లోని పర్యాటక భవన్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్ అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించింది. దీనికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారు. ఈసందర్భంగా లక్ష్మణ్‌రావుగౌడ్ మాట్లాడుతూ గౌడకులస్తుల కులవృత్తి అయిన కల్లుగీతవృత్తిపై లిక్కర్‌మాఫియాతో కుమ్మకైన కొందరు అధికారులు తీవ్రంగా వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు రాక ఇతర అవకాశాలు లేక కులవృత్తిపై ఆధారపడ్డ గౌడ సామాజికవర్గం పట్ల కక్ష సాధింపు చర్యలు ఏమిటని ప్రశ్నించారు.

## పెంచిన టెట్ ఫీజును తగ్గించాలి

### రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్న నిరుద్యోగులు

### మే 20 నుంచి జూన్ 3 వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు

### సిఎం రేవంత్‌కు లేఖ రాసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)-2024కి సంబంధించిన సమగ్ర నోటిఫికేషన్‌ను విద్యాశాఖ శుక్రవారం రాత్రి విడుదల చేసిన సంగతి తెలిసిందే. పరీక్ష ఫీజును గతం కంటే భారీగా పెంచింది. గతంలో ఒక్కో పేపర్‌కి రూ.200 ఉండగా.. రెండు పేర్లు రాస్తే రూ.400 ఫీజు ఉండేది. అదే 2023లో జరిగిన టెట్‌కి ఎన్ని పేపర్లు రాసినా రూ.300 ఫీజు మాత్రమే ఉండేది. కాగా ఇప్పుడు ఏకంగా ఈ ఫీజును ఒక్క పేపర్‌కు రూ.1000కి పెంచారు. రెండు పేపర్లు రాస్తే రూ.2వేలు చెల్లించాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. దీంతో రాష్ట్రంలోని నిరుద్యోగులు రోడ్డెక్కి ఆందోళనకు దిగారు. పెంచిన ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నందున ఎక్కువ ఖర్చు అవుతుందన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఫీజును పెంచినట్టు తెలుస్తోంది. టెట్ పరీక్షకి సంబంధించిన సమగ్ర నోటిఫికేషన్‌ను జారీ చేశారు. ఇన్ సర్వీసర్ ఉపాధ్యాయులు కూడా టెట్ పరీక్ష రాసుకోవడానికి అర్హులని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. పరీక్షను మే 20 నుంచి జూన్ 3వ తేది వరకూ కంప్యూటర్ బేస్డ్ పద్ధతిలో నిర్వహించనున్నారు. దరఖాస్తులను ఈ నెల 27 నుంచి నుంచి ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. టెట్ దరఖాస్తు ఫీజును తగ్గించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శనివారం లేఖ రాశారు. గతంలో ఒక్కో పేపర్‌కి రూ.200 ఉండగా.. రెండు పేర్లు రాస్తే రూ.300 ఫీజు ఉండేదని లేఖలో పేర్కొన్నారు. ఇప్పుడు ఈ ఫీజును ఒక్క పేపంకు రూ.1000కి పెంచారని.. రెండు పేపర్లు రాస్తే రూ.2వేలు చెల్లించాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారని దీంతో టెట్ కోసం దరఖాస్తు చేసుకునే 7లక్షల మంది నిరుద్యోగులకు ఆర్థిక భారం కానుందన్నారు.

# 'రేవంత్‌రెడ్డి..! నీ స్థాయిని నీవే తగ్గించుకుంటున్నావ్'

### మావైపు చూడండి సిఎం సారూ : విహెచ్ ఆవేదన

**హైదరాబాద్, మార్చి 23,ప్రభాతవార్త:** 'రేవంత్ రెడ్డి..! బిఆర్ఎస్ నేతల ఇళ్లకు వెళ్లి నీ స్థాయిని నీవే తగ్గించుకుంటున్నావ్, బిఆర్ఎస్ నాయకుల ఆగడాలు చూసి కాంగ్రెస్‌ను తెలంగాణ ప్రజలు గెలిపించుకంటే ఇప్పుడు అలాంటి దోపిడీ దారులను భూకబ్జా దారులను ఎలా పార్టీలోకి తీసుకుంటావని పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ నేతలను, కార్యకర్తలను కాంగ్రెస్‌పార్టీలోకి తీసుకొని పదేళ్ల బిఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు అన్యాయం, అవమానం చేయడం తగదని తీవ్రఅసహనం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఇలాంటి నాయకుల ఇంటికి వెళ్లి మరీ ఆహ్వానించడం ఆయన స్థాయికి కూడా తగదని అభిప్రాయపడ్డారు. బిఆర్ఎస్ హాయంలో అక్రమంగా డబ్బులు సంపాదించి ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉందని చెప్పి గాంధీభవన్‌వైపు వస్తున్నారని ప్రజల్లో బలంలేని ఈ నేతలు ఏదీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే అటువైపు పోతారని ఇలాంటి వాళ్లను ప్రోత్సహించి అసలైనా కాంగ్రేసు గాంధేయ వాదులను తిరస్కరించకండని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఇదే నాయకులు కాంగ్రెస్ కేడర్‌పై దాడులు చేశారని, పోలీసు కేసులు పెట్టారని ఇప్పటికి తప్పుడు కేసులకు కోర్టుల చుట్టుతిరగాల్సి వస్తుందని ఆయన తెలిపారు. మా కాంగ్రెస్‌వాళ్లపైన వున్న కేసులు తీసేయండి ఎన్నిరోజులు కోర్టుల చుట్టూ తిరుగాలి అని ఆయన ప్రశ్నించారు. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతున్నది. బిఆర్ఎస్ పీడ పోయిందన్న సిఎం ఇప్పుడు వాళ్లు కాంగ్రెస్‌లోకి చేరుతుంటే ఏం మాట్లాడతలేడు మేం కలిసి చెప్పుదామంటే టైమ్ ఇస్తలేరు అని వి.హనుమంతరావు కీలక వ్యాఖ్య చేశారు. 'మేము గత పదేళ్లలో ఏం ఎక్కడికి వెళ్లి మా కాంగ్రెసోళ్లపై బిఆర్ఎస్ ప్రభుత్వంలో వాళ్లు కేసులు పెట్టారు. అలాంటి వాళ్లను పార్టీలో చేర్చుకోవడం తగదని మఖ్యమంత్రికి విన్నవించాలని చూసాను. జర మా వైపు చూడండి, రేవంత్‌రెడ్డి పెద్ద లీడర్ అయిండు.. నాలుగేళ్లలో ముఖ్యమంత్రి అయింది ఒక్కడివే అని చరిత్ర గుర్తుచేశారు. ఇరవై యేళ్లున్నా ముఖ్యమంత్రి కాలేదు. పార్టీని బలోపేతం చేసి అసెంబ్లీ ఎన్నికలలో గెలిపించావు' అని రేవంత్‌పై ప్రశంసల జల్లు కూడా కురిపించారు. బిఆర్ఎస్ నాయకుల రాకతో కార్యకర్తలు బాధపడుతు న్నారని, అది ముఖ్యమంత్రి గమనించాలని హనుమంతరావు విన్నవించుకున్నారు. భువనగిరి సీటు రాజగోపాల్‌రెడ్డి సతీమణికి కావాలని కోరుకుంటున్నారు కానీ బిసి బిడ్డకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారని అలా ఉండాలని కోరా రు.'బయట పైసలు సంపదించినోళ్లు మన దాంట్లోకి వస్తున్నారు.. ఎందుకో అర్థం చేసుకో వా లని కోరారు. ఒక్కసైడ్ మాత్రమే వినకు రెండో సైడ్ కూడా విను సిఎం' అని ఆయన హితవు చెప్పారు. అందరికి న్యాయం జరగాలని చెప్పారు. నేను మీకు వ్యతిరేకం కాదు ఎవరికి అన్యాయం జరగొద్దనేది నా ఆవేదన అని విహెచ్ అన్నారు.



శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతున్న విహెచ్

## నాన్ స్టాప్ ఎంటర్‌టైనర్: దిల్ రాజు

శ్రీ హీరో విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ, శ్రీహర్ష కొనగంటి దర్శకత్వం వహించిన చిత్రం ఓం భీమ్ బుష్... వి.సెల్యులాయిడ్, సునీల్ బలుసు కలిసి నిర్మించారు.. యూవీ క్రియేషన్స్ సమర్పించింది.. మార్చి 22న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ప్రేక్షకులను అలరించింది.. బ్లాక్ బస్టర్‌విజయం అందుకుంది.. ఈ నేపథ్యంలో యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, ప్రముఖ దర్శకుడు మారుతి ఈ వేడుకలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. యంగ్ డైరెక్టర్ రామ్ అబ్బరాజు, హాసిత్ గోలి, పవన్ సాదినేని



తదితరులు పాల్గొన్నారు. దిల్ రాజు మాట్లాడుతూ, ప్రీమియర్‌ను చూశానని, థియేటర్ అంతా అద్భుతంగా ఎంజాయ్ చేశారన్నారు. నటీనటులు చాలా గొప్పగా నటించారని అన్నారు.. దర్శకుడు అద్భుతంగా కథ రాసుకుంటే, ఈ ముగ్గురు ఇంకా అద్భుతంగా నటించారని అన్నారు. తప్పకుండా థియేటర్లలో చూడాల్సిన సినిమా అన్నారు. కార్యక్రమంలో హీరో శ్రీవిష్ణు మాట్లాడుతూ ఈచిత్రం మంచి చిత్రంగా నిలిచిపోతుందని, మంచి విజయంతో దూసుకుపోతోందని తెలిపారు. రాహుల్ రామకృష్ణ, దర్శకుడు శ్రీ హర్ష కొనగంటి, నిర్మాత ఎస్కేఎన్, దర్శకుడు రామ్ అబ్బరాజు, దర్శకుడు హాసిత్ గోలి, దర్శకుడు పవన్ సాదినేని, దర్శకుడు హుస్సేన్ తదితరులు మాట్లాడారు.

## అలరించిన సునీత సంగీత విభావరి



మెలోడీస్ క్వీన్.. సునీత ఉపద్రష్ట తన గాత్ర మాధుర్యంతో సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచారు.. మాదాపూర్ శిల్పకళా వేదికలో ఎస్‌విఎం గ్రాండ్, టెంపుల్ బెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రముఖ సింగర్ సునీత సంగీత విభావరి ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగింది.. సంగీత ప్రపంచంలో తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకున్న సంగీత ప్రియుల్ని అలరించింది.. తెలుగు, హిందీ, తమిళ భాషల్లో ఉత్తమ మెలొడియస్‌ను ఆలపిస్తూ సందర్శకులను ఆకట్టు



కుంది.. కార్యక్రమంలో మీడియా రామ్, కోన వెంకట్, మణిశర్మ, దిల్‌రాజు ఫ్యామిలీ, దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, ఇతర సినీ ,మరికొంతమంది సినీ ప్రముఖులు పాల్గొన్నారు,.

## తెలుగు సినిమా 90 ఏళ్ల చరిత్ర ..

తెలుగు సినిమా పరిశ్రమ 90 ఏళ్లు పూర్తి చేసుకుంది.. గతంలో వజ్రోత్సవం చేసినట్టు ఈసారి నవతిహే ఉత్సవం చేయబోతున్నారు. త్వరలో మలేషియాలో నవతిహి పేరిట చేయబోయే ఈ చారిత్రక ఈవెంట్ గురించి తెలియజేయటానికి శనివారం పార్క్‌హయత్‌లో మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణు మంచు ఆధ్వరనయంలో మీడియాతో మాట్లాడారు. అనంతరం



ఆయన మాట్లాడారు.. మలేసియా నుంచి ఇక్కడికి వచ్చిన కమల్‌నాద్, పర్యాటక శాఖకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మలేసియా లోకల్ ఈవెంట్ ఆర్గనైజింగ్ రాష్ట్ర ఆర్గనైజర్ ఎంసి ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎడ్విన్ ఆనందరాజ్ తదితరులు మాట్లాడారు.

## సహజ నటుడిపై శ్రియా శరణ్ కామెంట్స్

నెపోటిజం ముసుగు వెనుక, చివరికి ప్రతి బయటి వ్యక్తి అంతర్గత వ్యకినగా మారాలని కోరుకుంటాడు.. ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్స్, డిస్నీప్లస్ హాట్‌స్టార్ నుంచి కొత్త సిరీస్ షోటైమ్.. అధికారికంగా ప్రారంభించారు. శ్రియాశరణ్‌ప, విశాల్ వశిష్ట, నీరజ్ మాధవ్, విజయ్ రాజ్, నసీరుద్దీన్‌షా నటిస్తున్నారు.. మహిమా మక్వానా దర్శకత్వం వహిస్తున్నారు.. సుమిత్ రాయ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈసందర్భగా నటి శ్రియ మాట్లాడారు. రాజీవ్ చాలా మంచివాడు..



ఇంకా చాలా దయగలవాడని అన్నారు. అతను మీరు అంతులేని సంభాషణలు చేయగల వ్యక్తి అన్నారు. అయినప్పటికీ అతని అంతర్గ ఆలోచనలు మిస్టరీగా ఉంటాయని తెలిపారు.. అన్నీ ఉన్నప్పటికీ తను చాలా సరళంగా , నిరాడంబరంగా ఉంటారన్నారు. ఆయనచాలా కఠినమైన ఆహారనియమాలు అనుకరిస్తాడని తెలిపారు.. ఆశ్చర్యకరగా గంభీరంగా కన్పించినప్పటికీ అతను సంతోషకరమైనదిగా ఉంటాడని తెలిపారు.. ఆయన ఎలాంటి పరిస్థితినైనా మరింత ఉల్లాసంగా ఉండేలా చేయగలడు అన్నారు.. ఆయన తన అంతర్గత యవ్వనాన్ని కోల్పోలేదని అన్నారు.

==============

# యువ ప్రతిభను ప్రోత్సహించే సౌత్‌ఇండియా ఫిల్మ్‌ఫెస్టివల్: చిరంజీవి

ఆహా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్వహించిన సౌత్ ఇండియా ఫిల్మ్‌ఫెస్టివల్ ఇనాగరల్ ఎడిషన్ సినిమాటోగ్రఫీ , ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆహా కో ఫౌండర్ అల్లు అరవింద్, మై హోమ్ కన్‌స్ట్రక్షన్స్ అండ్ మేరు స్కూల్స్ డైరెక్టర్ మేఘన జూపల్లి, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టీజీ





విశ్వప్రసాద్ , అజిత్ ఠాకూర్, ఆహా సిఇఒ రవికాంత్ సబ్నవిస్, డైరెక్టర్ వంశీ పైడిపల్లి వంటి ప్రముఖులచే జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో వైభవంగా ప్రారంభమైంది.. ఇది చారిత్రాత్మక ఘట్టా నికి, ప్రాంతీయ కథా,కథనాలు, సినిమాను సెలబ్రేట్ చేసుకునే అద్భుత వేడుకకు నాంది పలికింది.. ఆకట్టుకునే సంభాషణలు, ప్యానల్ చర్చలతోవేడుక సాగింది. ప్రముఖ సినీ విమర్శకుడు , పాత్రికేయుడు మయాంక్ శేఖర్, లెజండరీ అల్లు అరవింద్, తెలుగు సినిమాకు సంబంధించిన సంభాషలు జరిపారు.. కాగా కల్కి ప్రయాణాన్ని ఆవిష్కరిస్తూ స్వప్న దత్‌తో, ప్రముఖ ఫిల్మ్ క్రిటిక్ తరుణ్ ఆదర్శ్ నేతృత్వంలో సాగిన ఫైర్‌సైడ్ చాట్ హైలెట్‌గా నిలిచింది..సాయంత్రం ఈ వేడుక మరింత ఆకర్షణీయంగా సాగింది.. దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులచే స్టార్‌స్టడెడ్ రెడ్ కార్పెట్ ఈవెంట్ నిర్వహించారు. పద్మవిభూషణ్‌మెగాస్టార్ చిరంజీవి ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మురళీమోహన్ చిరంజీవిని సత్కరించారు.. దర్శకుడు బాబీ, హీరోసందీప్ కిషన్, దామోదర్ ప్రసాద్,తమ్మారెడ్డి భరధ్వాజ పాల్గొన్నారు. లక్ష్మీ మంచు, నవదీప్ అద్భుతంగా హోస్ట్ చేశారు.. తర్వాత ఈవెంట్‌లో మూడు విభాగాల్లో విజేతలను ప్రకటించారు... జనవరి 1 2020 మధ్య నిర్మించిన షార్ట్‌ఫిల్మ్ , స్ప్రెట్ షార్ట్‌ఫిల్మ్, మ్యూజిక్ వీడియోలు, ఈ కేటగిరీలో ఉన్నాయి, మెగాస్టార్‌కి తేజ సజ్జ ఇచ్చి న ట్రిబ్యూట్ సాయంత్రం హైలెట్‌లలో ఒకటిగా నిలిచింది. అతని అసాధారణ డ్యాన్స్ పెర్ఫామెన్స్ ప్రేక్షకులను అలరించింది.. చిరంజీవి మాట్లాడుతూ, ఆహా నిర్వహించిన కార్యక్రమానికి రావటం ఆనందంగా ఉందని అన్నారు. నాకు పద్మవిభూషణ్ అవార్డు వచ్చిన ఉదయాన్నే మా ఇంటికి వచ్చిపుష్పగుచ్ఛం ఇచ్చి చాలా ఆనందం పొందిన వ్యక్తి మురళీమోహన్‌గారని అన్నారు.. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని ఆహాను ప్రశంసించారు. కార్యక్రమంలో ఆహా కోఫౌండర్, నిర్మాత అల్లు అరవింద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాత టీజీ విశ్వప్రసాద్, ఆహా సిఇఒ రవికాంత్ సబ్నవిస్ తదితరులు మాట్లాడారు.



## యువత గుండెల్లో గుబులు

సమంత రూత్ ప్రభు...ఇండస్ట్రీలో పరిచయం అక్కర్లేని స్టార్ హీరోయిన్...గ్రేట్ కంబ్యాక్ కోసం ట్రై చేస్తోందన్పిస్తోంది.. సిటాడెల్ ప్రమోషన్స్‌లో ప్రస్తుతం బిజీగాఉంది.. వరుణ్‌ధావన్‌తో కలిసి ఆమె తన రెండో వెబ్‌సిరీస్ ప్రచారంలోపాల్గొంటోంది.. అదేసమయంలో పలు ఫొటో షూట్లు చేసి వెబ్ మాధ్యమంలో సంచలనం రేపుతోందీ భామ.. తాజాగా సమంత ఫుల్ బ్లాక్‌డ్రెస్‌లో మైరమంపించింది.. అందాలను ఆరబోస్తూ ఇచ్చిన ఈ ఫొటో షూట్ యువత గుండెల్లో గుబులు రేపుతోంది.. అంతేకాదు ఈ ఫొటోలకు‘డిస్నీ యువరాణిగా విఫలమైంది.. ఇనేను ఇపుడు డ్రాగన్‌ని.. అంటూ కన్నుగీటుతున్న ఫొటోగ్రాఫన్ అమ్మడు షేర్‌చేయటం అదికాస్తా వైరల్‌అయి కూర్చుంది.

## ‘భరతనాట్యం’ హిట్ కళ కన్పిస్తోంది

సూర్యతేజ, ఏలే డెబ్యూమూవీ భరతనాట్యం.. దొరసాని ఫేమ్ కేవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు. పిఆర్ ఫిలింస్ పతాకంపై పాయల్ సరాఫ్ నిర్మించారు.. మీనాక్షి గోస్వామి హీరోయిన్‌గా నటించింది.. వేసవి కానుకగా ఈచిత్రం ఏప్రిల్ 5న విడుదల కానుంది.ప్రమోషన్స్‌ను



మేకర్స్ ముమ్మరం చేవారు. తాజాగా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత కోన వెంకట్, హీరోసూర్యతేజ, దర్శకుడు కేవీఆర్ మహేంద్ర, హీరోయిన్ మీనాక్షి గోస్వామి తదితరులు మాట్లాడారు.

## భావితరాల భవిష్యత్ కోసమే తీసిన సినిమా

బాబీ సింహా, వేదిక, అనుష్క త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే నటించిన చిత్రం రజాకారం.. సమర్‌వీర్ క్రియేషన్స్‌లో యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణరెడ్డి నిర్మించారు. మార్చి15న విడుదలైన హిట్ అందుకుంది. ఈసందర్భంగా సక్సెస్‌మీట్ నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్ మాట్లాడారు.. తెలంగాణలోని మార్మూల ప్రాంతాలకు వెళ్లేవాడినని, వాళ్ల అనుభవాలను వినేవాడిని అని అన్నారు. నిజామాబాద్‌లో ఖిల్లాకు వెళ్లానని, అక్కడ దాశరధిగారు రాసిన నా తెలంగాణ కోటి రతనాల వీణ రాశాని గుర్తుకొచ్చిందన్నారు.. వాటి ఇన్‌స్పిరేషన్‌తో రాజన్న సినిమా చేశానని తెలిపారు. దాంట్లో



రజాకర్ల గురించి టచ్ చేసినట్టు తెలిపారు.. దాన్ని పూర్తిగా ఎవరైనా తీస్తేబాగుంటుందని అనుకున్నానని తెలిపారు.. దాన్ని గూడూరు నారాయణరెడ్డిగారుచేశారని అన్నారు. ఇదొక మంచి చిత్రమని అన్నారు. నిర్మాత నారాయణరెడ్డి మాట్లాడుతూ,, భావితరాల భవిష్యత్ కోసమే ఈచిత్రాన్నితీయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో శ్రవణ్, మహేష్ ఆచంట, ఇంద్రజ, యాటా సత్యనారాయణ, తదితరులు మాట్లాడారు.

తెలుగునాట యువతలో కల్ట్ ఫాలోయింగ్ అందుకున్న సినిమాల్లో డీజె టిల్లు ఒకటి.. టిల్లుగా స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ పంచిన వినోదాన్ని ప్రేక్షకులు అంత తేలికగా మర్చిపోలేదరు. టిల్లు మాటలు, చేష్టలు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్నాయి.. ఇపుడు

## అందరినీ మెప్పించే చిత్రం



డీజె టిల్లు చిత్రానికి సీక్వెల్‌గా టిల్లు స్క్వేర్ వస్తోంది. అనుపరమ పరమేశ్వరన్ హీరోయిన్.. మల్లిక్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు .సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.. మార్చి 29 ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో దర్శకుడు మలిక్ రామ్ మీడియాతో మాట్లాడారు.

**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

సిద్దుతో నాకు ఎప్పటి నుంచో పరిచయం ఉంది.. దాదాపు ఇద్దరం ఒకేసారి జర్నీ మొదలుపెట్టాం... మేమిద్దరం కలిసి సినిమా చేయాలని అనుకుం టున్నాం.. నా మొదట సినిమా నరుడా డోనరుడా.. ఆ తర్వాత అద్భుతం అనేసినిమా చేశాను.. మధ్యలో పెళ్లిగోల అనే వెబ్‌సిరీస్ చేశాను.. అది నాకు పెద్ద హిట్ అయ్యింది... డీజే టిల్లు, అద్భుతం సినిమాలు ఇంచుమించు ఒకేసమయంలో వచ్చాయి.. నాగవంశీ గారు టిల్లు స్క్వేర్ చేస్తే బాగుంటుందని చెప్పారు..

**సీక్వెల్ అంగీకరించే ముందు ఆలోచించారా?**

అద్భుతం సినిమాకు కూడ కథ నాది కాదు.. ప్రశాంత్ వర్మ ఇచ్చిన కథను నేను దర్శకత్వం వహించాను..నరుడా డోనరుడా.. కూడ రీమేక్.. నాకు ఆ కథబాగా నచ్చి చేశాను.. నేను కథలు రాయగలను.. అలాగే ఇతరులు రాసిన కథలను తెరకెక్కించి వాటికి న్యాయం చేయగలను.. అలాగే సిద్ధుకి పేరు వస్తుందంటే నాకు ఆనందమే..

**ఈచిత్రంలో సిద్ధు ప్రమేయం ఎంతవరకు ఉంది?**

బయట ఏవోకొన్ని కథనాలు వస్తుంటాయి.. కానీ వాటిలో వాస్తవం లేదు.. సిద్ధు ఒక రచయితగా, నటుడిగా ఎంతవరకు ఇన్వాల్వ్ అవ్వాలో.. అంతవరకే ఉంటాడు.. దర్శకుడికి ఇవ్వాల్సిన స్వేచ్ఛను దర్శకుడికి ఇస్తాడు.. ఎలా చేస్తే బాగుంటుందనేది ఇద్దరం చర్చించుకుని చేశాం.. కథ చర్చల సమయంలో ఒక రచయితగా వ్యవహరిస్తాడు.. చిత్రీకరణ సమయంలో ఒక నటుడిగా ఏం చేయాలో అదిచేస్తాడు.. ఈసినిమా కోసం సిద్ధుతోకలిసి రెండేళ్లు ట్రావెల్ చేశా.. ఇద్దరం కలిసి సమన్వయంతో ఈసినిమా చేశాం.

**ఈ చిత్రం ఎలా ఉంటుంది?**

డీజే టిల్లు, టిల్లు స్క్వేర్‌కి వత్యాసం ఉంటుంది.. డీజీ టిల్లు డెడ్‌బాడీ నేపత్యంలో సాగే బ్లాక్ కామెడీ... కానీ టిల్లు స్క్వేర్ అలా ఉండదు.. ఒక కమర్షియల్ సినిమాలా ఉంటుంది.. టిల్లు పాత్ర తీరు అలాగే ఉంటుంది.. రాధిక పాత్ర ప్రస్తావన ఉంటుంది.. మొదటి భాగాన్ని ముడిపెడుతూ, కొన్ని సీక్వెన్స్ చేయటం జరిగింది. అనుపమ గొప్ప నటి.. ఈసినిమాలో లిల్లీ పాత్ర చాలెంజింగ్ రోల్.. ఆపాత్రకోసం ఎందోపేర్లను పరిశీలించాం.. కానీ అనుపమనే ఛాయిస్‌అనుకున్నాం..

**సితార సంస్థ గురించి:**

బడ్జెట్ గురించిఎపుడూ మాట్లాడరు. కంటెంట్ గురించి, క్వాలిటీ గురించి ఎక్కువ మాట్లాడతారు.. యువ ప్రతిభను ప్రోత్సహించటంలో ముందుంటారు.. సితార బ్యానర్‌లోపనిచేయటం సంతోషంగా ఉంది.

# చిన్న మనసులపై భారం..



పరీక్షలు దగ్గరికొస్తున్నాయి. ఆటలు చాలించు, ఫలానా ప్రశ్నకి సమాధానం చెప్పు, ఎన్నిసార్లు చదివించా? ఇంకా రాలేదా.. ప్రతి ఇంట్లో దాదాపుగా వినిపిస్తున్న మాటలే కదూ! కాస్త పెద్ద పిల్లలు పరీక్షలంటే భయపడతారని తెలుసు. కానీ మనం కంగారుపడి చిన్ని మనసులపైనా భారం పెంచేస్తున్నామని తెలుసా? వాళ్లకేం ఒత్తిడి అని తీసిపారేయక.. కొన్ని జాగ్రత్తలు పాటించమంటున్నారు నిపుణులు.

♦ మూడు, నాలుగు తరగతుల వరకూ పరీక్షలంటే చిన్నారులకు సాధారణ విషయమే! అమ్మో పరీక్షలు, మార్కులు తక్కువొస్తే అప్పుడు చెబుతా' అంటూ మనం కంగారుపడి, భయపెట్టడంతో వాళ్లూ దాన్నో బూచిలా చూడటం మొదలుపెడతారు. ఏడాదంతా చదివింది రివిజన్ చేయించాలన్నది మీ తాపనరతయం. నిజమే కానీ, ఆ చిన్న బుర్రలు ఆ సమాచారం మొత్తం నింపలేక ఎంత కంగారు పడతాయో గమనించారా? తీరా అసలు సమయానికి వచ్చేసరికి పొరపాట్లు చేస్తుంటారు.

♦ మనమేమో సీరియస్‌గా చెబుతుంటామా.. వాళ్లేమా అనాసక్తిగా, అయిష్టంగా రాయడం, చదవడం చేస్తుంటారు. అప్పుడు కోపం నషాళానికి అంటుతుంది కదూ! ఓసారి ఆలోచించండి. ఉదయాన్నే హడావుడిగా స్కూలుకి వెళ్లి. అన్ని గంటలు తరగతుల్లో కూర్చొని వస్తారు. ఇంటికి రాగానే గబగబా స్నానమంటూ బాత్రూమ్‌లోకి తరిమేస్తాం. ఏదో కొద్దిగా తినిపించి వెంటనే పుస్తకాలు పట్టుకోమంటే వాళ్లకి మాత్రం విసుగు రాదా?

♦ నీరసంగా, నిద్రమత్తుతో కనిపించడం లాంటివి కనిపిస్తే సరిగా తినట్లేదు, త్వరగా నిద్రపోవట్లేదు అని అరిచేస్తాం కానీ.. ఆ చిన్ని బుర్రదలు భారం మోయలేకపోతున్నాయి అనడానికి సంకేతాలే. అంతెందుకు, పట్టుమని పదేళ్లు లేని పిల్లలు నిద్ర రావట్లేదంటూ మారాం చేయడం, రాత్రుళ్లు పదే పదే లేవడం, పగలు క్లాసులో పడుకోవడం.. ఒత్తిడి సూచనలే.

♦ తలనొప్పి, కడుపులో నొప్పి అంటే సాకులు చెబుతున్నారని కొట్టిపారేయొద్దు. నేషనల్ హెల్త్ సర్వీస్ ప్రకారం.. పరీక్షల ఒత్తిడి వారి జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుందట. ఫలితమే కడుపుబ్బరం, నొప్పి, అజీర్తి వగైరాలన్నీ, కొందరిలో ఆకలి మందగించడం, వాంతులు, విరోచనాలకీ దారితీస్తుంది. మరేం చేయాలి? అలాగని వదిలేయలేం కదా అంటారా?

**.. ఇలా ప్రయత్నించండి...**

♦. ఆడనివ్వండి.. పరీక్షలయ్యే వరకూ ఆటలు బంద్ అన్న నియమం పెట్టేశారా? ఆటలు దృష్టి మరలుస్తాయి. ఏడాదంతా పడిన కష్టం వృథా అవుతుందే అన్న మీ భయంలో అర్థముంది. కానీ స్కూల్లో టీచర్లు, ఇంటికొచ్చాక మీరూ అదేపనిగా, పరీక్షలంటూ గుర్తుచేస్తూ బలవంతంగా చదివిస్తే వాళ్లకి విసుగే వస్తుంది. కాబట్టి, ఇంటికిరాగానే ఓ గంట ఆడుకోనివ్వండి. మనసు ఉత్తేజితం అవుతుంది. అప్పుడు చదివిందీ వేగంగా గుర్తుంటుంది. అలాగే, ప్రతి 20 నిమిషాలకూ చిన్న విరామాలు ఇవ్వండి. డ్యాన్స్, నచ్చిన బొమ్మ గీయడం, కథ వినిపించడం లాంటివీ చేస్తే.. వాళ్లకీ భారమనిపించదు. 2. ఆ నిబంధనొద్దు.. ఉదయం 6-7 వరకు చదవాలి, సాయంత్రం ఇన్ని గంటలన్న నిబంధనలొద్దు అవీ వారికి భారంగానే తోస్తాయి. బదులుగా వాళ్లకు నచ్చిన సమయాల్లో చదువుకోనివ్వండి ఉత్సాహంగా నేర్చుకుంటారు.

♦ నిద్ర.. చిన్నవాళ్లు కదా! కాస్త ఎక్కువ నిద్రే కావాలి. అప్పుడే హుషారుగా ఉంటారు. చదివిందీ గుర్తుంటుంది. కాబట్టి, 8-9 గంటల నిద్ర తప్పనిసరిగా ఉండేలా చూడండి. ఉదయం లేవగానే కాస్త చల్లగాలికి అలా నాలుగు అడుగులు వేయడమో, రెండు రౌండ్లు సైక్లింగ్ చేసేలానో చూస్తే మంచిది.

♦ ఏం పెడుతున్నారు? తిండి దగ్గర పిల్లలు చేసే మారాం మామూలుగా ఉండదు కదూ! అసలే వేసవి. వీలైనంతవరకూ మాంసాహారం, మసాలాలకూ దూరంగా ఉంచండి. కూరగాయలు, పండ్లను వాళ్లకు నచ్చిన విధంగా భిన్నంగా చేసివ్వండి. కష్టమే అయినా తప్పదు. పోషకాలు అందాలిగా మరి. □

# చెదిరిన రూపురేఖల్ని సరిదిద్దుతూ..

**జీవితంలో దిద్దుబాటు చాలా అవసరం. అక్షరాలను దిద్దుకుంటాం. నడవడిక దిద్దుకుంటాం. మాటను దిద్దుకుంటాం.. చేతను దిద్దుకుంటాం. ఇన్నింటిని దిద్దుకోవడం వచ్చిన వాళ్లం.. చెదిరిన రూపురేఖల్ని దిద్దుకోలేమా? కాంతి రేఖల కొత్త పొద్దుల్ని చూడలేమా? సూర్యుడు కర్కాటకం నుంచి మకరానికి మారినట్లే.. క్లెఫ్ట్ లిప్, క్లెఫ్ట్ పాలేట్‌తో పుట్టిన పిల్లలు కూడా మామూలు పిల్లల్లా బతికి బట్టకట్టాలి కదా!**



అగ్నిప్రమాదానికి గురైన వాళ్ల ముడతలు పడిన చర్మంతో బతుకు సాగించాల్సిన దుస్థితి ఎందుకు? ప్రమాదవశాత్తూ ఎముకలు విరిగి ముఖం రూపురేఖలు మారిపోతే.. ఇక జీవితమంతా అద్దంలో ముఖం చూసుకోవడానికి భయపడాల్సిందేనా? వీటన్నింటికీ వైద్యరంగం పరిష్కరిస్తుంది. అయితే ఆ వైద్యం సామాన్యుడికి అందనంత ఎత్తులో ఉంటుంది. ఖర్చుపరంగా ఆకాశమంత ఎత్తులో ఉన్న వైద్యప్రక్రియను అవనికి దించాలంటే పెద్ద మనసు ఉండాలి. అలాంటి సమష్టి కృషిని సమన్వయం చేస్తున్నారు ఆళ్ల దాక్షాయణి. బాధితుల జీవితాల్లో కాంతిరేఖలను ప్రసరింపచేయడానికి ఏటా జనవరి నెలలో ఫ్రీ మెగా ప్లాస్టిక్ సర్జరీ క్యాంప్ నిర్వహిస్తున్నారు.

ఒకప్పుడు గ్రహణం మొర్రి కేసుల గురించి తరచూ వినేవాళ్లం. కాలక్రమేణా సమాజంలో చైతన్యం పెరిగింది. గర్భస్థ దశలోనే గుర్తించి, పుట్టిన వెంటనే సర్జరీలు చేసి సరి చేసుకునే విధంగా వైద్యరంగం కూడా అభివృద్ధి చెందింది. అయినప్పటికీ మారుమూల గ్రామాల్లో గ్రహణం మొర్రి బాధితులున్నారు. వాళ్లు ప్లాస్టిక్ సర్జరీ చేయించుకునే స్థోమత లేని తల్లిదండ్రులు పిల్లల వైకల్యాన్ని సరిచేయలేకపోతున్నారు.

ఒక బిడ్డ ఆర్థిక కారణాలతో వైకల్యాన్ని భరించాల్సిన దుస్థితి రావడం దారుణమైన విషయం. అలాగే ఇటీవల అగ్ని ప్రమాద బాధితులు, యాసిడ్ దాడి బాధితులు కూడా పెరుగుతున్నారు. వీటికితోడు వాహన ప్రమాదాల కారణంగా వైకల్యాలు కూడా పెరుగుతున్నాయి. ఈ సమస్యల నుంచి ఆర్థిక వెసులుబాటు ఉన్న వాళ్లు బయటపడగలుగుతున్నారు. ఖరీదైన వైద్యం చేయించుకోలేని వాళ్లు బాధితులుగా మిగిలిపోతున్నారు. అలాంటి వాళ్ల కోసం ఫ్రీ మెగా ప్లాస్టిక్ సర్జరీ క్యాంప్ బాధ్యత చేపట్టాం. నిజానికి ఈ సర్వీస్ మొదలై ఇరవై ఏళ్లు దాటింది.

**వైద్యుల చొరవ ...** రెండువేల సంవత్సరంలో మొదలైన ఈ కార్యక్రమం కోవిడ్ రెండేళ్లు మినహా ఏటా జరుగుతోంది. డాక్టర్ భవానీ ప్రసాద్ అనస్థీషియనిస్ట్, డాక్టర్ సుదర్శన్ రెడ్డి ప్లాస్టిక్ సర్జన్. వీళ్ల ఆలోచనతోనే ఈ సర్వీస్ మొదలైంది. మొదటి ఏడాది హైదరాబాద్‌లోని మహావీర్, మెడ్విన్ హాస్పిటళ్లలో సర్జరీలు నిర్వహించారు. ఆ తర్వాత కిమ్స్, కామినేని హాస్పిటళ్లు సపోర్టు చేశాయి. నార్కెట్ పల్లి, నిజామాబాద్, శ్రీకాకుళంలో క్యాంపులు నిర్వహించారు. గత ఏడాది హైదరాబాద్, సీతారామ్‌బాగ్‌లో డాక్టర్ ఈశ్వర్ చందర్ చారిటబుల్ హాస్పిటల్‌ను వేదిక చేసుకున్నాం. ఇందుకోసం హాస్పిటల్ వాళ్లు రెండు ఆపరేషన్ థియేటర్‌లతో హాస్పిటల్ సిద్ధం చేశారు.

యూఎస్‌లో స్థిరపడిన ఈ డాక్టర్లు ఏటా 45 రోజులు ఇండియాలో ఉండేటట్లు ప్లాన్ చేసుకున్నారు. అందులో కొంత సమయం ఈ సర్వీస్‌కి కేటాయిస్తున్నారు. యూఎస్‌లోని మెర్సీ మిషన్ వేదికగా వారందిస్తున్న సర్వీస్‌కి హైదరాబాద్‌లో లయన్స్ క్లబ్-గ్రీన్‌ల్యాండ్స్ సహకారం అందిస్తోంది. రెండేళ్లుగా మా రాంకీ ఫౌండేషన్ కూడా బాధ్యతలు తీసుకుంది. ఇందుకోసం ఫౌండేషన్ ట్రస్టీగా నేను బోర్డు మెంబర్స్ నుంచి అనుమతి తీసుకుని ఈ కార్యక్రమాలను చేపట్టాను. ఈ ఏడాది ఇప్పటివరకు నమోదైన వాళ్లలో రాయలసీమ జిల్లాలు, నల్గొండ జిల్లా వాళ్లు ఎక్కువగా ఉన్నారు. మా ఈ సర్వీస్‌కి ప్రాంత, భాష, ఆర్థికపరమైన ఆంక్షలు ఏమీ లేవు. పేరు నమోదు చేసుకుని వచ్చి వైద్యం చేయించుకోవడమే.

**.. ఇది సమష్టి దిద్దుబాటు ..** ఈ సర్వీస్ కోసం ఇద్దరు డాక్టర్లు అమెరికా నుంచి వస్తారు. మరికొంతమంది డాక్టర్లు, ఇతర వైద్యసిబ్బంది మొత్తం ముప్పైముంది స్థానికులు ఈ సర్వీస్‌లో పాల్గొంటారు. ఈ హెల్త్‌సర్వీస్‌ను రెండు దశాబ్దాలుగా విజయవంతంగా నిర్వహించడంలో పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మధుకర్ స్వామి, లయన్స్ క్లబ్ విద్యాభూషణ్ సేవలు విశేషమైనవి. క్లెఫ్ట్ లిప్, క్లెఫ్ట్ పాలెట్, కాలి ముడుచుకుపోయిన చర్మం, జన్యుపరమైన వైకల్యాలను సరిచేయడం, ప్రమాదవశాతూనత దవడ, ముక్కు, కాళ్లు, చేనతులు విరిగిపోవడం వంటి సమస్యల్లో ప్లాస్టిక్ సర్జరీ ద్వారా సరిదిద్దగలిగిన అన్ని సమస్యలకూ వైద్యం అందిస్తున్నాం. కాస్మటిక్ సర్జరీలు ఈ కాస్మటిక్ సర్జరీలు ఈ క్యాంప్‌లో చేపట్టడం లేదు. మా సర్వీస్ గురించి వాల్‌పోస్టర్‌లు, బ్యానర్‌లతో జిల్లాల్లో ప్రచారం కల్పించాం. వీలైనంత ఎక్కువమంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనేది నా ఆకాంక్ష అన్నారు దాక్షాయణి.. □

**చెలి చిట్కా**

**అరటి కాయను ముక్కలుగా కోసేటప్పుడు తోలుతీసిన అరటికాయలను మజ్జిక కలిపిన నీళ్లలోముంచండి. ఆ తర్వాత కోస్తే ముక్కలు నల్లబడవు**

# పోషకాల చిక్కీచక్కలు

బయట దొరికే ప్యాకెట్ ఫుడ్‌కి ప్రత్యామ్నాయంగా పిల్లలకో చిరుతిండి కావాలి. ఆఫీసులో సాయంత్రం తినడానికి పోషకాలు నిండిన ఓ స్నాక్ కావాలి. వ్యాధి నిరోధక శక్తిని పెంచే సూపర్‌ఫుడ్ కావాలి. వీటన్నింటికీ ఒకటే సమాధానం.. చిక్కీ! చిరుధాన్యాలు, డ్రైనట్స్.. వేసి చేసిన వీటిని మీరూ ప్రయత్నించండి..!

## చిరు ధాన్యాలతో..

**కావాల్సినవి :** బెల్లం తురుము-కప్పు, ఊదలు-పావు కప్పు, కొర్రలు-పావు కప్పు, అవిసె గింజలు - చెంచా, బాదం పప్పులు, చెంచా, తెల్ల నువ్వులు-చెంచా, గుమ్మడి గింజలు-చెంచా నెయ్యి-రెండు చెంచాలు, యాలకుల పొడి పావుచెంచా.



**తయారీ :** ఒకపాన్‌లో ఊదలు, కొర్రలని విడివిడిగా డ్రైరోస్ట్ చేసి పక్కన పెట్టుకోవాలి. తర్వాత అవిసెగింజలు, బాదంపప్పులు, నువ్వులను కూడా వేర్వేరుగా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు పాన్‌లో బెల్లం తురుము వేసి అందులో చెంచా నెయ్యి.. రెండు మూడు చెంచాల నీళ్లు వేసి ఐదారునిమిషాలు బెల్లాన్నిన కరిగించుకోవాలి. బెల్లం చిక్కీ చేయడానికి వీలుగా మారిన తర్వాత అందులో వేయించి పెట్టుకున్న చిరుధాన్యాలు, పప్పులని కూడా వేసి బాగా కలపాలి. వెంటనే నెయ్యిరాసిన పళ్లెంలోకి తీసుకుని ముక్కలుగా కోసుకోవాలి. పోషకభరతమైన చిరుధాన్యాల చిక్కీ సిద్ధం.

## స్ట్రాబెర్రీలతో...

**కావాల్సినవి :** జీడిపప్పులు, బాదం పప్పులు కలిపి-అరకప్పు, బెల్లం-200 గ్రా, నెయ్యి-రెండు చెంచాలు, స్ట్రాబెర్రీ గుజ్జు - పావుకప్పు, ఎరుపురంగుఫుడ్ కలర్- నాలుగు చుక్కలు.



**తయారీ :** జీడిపప్పులు, బాదంపప్పులని చిన్నపలుకులుగా తరిగి పెట్టుకోవాలి. పాన్‌లో చెంచా నెయ్యివేసి వేడిచేసుకుని అందులో బెల్లం వేసి అది పాన్‌కి అంటకుండా గరిటతో తిప్పుకుంటూ ఉండాలి. ఇందులోనే ఫుడ్ కలర్ కూడా వేసుకుని అది పూర్తిగా కలిసి బెల్లం మొత్తం కరిగిన తర్వాత గ్యాస్ కట్టేయాలి. ఇప్పుడు స్ట్రాబెర్రీ గుజ్జు, తరిగిన డ్రైనట్స్ ముక్కలు వేసి బాగా కలుపుకోవాలి. ఒక పళ్లెం తీసుకుని దానికి నెయ్యి రాసి అందులో ఈ మిశ్రమాన్ని పోసి సమంగా కావాలనుకున్న మందంలో చపాతీల కర్రతో ఒత్తుకోవాలి. వేడిగా ఉండగానే ముక్కలుగా కోసుకుని డబ్బాలో దాచుకోవచ్చు. పోషకాలు అందించే చక్కని స్నాక్ ఇది.

## కొర్రల చిక్కీలు...



**కావల్సినవి :** కొర్రలు-కప్పు, తాటిబెల్లం-కప్పు, యాలకులపొడి-చిటికెడు, నెయ్యి-చెంచా, వేయించిన పల్లీలు చెంచాన్నర.

**తయారీ :** ఒక పాత్రలో కొర్రలని దోరగా డ్రైరోస్ట్ చేసి పక్కన పెట్టుకోవాలి. మరొక మందపాటి పాత్రలో తాటిబెల్లాన్ని వేసి కరిగించుకోవాలి. అది పూర్తి కరిగిన తర్వాత అందులో కొర్రలు, పల్లీలు వేసి పూర్తిగా కలిపిన తర్వాత గ్యాస్ కట్టేయాలి. ఈ మిశ్రమాన్ని నెయ్యిరాసిన వెడల్పాటి పాత్రలోకి తీసుకుని అందులో సమంగా పరుచుకోవాలి. నెయ్యిరాసిన చాకుతో సమానంగా కోసుకుంటే కొర్రల చిక్కీ సిద్ధం.

## మరమరాలతో..

**కావాల్సినవి :** మరమరాలు-కప్పు, బెల్లం-కప్పులో మూడోవంతు, నువ్వులు-పావుకప్పు, యాలకులపొడి-చిటికెడు, నెయ్యి-తగినంత.



**తయారీ :** వెడల్పాటి పళ్లానికి నెయ్యిరాసి సిద్ధంగా ఉంచుకోవాలి. అడుగు మందంగా ఉండే కడాయిలో నువ్వులని దోరగా వేయించి పక్కన పెట్టుకవోఆలి. మరమరాలు మెత్తబడితే మరోసారి వేయించి సిద్ధంగా ఉంచుకోవాలి. ఇప్పుడు ఒక మందపాటి పాత్రలో బెల్లాన్ని కరిగించుకోవాలి. ఈ పాకాన్ని నీటిలో వేస్తే కరిగిపోకూడదు. ఉండలా అయితే అది చిక్కీకి వీలుగా ఉన్నట్టు లెక్క ఇందులో మరమరాలు, నువ్వులు, యాలకుల పొడి వేసుకుని కలుపుకోవాలి. ఒక్కసారి మరమరాలు వేసిన తర్వాత ఆ మిశ్రమం వేగంగా గట్టిపడుతుంది. అందుకే దీన్ని చకచకా నెయ్యి రాసి సిద్ధంగా ఉంచుకున్న పళ్లెంలోకి తీసుకుని ముక్కలుగా చేసిచల్లారిన తర్వాత దాచిపెట్టుకోవాలి.

## డ్రైనట్ చిక్కీ...

**కావాల్సినవి :** బాదం-ముప్పావు కప్పు, జీడిపప్పు-ముప్పావు కప్పు, పిస్తా పప్పులు-రెండు చెంచాలు, గుమ్మడి గింజలు-రెండు చెంచాలు, నెయ్యి-చెంచా, బెల్లం-కప్పు, నీళ్లు-పావుకప్పు, యాలకుపొడి-చిటికెడు.



**తయారీ :** పాన్‌లో బాదం, పిస్తా, జీడిపప్పులు, గుమ్మడి గింజలు వీటన్నింటినీ పదినిమిషాలు దోరగా కరకరలాడేలా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు పాన్‌లో చెంచా నెయ్యి వేసి వేడి చేసుకుని అందులో బెల్లం, పావుకప్పు నీళ్లు పోసి అది కరిగే వరకూ బాగా కలుపుకోవాలి. ఐదారునిమిషాలకల్లా బెల్లం మీకు కావాల్సిన విధంగా తయారవుతుంది. ఈ మిశ్రమాన్ని నీళ్ల గ్లాసులో వేస్తే కరిగిపోకుండా ఉండలా మారితే అది సరైన పాకం కింద లెక్క ఇందులో వేయించిన డ్రైనట్స్, కొద్దిగా యాలకుల పొడి వేసి చకనకగా కలుపుకోవాలి. వేడిగా ఉండగానే ఒక పళ్లానికి నెయ్యి రాసి అందులో ఈ మిశ్రమాన్ని వేయాలి. పైన నెయ్యి రాసిన బటర్‌పేపర్‌ని ఉంచి చపాతీల కర్రతో ఒత్తితే చిక్కీలు సమానంగా వస్తాయి. □

# కళ్ల కింద నల్లటి వలయాలకు ప్యాకులు

**ఒత్తిడి, నిద్రలేమి, హార్మోన్ల అసమతుల్యత కారణంగా కళ్ల కింద నల్లటి వలయాలు ఏర్పడుతుంటాయి. ప్రారంభంలోనే వీటిని గుర్తించి.. తగిన జాగ్రత్తలు తీసుకుంటే మేలు. అందుకు ఉపకరించే ఇంటి చిట్కాలివి.**



1.బంగాళాదుంపలు: వీటిలో చర్మానికి మేలు చేసే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కళ్ల చుట్టూ ఉన్న నలుపును తగ్గిస్తాయి. ఈ దుంపల్ని సన్నని చక్రాల్లా తరిగి కళ్లపై పది నిమిషాలు ఉంచాలి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడిగేయండి. ఇలా రోజూ చేస్తే ఫలితం ఉంటుంది.

2.పుదీనా: ఈ ఆకుల్లో మిథనాల్ ఉంటుంది. దీనికి చర్మాన్ని తాజాగా ఉంచే గుణం ఉంది. అలాగే కళ్లకింద నల్లని వలయాలకూ, ముడతలకూ ఇది చక్కని మందు. గుప్పెడు పుదీనా ఆకులను చూర్ణం చేసి కళ్లకింద పలుచగా రాయాలి. ఐదు నిమిషాలుంచి ఆపై చన్నీళ్లతో శుభ్రం చేసుకుంటే సరి.

3. పసుపు : దీనిలో కర్క్యుమిన్ అనే ప్రత్యేక రసాయనం ఉంటుంది. ఇది చర్మాన్ని కాంతిమంతంగా మెరిసేలా చేస్తుంది. అలానే హైపర్ పిగ్మెంటేషన్ సమస్యను పరిష్కరించి నల్లటి వలయాలను తగ్గిస్తుంది. అరచెంచా పసుపులో సరిపడా బాదం నూనె వేసి పేస్ట్‌లా చేసిరాసుకోవాలి. పావుగంట తర్వాత కడిగేయాలి. ఇలా వారానికి మూడుసార్లు చేస్తూ ఉంటే నల్లటి వలయాలకు చెక్ పెట్టిచ్చు.

4. పాలు మేలు : పాలల్లోని లాక్టిక్ యాసిడ్ చర్మానికి మేలు చేస్తుంది. కంటికింద వలయాలను, ముడతలను మాయం చేస్తుంది. పాలల్లో ముంచిన దూదితో కంటికింద మృదువుగా రుద్దాలి. 15 నిమిషాల తర్వాత నీటితో కడిగేస్తే సరి.

5. ఐప్యాక్ : నల్లటి వలయాలను తగ్గించటంలో ఈ ప్యాక్ బాగా ఉపయోగపడుతుంది. నాలుగు చుక్కల నిమ్మరసం, అరచెంచా కొబ్బరినూనె, చెంచా దోసగుజ్జును తీసుకోండి. వీటిని కలిపి కంటి కింద రాసి.. పది నిమిషాలు మసాజ్ చేయాలి. తర్వాత నీటితో శుభ్రం చేస్తే చాలు. వారానికోసారి చేసినా ఫలితం కనిపిస్తుంది. □

# ప్రభువులో ఆనందం..



'ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి' (ఫిలిప్పీ 4:4), 'అయిననేమి? మిషచేతనేగాని సత్యముచేతనేగాని, యేవిధముచేతనైనను క్రీస్తు ప్రకటింపబడుచున్నాడు. అందుకు నేను సంతోషించుచున్నాను' (ఫిలిప్పీ 1:18), 'నేనానందించి మీయందరితో కూడా సంతోషింతును' (ఫిలిప్పీ 2:17). అపొస్తలుడైన పౌలు బంధిగా ఉన్నాకూడా, క్రీస్తులో ఆనందిస్తూ తన సువార్త పనిని చేశాడు. కష్టాలు, బాధల్లో కూడా పౌలు ప్రభువునందు ఆనందించాడు. మనకైతే కాస్త బాధ, దుఃఖం కలిగితే చాలు, ప్రపంచబాధంతా మనతోనే ఉందనే నిరాశ, నిస్పృహలకు గురై, చర్చికి రావడం కూడా మానేస్తుంటాం. పౌలు, సీలయులు జైల్లో ఉన్నప్పుడు కూడా దేవుడిని స్తుతించారు. అప్పటికే వారికి ఎన్నో గాయాలు అయ్యాయి. ఒకవైపు గాయాల బాధ, మరొకవైపు ఖైదీలుగా బంధించబడి ఉన్నారు. అయినా ఇవేవీ వారి సంతోషాన్ని దొంగలించలేకపోయాయి. అందుకే వారు సంతోషంగా అర్థరాత్రివేళ పాటలు పాడారు. తోటిఖైదీలు వారి పాటల్ని విన్నారు. వారి స్తుతులను బట్టి, దేవుడు ఖైదీల సంకెళ్లను విడిపించి, చెరసాల తలపులను బద్దలు కొట్టాడు. అంతేకాదు భూకంపం వచ్చింది. చెరసాల అధికారి ఈ అద్భుతాలను చూసి, ప్రభువునందు విశ్వాసం ఉంచాడు. తద్వారా అతని ఇంటివారంతా దేవుడిని విశ్వసించారు. చివరికి అతని ఇంట్లోనే ఒక సంఘం ఏర్పడింది. అవును నిజంగా మనం దేవుడిని మనస్ఫూర్తిగా సేవిస్తే, చెప్పలేనంత ఆనందం ఉంటుంది. అలాగని మనకు కష్టాలు, బాధలు లేవని కావు. మనకెన్నో సమస్యలున్నాయి. ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. అనారోగ్య సమస్యలు మనల్ని సతమతం చేస్తుండవచ్చు. కానీ ప్రభువులో ఆనందించేందుకు ఇవేవీ అడ్డుగా నిలబడవు. ఎందుకంటే మనం సేవించేది జీవంగల దేవుడిని. మనకంటూ ఒక నిరీక్షణ ఉంది. ఈ భౌతికమైన దేహం నశిస్తే, మనం నిత్యత్వంలో సదా ప్రభువుతో ఉంటాం. ఆయనను కన్నులారా చూస్తూ, ఆరాధిస్తాం. 'దేవుడు తన్ను ప్రేమించువారికొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు' (1 కొరంథీ 2:9). అందుకే కొంతమంది దైవజనులు అంటుంటారు..'నీకు ఏ బాధలు లేవంటే, నీవు అసలు విశ్వాసివో కావో పరీక్షించుకో' అని. ఎందుకంటే క్రీస్తును వెంబడించేవారు తప్పనిసరిగా శ్రమలు, హింసలను ఎదుర్కోవాల్సిందే. అప్పుడే మనం దేవుడిలో బలపడగలం. ఆయనపై ఆధారపడగలం. మన విశ్వాసం, భక్తి రెండు వృద్ధి చెందుతాయి. తాత్కాలికమైన బాధల్ని భరించలేక, ప్రభువును వదిలేసినవారెందరో ఉన్నారు. అయినా పర్వలేదు. మనం ఈలోక సౌకర్యాలకోసం దేవుడిని వెంబడించడం లేదు. మన గురి, లక్ష్యం ప్రభువు చెంతకు చేరి, సదాకాలం ఆయనతో కలిసి రాజ్యమేలుతాం. ఈ నిరీక్షణతో మరింత విశ్వాసంతో దేవుడిని సేవిద్దాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# మేకప్‌ను సులభంగా తొలగించాలా?

✻. తేనె సహజమైన మేకప్ రిమూవర్‌గా పనిచేస్తుంది. చర్మాన్ని కాంతిమంతంగా చేస్తుంది. రెండు స్పూన్ల తేనె తీసుకుని దానిలో కాటన్ బాల్‌ను ముంచి ముఖంపై ఐదు నిమిషాలు మృదువుగా మసాజ్ చేసి ఆపై గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే సరి.

✻.ముఖానికి ఆవిరి పట్టి కూడా మేకప్‌ను సులభంగా తొలగించవచ్చు పదినిమిషాలు ఆవిరిపట్టి.. తరవాత కాటన్ క్లాత్‌తో ముఖం తుడుచుకుంటే చాలు. చెమటతో పాటు మురికి పోతుంది. మొటిమలు రాకుండా ఉంటాయి.

✻ దోసకాయ రసం.. ఉబ్బిన కళ్లకు ఉపశమనాన్ని అందించడమే కాదు, సహజ మేకప్ రిమువర్‌గానూ ఉపయోగపడుతుంది. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు మొటిమల నుంచి కాపాడటంతోపాటు సహజ క్లెన్సర్‌గా పనిచేస్తుంది. దోసకాయ రసంలో కాటన్ బాల్ ముంచి చర్మంపై రాసుకోవాలి. తరవాతనీటితో శుభ్రం చేసుకుంటే సరి.

✻. పచ్చిపాలల్లో విటమిన్లు, ప్రొటీన్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాదు, మేకప్‌నూ తొలగిస్తాయి. పాలల్లో కాటన్ బాల్ ముంచి పది నిమిషాలు పాటు మరనదన చేసి ఆపై నీటితో శుభ్రం చేయాలి. పాలు సహజ ఆయిశ్చరైజర్‌లా పనిచేసి మెరుపును అందిస్తాయి. □




# ఐపిఎల్‌లో కోహ్లీ ఖాతాలో మరో సూపర్ రికార్డు

## 12 వేల పరుగులతో 6వ స్థానంలో స్టార్ బ్యాటర్

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 సీజన్ 17లో భాగంగా జరిగిన తొలి మ్యాచ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టీ 20 కెరీర్‌లో మరో ఘనత సాధించారు. తన కెరీర్‌లో 12,000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. 360 ఇన్నింగ్స్‌లో 41.21 యావరేజ్, 133.42 స్ట్రైక్‌రేట్‌తో ఈ మార్క్‌ను అందుకున్నాడు. వేగంగా ఈ మైలు రాయిని అందుకున్న రెండో బ్యాటర్‌గా నిలిచాడు. అంతకుముందుకు క్రిస్ గేల్ 343 ఇన్నింగ్స్‌లో ఈ ఫీట్‌ను అందుకుని ఈ జాబితాలో ముందు నిలిచాడు. ఆ తర్వాతి స్థానాల్లో 13,360 పరుగులతో పాక్ షోయబ్ మాలిక్ 12,900 పరుగులతో విండీస్ పోలార్డ్, 12,319 పరుగులతో ఇంగ్లాండ్ ప్లేయర్ అలెక్స్ హేల్స్, 12,065 పరుగులతో ఆస్ట్రేలియా స్టార్ ఓపెనరల్ డేవిడ్ వార్నర్ ఉన్నారు. ఇప్పుడు ఈ జాబితాలో కోహ్లీ చేరాడు. కోహ్లీ చేసిన మొత్తం 12 వేల పరుగుల్లో 4,037 పరుగులు టీమ్ ఇండియా తరపునవి కాగా, రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు తరపున 7,693 పరుగులు, ఇతర టోర్నీల్లో మరో 270 పరుగులు సాధించాడు. ఇక టీమ్ ఇండియా ఆటగాళ్లలో రోహిత్ శర్మ 11,156 పరుగులు చేసి కోహ్లీకి దగ్గరగా ఉన్నాడు. కోహ్లీ టీ 20 కెరీర్‌లో 8 టీ 20 సెంచరీలు ఉన్నాయి. అందులో ఏడు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోనే సాధించాడు. మొత్తంగా టీ 20ల్లో అత్యధిక పరుగులు సాధించిన జాబితాలో ఆరో స్థానంలో నిలిచాడు. క్రిస్ గేల్ 14,562 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. కాగా గత కొద్ది రోజులుగా కోహ్లీ మ్యాచ్‌లకు దూరంగా ఉన్నాడు. కొడుకు పుట్టడంతో రెండు నెలలు ఆటకు అందుబాటులో లేదు. ఈ శుక్రవారమే ఐపీఎల్ 2024 తొలి మ్యాచ్‌కు మైదానంలోకి అడుగుపెట్టాడు. కానీ తన తొలి మ్యాచ్‌లో అంత మంచి ప్రదర్శన చేయలేదనే చెప్పాలి. సాధారణంగా ఫస్ట్ బాల్ నుండే దూకుడు ప్రదర్శన చేసి పరుగులు చేసే కోహ్లీ చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో ఆచితూచి బ్యాటింగ్ చేశాడు. ఇన్నింగ్స్ మొదటి బంతికి సింగిల్ తీసిన అతడు నాలుగో ఓవర్ ఫస్ట్ బాల్‌కు కానీ మళ్లీ బ్యాటింగ్‌కు రాలేదు. ఈ లోగా డుప్లేసిస్ 30 పరుగులు సాధించాడు. ఐదో ఓవర్లో డుప్లేసిస్ 35 పరుగుల వద్ద ఔట్ అవ్వగా అప్పటికీ కోహ్లీ 3 పరుగులే చేశాడు. ఆ తర్వాత కూడా నెమ్మదిగానే ఆడాడు. బంతిని మిడిల్ చేయడంలోనూ కాస్త ఇబ్బందిని ఎదుర్కొన్నాడు. చివరకు ముస్తాఫిజుర్ బౌలింగ్‌లో రచిన్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు.

# ఐపిఎల్ బరిలో హయ్యెస్ట్ ప్లేయర్

## ఒక్కో బంతికి రూ.7 లక్షల పైగా రేటు

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 (ఐపీఎల్) 17వ సీజను ప్రారంభమైంది. వేలంలో అత్యధిక ధర పలికిన ఆటగాళ్ల ప్రదర్శనలపై ఆశలు పెంచుకున్న అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగిపోతున్నాయి. ఇందులో ఒక్కడై ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా ఉన్న స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ పర్ఫార్మెన్స్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) టీమ్ తోపాటు, అభిమానులు తదితరులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఐపీఎల్ 17వ సీజన్‌కు ముందు 2023 చివరల్లో మినీ వేలం నిర్వహించారు. ఈ వేలంలో ఆస్ట్రేలియా ఆటగాళ్ల మిచెల్ స్టార్క్, కమిన్స్ అత్యధిక ధరకు అమ్ముడయ్యారు. అందులో పేసర్ మిచెల్ స్టార్క్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్ ఏకంగా 24.75 కోట్ల రూపాయలు వెచ్చించి వేలంలో పాడుకుంది. ఇది ఐపీఎల్ హిస్టరీలో అత్యధిక ధర కావడం విశేషం. ఈ క్రమంలో



స్టార్క్ వేసే ఒక్కో బంతి విలువ దాదాపు 7.35 లక్షల రూపాయలుగా ఉంటుందని అంచనా. ఐపీఎల్‌లో ఏ జట్టైనా కనీసం 14 మ్యాచ్‌లు ఆడుతుంది. స్టార్క్‌ను భారీ రేటుకు దక్కించుకున్నందున అతడిని ఏ ఒక్క మ్యాచ్‌లోనూ బెంచ్‌కు పరిమితం చేసే ఛాన్స్ లేదు. ఈ లెక్కన స్టార్క్ అన్ని మ్యాచ్‌లను ఆడాల్సి ఉంటుంది. ఇక ప్రతీ మ్యాచ్‌లో ఏ బౌలర్ అయినా గరిష్టంగా 4 ఓవర్లు బౌలింగ్ చేస్తాడు. ఈ లెక్కన ఈ ఐపీఎల్‌న సీజన్‌లో అన్ని మ్యాచ్‌ల్లో కలిపి స్టార్క్ 56 ఓవర్లు బౌలింగ్ చేసే అవకాశం ఉంటుంది. అంటే స్టార్క్ వేసే ఒక్కో బంతికి దాని విలువ సుమారు 7.35 లక్షల రూపాయలుగా లెక్కకట్టారు. కాగా 2012, 2014లో ఐపీఎల్ ట్రోఫీలు గెలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్) మూడో టైటిల్ గెలవాలనే కసితో వేలంలో పోటీపడి మిచెల్ స్టార్క్‌ని అంత భారీ రేటు పెట్టి కొనుగోలు చేసింది. అయితే స్టార్క్ రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు తరపున 2014, 2015లో రెండు ఐపీఎల్ సీజన్లలో మాత్రమే ఆడాడు. ఆ తర్వాత 2018లో మరోసారి వేలంలో అమ్ముడైనా, బరిలోకి మాత్రం దిగ లేదు. దీంతో చాలా కాలం తర్వాత బరిలో దిగనున్న స్టార్క్‌పై అభిమానులు గంపెడాశలు పెట్టుకున్నారు. ఈ లెజెండరీ బౌలర్ ఐపీఎల్ రీఎంట్రీతో కోలక్‌కత్తా నైట్ రైడర్స్‌కు మూడో కప్పు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాడని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఇక కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ 2024లో తొలి మ్యాచ్ ఈ నెల 23వ తేదీన సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది.



## స్విస్ ఓపెన్ టోర్నమెంట్‌లో ..

# సెమీస్‌కు శ్రీకాంత్

## ఇంటిదారి పట్టిన ప్రియాన్షు

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక స్విస్ ఓపెన్ సూపర్ 300 టోర్నమెంట్‌లో భారత షట్లర్లకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. స్టార్ ఆటగాడు కిడాంబి శ్రీకాంత్ సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లగా యువ కెరటం ప్రియాన్షు రజావత్ క్వార్టర్స్‌లోనే ఇంటిదారి పట్టాడు. కిరణ్ జార్జిలు క్వార్ట్స్‌కు దూసుకెళ్లారు. శనివారం జరిగిన క్వార్టర్స్‌లో భారత స్టార్ ఆటగాడు శ్రీకాంత్ తన రాకెట్ పవర్ చూపించాడు. చైనీస్ తైపీకి చెందిన చియా హావో లీని వరుస సెట్లలో 21-10, 21-14తో చిత్తుగా ఓడించాడు. ఫైనల బెర్తు కోసం చైనీస్ తైపీ షట్లర్ లిన్ చు యూతో తలపడనున్నాడు. ఇక భారత వర్ధమాన ఆటగాడు రజావత్ క్వార్టర్స్ దాట లేకపోయాడు. ఈ టోర్నీలో అద్భుత ఆటతో సెమీస్ చేరేలా కనిపించిన రజావత్ తదుపరి చైనీస్ తైపీ ఆలగాడు చౌ థియెనె చెన్ ధాటికి చేతులెత్తేశాడు. హోరాహోరీగా ఇరువురు మధ్య జరిగిన మ్యాచ్‌లో 15-21, 19-21తో అనూహ్యంగా ఓటమిపాలయ్యాడు.

# రెండో మ్యాచ్‌లో పంజాబ్ విక్టరీ

## 6 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసిన గబ్బర్ జట్టు




**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024లో రెండో రోజు ఢిల్లీ క్యాపిటల్స్ (డిసి)తో హోరాహోరీగా జరిగిన పోరులో పంజాబ్ కింగ్స్ (పిబికెఎస్) ఘన విజయం సాధించింది. నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 177 పరుగులు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. ఆ తర్వాత బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ జట్టు 19.2 ఓవర్లలోనే 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఇక సామ్ కరణ్ 47 బంగుల్లో 63 పరుగులు, 6 ఫోర్లు, 1 సిక్సర్‌తో అర్థ శతకం బాది జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మిగిలిన ప్లేయర్లు కూడా రెండు అంకల స్కోర్ చేసి జట్టును ముందుకు నడిపించారు. శిఖర్ ధావన్ 16 బంతుల్లో 22 పరుగులు, 4 ఫోర్లు, ప్రభ్‌సిమ్రన్ సింగ్ 17 బంతుల్లో 26 పరుగులు, 5 ఫోర్లు సాధించారు. అయితే బెయిర్‌స్టో 9 పరుగులు, జితేశ్ శర్మ 9 పరుగులతో మాత్రం పేలవ ఫామ్‌తో విఫలమయ్యారు. అయితే లివింగ్‌స్టోన్ 21 బంతుల్లో 38 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సర్లు, హర్‌ప్రీత్ బ్రర్ 2 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. మరోవైపు ఢిల్లీ బౌలర్లల కులదీప్ యాదవ్ 2, ఖలీల్ అహ్మద్ 2 వికెట్లు పడగొట్టగా, ఇషాంత్ శర్మ ఒక వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. మొహాలీలో శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమైన రెండో రోజు ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తొలి మ్యాచ్ మొదట్లోన పర్వాలేదనిపించింది. ఢిల్లీ క్యాపిటల్ జట్టు ఒక దశలో భారీ స్కోర్ ఖాయమనుకున్నా, ఒక్కసారిగా కుప్పకూలింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ ప్రారంభించిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ఆసిస్ ఓపెనర్లు మిచెల్ మార్ష్, డేవిడ్ వార్నర్ అదిరపోయే ఆరంభాన్ని ఇచ్చారు. మార్ష్ 12 బంతుల్లో 20 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్సులు చేయగా, వార్నర్ 21 బంగుల్లో 29 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్సులు కొట్టారు. ఈ విధంగా తొలి వికెట్‌కు 3.2 ఓవర్లలో 39 పరుగులు జోడించారు. ఈ జోడీని అర్ష దీప్ సింగ్ విడగొట్టడంతో ఢిల్లీ స్కోరు నెమ్మదించింది. వికెట్ పడిన తర్వాత కాస్త ఆచితూచి ఆడిన ఢిల్లీ ఆ తర్వాత జోరు పెంచింది. ముఖ్యంగా హోప్ వేగంగా పరుగులు రాబట్టాడు. 25 బంగుల్లో 33 పరుగులు, 2 ఫక్షర్లు, 2 సిక్సర్లు చేసిన హోప్ రబడా బౌలింగ్‌లో ఔటయ్యాడు. హోప్ ఔట్ కావడంతో ఢిల్లీ క్రమం తప్పకుండా వికెట్లను కోల్పోయింది. అయితే చివర్లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన అభిషేక్ పోరెల్‌న 10 బంతుల్లో 32 పరుగులు, 4 ఫోర్లు, 2 సిక్సులు చేసి చివర్లో చెలరేగడంతో పంజాబ్‌కు ఛాలెంజింగ్ టార్గెట్ విసిరింది. వచ్చినవారు తక్కువ పరుగులు చేయడంతో భారీ స్కోరు చేస్తుందని తొలుత అందరూ భావించినా ఆశించిన మేర స్కోర్ చేయలేకపోయింది. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది.

# ఇటిఎఫ్‌లలో ఫండ్స్ పెట్టుబడులకు సెబి బ్రేక్

**ముంబై, మార్చి 23:** మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు వెల్లువెత్తుతుండడంతో నియంత్రణ సంస్థ సెబి పలు నిర్ణయాలు తీసుకుంటోంది. లిక్విడేషన్ సహా పలు సమస్యల పరిష్కారానికి ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఇటిఎఫ్‌ల గురించి ఆయా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. విదేశీ ఇటిఎఫ్‌లలో ఇన్వెస్ట్ చేసే ఫండ్స్‌పై నియంత్రణ సంస్థ సెబి ఆందోళన వ్యక్తం చేసింది. వాటిలోకి పెట్టుబడులు స్వీకరించడాన్ని నిలిపివేయాలని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఆఫ్ ఇండియా (ఎఎంఎఫ్ఐ)ని ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరింది. ఇతర దేశాల ఫండ్స్, స్టాక్స్‌లో మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ పెట్టుబడి పరిమితి 7 బిలియన్ డాలర్లు. జనవరి 2022లో ఈ లిమిట్‌ను ఇండస్ట్రీ క్రాస్ చేసింది. ఇది ముగిసిన దాదాపు రెండు సంవత్సరాల తర్వాత తాజా చర్యలకు సెబి ప్రతిపాదించింది. అయితే ఇప్పుడు విదేశీ ఇటిఎఫ్‌లలో పెట్టుబడి పరిమితి ఒక బిలియన్ డాలర్లను కూడా దాటయబోతుండడం విశేషం. విదేశీ మార్కెట్లలో రెండు రకాల మ్యూచువల్ ఫండ్ పథకాలు పెట్టుబడి పెడుతుంటాయి. వీటిలో మొదటిదానిలో నేరుగా విదేశాల్లో షేర్లను కొనుగోలు చేస్తాయి. వీటి పరిమితి 7 బిలియన్ డాలర్లు. ఇక రెండో విధానంలో ఒక బిలిన్ డాలర్ల పరిమితి మేరకు ఫండ్ ఆఫ్ ఫండ్స్ విదేశాల్లోని ఇటిఎఫ్‌ల యూనిట్లను కొనుగోలు చేస్తుంటాయి. సెబి తాజా నిర్ణయం ఈ రెండింటిపైనా ప్రభావం చూపుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.




# రిటైల్ ఇన్వెస్టర్లకు సిప్ ఎంతో మేలు

**ముంబై, మార్చి 23:** స్టాక్ మార్కెట్లలో వస్తున్న భారీ లాభాలను చూసి ఈ మధ్య మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసేవారి సంఖ్య పెరుగుతూ పోతోంది. నెలనెలా చిన్న మొత్తంలోనూ పెట్టుబడి పెట్టే సిప్, ఎస్‌డబ్ల్యూపి అనే రెండు పదాలు వినిపిస్తూ ఉంటాయి. కానీ వాటి గురించి చాలా మందికి పూర్తి అవగాహన ఉండదు. మ్యూచువల్ ఫండ్స్ భారీ రిటర్నులను జనరేట్ చేయడానికి ముఖ్య కారణం ఆర్థిక క్రమశిక్షణ అని చెప్పవచ్చు. ప్రతి నెలా ఓ క్రమ పద్ధతిలో సిప్ (సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్) ద్వారా పెట్టుబడి పెడుతుండడం వల్ల కాంపౌండింగ్ బెనిఫిట్ పొందవచ్చు. తద్వారా మార్కెట్లు పెరుగుతూ పోతున్న వేళ సిప్ చేస్తూ భారీ కార్పస్ సృష్టించవచ్చు. ఎస్‌డబ్ల్యూపి (సిస్టమాటిక్ విత్‌డ్రాయల్ ప్లాన్) మాత్రం ఇందుకు భిన్నంగా ఉంటుంది. మార్కెట్లు పడిపోయినప్పుడు, ఫండ్స్ సరిగా పెర్ఫార్మ్ చేయని సమయంలో దీని అవసరం ఏర్పడుతుంది. ఎందుకంటే అవి తిరిగి కోలుకోవడానికి ఎక్కువ సమయం పట్టవచ్చు. అదే సమయంలో డబ్బు అవసరం అయితే మొత్తం పోర్ట్‌ఫోలియోని విక్రయించాల్సిన అవసరం లేకుండా ఎస్‌డబ్ల్యూపి సహాయపడుతుంది. సిప్ ఇన్వెస్ట్‌మెంట్ సాధనం అయితే ఎస్‌డబ్ల్యూపి విత్‌డ్రాయల్ ప్రొడక్ట్. రెండింటి కలయికను సరిగ్గా వినియోగిస్తే సులభంగా క్రమశిక్షణతో కూడిన ఆర్థిక స్వాతంత్ర్యం సొంతం అవుతుంది. మార్కెట్లలో హెచ్చుతగ్గులకు ఏమాత్రం భయపడాల్సిన అవసరం ఉండదు. ప్రారంభ పెట్టుబడి తక్కువే అయినా ఆదాయం పెరిగేకొద్దీ పెట్టుబడిని పెంచుతూ పోతే దీర్ఘ కాలంలో మ్యూచువల్ ఫండ్స్ ద్వారా మంచి రిటర్న్స్ జనరేట్ చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు.





# రిలయన్స్ వ్యాపార సామ్రాజ్యంలో ఎవరు ఏ పదవిలో..

**న్యూఢిల్లీ, మార్చి 23:** భారత బిలియనీర్ వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ కుటుంబమంతా రిలయన్స్ కంపెనీల్లో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. దివంగత ధీరూభాయ్ అంబానీ రిలయన్స్ కమర్షియల్ కార్పొరేషన్ స్థాపించారు. 1985లో అది రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌గా మారింది. ధీరూభాయ్ అంబానీ మృతి తర్వాత రిలయన్స్ వ్యాపార సామ్రాజ్య విభజన జరిగింది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు ముఖేష్ అంబానీ ప్రస్తుతం సారథ్యంలోవహిస్తున్నారు. రిలయన్స్ గ్రూప్ అనిల్ అంబానీ చేతుల్లోకి వెళ్లింది. ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో ఎవరు ఏయే పదవులు నిర్వర్తిస్తున్నారో చూద్దాం. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు ముఖేష్ అంబానీ చైర్మన్, ఎండిగా వ్యవహరిస్తున్నారు. ఇండియాలో ఇదే అతిపెద్ద ప్రైవేట్ రంగ సంస్థ. ఫోర్బ్స్ ప్రకారం ఆయన నికర ఆస్తి విలువ 114 బిలియన్ డాలర్లు. నీతా అంబానీ ముఖేష్ అంబానీ భార్య రిలయన్స్ ఫౌండేషన్, ధీరూభాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్‌ను స్థాపించారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు డైరెక్టరుగా వ్యవహరిస్తున్నారు. ముఖేష్ అంబానీ-నీతా అంబానీదంపతుల ఏకైక కుమార్తె ఇషా అంబానీ. ఆర్ఐఎల్ బోర్డ్ డైరెక్టర్లలో ఆమె కూడా ఒకరు. రిలయన్స్ ఫౌండేషన్, రిలయన్స్ ఫౌండేషన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, ధీరూభాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్‌లోనూ ఆమె భాగస్వామి. ముఖేష్ అంబానీ పెద్ద కుమారుడు ఆకాశ్ అంబానీ. రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్ బోర్డు నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్. 2022 నుంచి రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ. ప్రస్తుతం ఆయన పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. రాధిక మర్చంట్‌తో ఇటీవల గుజరాత్‌లో జరిగిన ముందస్తు పెళ్లి వేడుకలు అంగరంగవైభవంగా సాగాయి. జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్, రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్, రిలయన్స్ న్యూ ఎనర్జీ లిమిటెడ్, రిలయన్స్ న్యూ సోలార్ ఎనర్జీ లిమిటెడ్‌కు డైరెక్టర్‌గా ఉన్నారు. రిలయన్స్ ఫౌండేషన్‌లోనూ ఆయన సభ్యుడు. ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ రిలయన్స్ గ్రూప్ చైర్మన్‌గా ఉన్నారు. ఈ గ్రూప్‌లో రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ కేపిటల్, రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిలయన్స్ పవర్, రిలయన్స్ డిఫెన్స్ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్, రిలయన్స్ డిఫెన్స్ లిమిటెడ్, రిలయన్స్ డిఫెన్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఉన్నాయి. అనిల్ అంబానీ కుమారుడు జై అన్మోల్ అంబానీ రిలయన్స్ కేపిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా, రిలయన్స్ ఇన్‌ఫ్రా డైరెక్టర్‌గా ఉన్నారు.



# ఎయిరిండియాకు రూ.80 లక్షల జరిమానా

**ముంబై, మార్చి 23:** దేశంలో అతిపెద్ద ఎయిర్‌లైన్స్‌లో ఒకటైన టాటా గ్రూప్‌కు చెందిన ఎయిరిండియా పెద్ద తప్పు చేసింది. దీని కారణంగా ఇప్పుడు 80 లక్షల రూపాయల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. విమానయాన రంగ నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) విమాన భద్రతను మెరుగుపరచడానికి, సిబ్బంది అలసటను తగ్గించడానికి రూపొందించిన నిబంధనలను ఉల్లంఘించినందుకు ఎయిరిండియాపై జరిమానా విధించింది. విమాన సిబ్బంది ఆరోగ్యానికి సంబంధించిన నిబంధనలను ఎయిరిండియా సరిగ్గా పాటించలేదని డిజిసిఎ విచారణలో తేలింది. కంపెనీ సిబ్బంది ఫ్లయింగ్ డ్యూటీ గంటలు, వారిఅలసటను సరిగ్గా నిర్వహించ లేకపోయింది. అందుకే కంపెనీ ఇప్పుడు ఈ పెనాల్టీని చెల్లించాలి. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ జనవరిలో ఎయిరిండియాపై ఆన్‌సైట్ ఆడిట్ నిర్వహించింది. ఈ సందర్భంగా సేకరించిన సాక్ష్యాధారాల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. కొన్ని సందర్భాల్లో 60 యేళ్లపైబడిన ఇద్దరు సిబ్బందితో ఎయిరిండియా లిమిటెడ్ విమానాలు నడిపినట్లు నివేదిక, సాక్ష్యాలను విశ్లేషించి వెల్లడించినట్లు డిజిసిఎ తన ప్రకటనలో తెలిపింది. ప్రకటన ప్రకారం, విమాన యాన సంస్థ తన సిబ్బందికి సుదీర్ఘ విమానాలకు ముందు, తర్వాత తగినంత వారపు విశ్రాంతి, తగిన విశ్రాంతిని అందించడంలో విఫలమైంది. ఉల్లంఘనకు సంబంధించి మార్చి 1న ఎయిరిండియాకు డిజిసిఎ షోకాజ్ నోటీసు జారీచేసింది. ఈ నోటీసుకు ఎయిర్ లైన్స్ స్పందన సంతృప్తికరంగా లేదు. సిబ్బంది అలసటను పరిష్కరించడానికి డిజిసిఎ ఇటీవల కొత్త నిబంధలను రూపొందించింది. దీని ప్రకారం దేశంలోని పైలట్‌లకు వారాంతాల్లో 36 గంటల ముందు 48 గంటల విశ్రాంతి ఇవ్వాలి. నైట్ డ్యూటీ అర్ధరాత్రి 12 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఉంటుంది. అయితే పైలట్లు, సిబ్బందికి విమాన ప్రయాణ సమయంలో ఇప్పుడు 13 నుంచి 10 గంటలకు తగ్గించింది.




# వాణిజ్యం

# బైజూస్‌కు మరిన్ని కష్టాలు..

**వాషింగ్టన్, మార్చి 23:** ఒకప్పుడు విద్యారంగంలో వినూత్న అడుగులు వేస్తూ ఎడ్‌టెక్ యూనికార్న్ బైజూస్ ధ్రువతారగా ఎదిగింది. తదనంతర కాలంలో సంక్షోభంలో చిక్కుకుపోయింది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ దివాళా స్థాయికి దిగజారిపోయింది. తాజాగా ఖర్చులు తగ్గించుకునేందుకు ఇప్పుడు కీలక నిర్ణయం తీసుకుంది. బైజూస్‌కు దేశవ్యాప్తంగా దాదాపు 300 ఆఫ్‌లైన్ ట్యూషన్ సెంటర్స్ ఉన్నాయి. వాటిలో సుమారు 200 సెంటర్లను మూసివేయాలని యోచిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఫిబ్రవరి 50 ట్యూషన్ పాయింట్స్‌ను మూసివేయగా, వచ్చే నెలలో తాజా నిర్ణయాన్ని అమలు చేయాలని భావిస్తోంది. కాగా ఎడ్‌టెక్ సంస్థ ఈ విషయాన్ని ధ్రువీకరించాల్సి ఉంది. ఇప్పటికే 300 సెంటర్లలో పనిచేసే ఉద్యోగుల సంఖ్యలో బైజూస్ కోత విధించింది. మిగిలిన సిబ్బందిని ఇంటి నుంచి పని చేయమని గతవారం ఆదేశించింది. ఆర్థిక కష్టాల వల్ల దేశవ్యాప్తంగా ఉన్న సంస్థ కార్యాలయాలను కూడా వదులు కోవాల్సి వచ్చింది. కేవలం బెంగళూరులోని ప్రధానకార్యాలయాన్ని మాత్రమే ఉంచుకున్నట్లు కొన్ని నివేదికలు చెబుతున్నాయి. రైట్స్ ఇష్యూ ద్వారా నిధులు సమీకరించాలని భావించినా, పెట్టుబడిదారులతో వివాదాల నేపథ్యంలో అదికాస్తా నిలిచిపోయింది. దీంతో ఖర్చులు తగ్గించుకునేందుకు బైజూస్ ఇండియా సిఇఒ పునర్నిర్మాణ ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా 20 వేల మంది ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఫిబ్రవరి వేతనాల్లో కొంత భాగాన్ని చెల్లించారు. త్వరలోనే మిగిలిన మొత్తాన్ని చెల్లిస్తామని లేఖ రాశారు.

# వారాంతంలో తగ్గిన పసిడి ధరలు

**ముంబై, మార్చి 23:** వారం చివరి రోజు అయిన శనివారం 10 గ్రాములకు దాదాపు రూ.100 తగ్గింది. దీంతో చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.61,850, ముంబైలో రూ.61,250, ఢిల్లీలోరూ.61,400, కోల్‌కతాలో రూ.61,250, కేరళలో రూ.61,250, వడోదరలో రూ.61,300, జైపూర్‌లో రూ.61,400, లక్నోలో రూ.61,400, మంగళూరులో రూ.61,250, నాసిక్‌లో రూ.61,280, మైసూరులో రూ.61,250, బళ్లారిలో రూ.61,250, గురుగావ్‌లో రూ.61,400, నోయిడాలో రూ.61,400గా కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారానికి రూ.110 తగ్గింది. దీంతో చెన్నైలో రూ.67,470, ముంబైలో రూ.66,820, ఢిల్లీలో రూ.66,970, కోల్‌కతాలో రూ.66,820, కేరళలో రూ.66,820, వడోదరలో రూ.66,870, జైపూర్‌లో రూ.66,970, లక్నోలో రూ.66,970, మంగళూరులోరూ.66,820, నాసిక్‌లో రూ.66,850, మైసూరులో రూ.66,820, బళ్లారిలో రూ.66,820, గురుగావ్‌లో రూ.66,970, నోయిడాలో రూ.66,970గా ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.61,250గా ఉండగా, 24 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.66,820గా ఉన్నాయి. అలాగే తాజా వెండి ధరలు కేజీకి రూ.1000 పెరిగి రూ.80,500 వద్ద కొనసాగుతున్నాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.